ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


7-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 338, పేజీలు : 16 వెల : 8.00

జమిలి ఎన్నికలపై సూచనలివ్వండి
కోవింద్ కమిటీ ఆహ్వానం

రాహుల్‌గాంధీ యాత్ర లోగో, స్లోగన్ ఆవిష్కరణ

5లో




ఆదిత్య ఎల్1 ప్రయాణంలోని కీలక ఘట్టం

## లాగ్రాంజ్ పాయింట్‌కు 'ఆదిత్య ఎల్1'

### శ్రీహరికోట నుంచి 127 రోజుల సుదీర్ఘ ప్రయాణం

### 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి ఎల్1 పాయింట్‌కు..

### ఇది ఇస్రో శాస్త్రవేత్తల పనితీరుకు గీటురాయి : ప్రధాని మోడీ

**శ్రీహరికోట (తడ), జనవరి 6 ప్రభాతవార్త:** ఆదిత్య ఎల్1 సూర్య పరిశోధనల కోసం ఇక ముందు తన ప్రతిభ చూపించనుంది. శనివారం సాయంత్రం లాగ్రాంజ్-1 పాయింట్‌కు ఆదిత్య ఎల్1 ఉపగ్రహం చేరుకుంది. ఇస్రోచరిత్రలో ఇది మరొక మైలు రాయిగా జాతి మొత్తం శాస్త్రవేత్తలకు అభినందనలు చెబుతున్నారు. ఏకంగా 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన ఆదిత్య ఎల్1 127 రోజులు ప్రయాణించి శాస్త్రవేత్తలు నిర్దేశించిన ప్రదేశానికి చేరుకుంది. ఇక ఇది పరిశోధనలు చేయడమే మిగిలింది. సూర్య పరిశోధనల కోసం అంతరిక్ష శాస్త్రవేత్తలు రూపొందించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని సెప్టెంబర్ 2న మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి57 రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఆ రోజున భూమికి దగ్గర దూరం 235 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 19 వేల 530కిలోమీటర్ల దూరంలోని దీర్ఘ వృత్తాకారకక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపె ≫2

# వ్యవసాయానికి జవసత్వాలు

## రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెంపు: సిఎం జగన్

**విజయవాడ, జనవరి6 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులను గణనీయం పెంచి ఆ వ్యవస్థను ఆర్థికంగా పరిపుష్టం చేసే దిశలో కార్యచరణ చేపట్టినట్లు సిఎం జగన్మోహన రెడ్డి స్పష్టంచేసారు. వ్యవసాయరంగ దిగుబడులు, ఆయా తరుణాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, గిట్టుబాటు ధరల కల్పన తదితరంశాలపై సిఎం జగన్ అగ్రికల్చరల్, మార్కెటింగ్ ఉన్నత స్థాయి అధికార యంత్రాంగానికి కీలక సూచనలు చేసారు. వ్యవసాయరంగాని సంబంధించి తాజా పరిస్థితులపై వారి నుంచి సమాచారం తెలుసుకున్నారు. ప్రతి క్షణం వ్యవసాయరంగంపై దృష్టిపెట్టి అధికార యంత్రాంగం తగిన అవశ్యకతలను గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విస్తృతంగా చిరుధాన్యాల సాగుకు ప్రోత్సహం, మార్కెటింగ్ వ్యవస్థను కల్పిస్తామని సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. మాగాణి, వాణిజ్య పంటలకు తోడుగా ఈ పంటలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ప్రత్యామ్నయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంకల్పిస్తోంది. వరి, వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరుధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్లను వేగవంతం చేస్తోంది. రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు.

రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు. సన్న,చిన్నకారు రైతులకు,కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోససింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్ధతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించేదిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గాల వారిగా తొలివిడతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు ≫2



## రాష్ట్రానికి ఎన్ఎస్‌పి నీరు విడుదల

### తాగునీటి అవసరాలకు 5 టిఎంసిలు

### కృష్ణా బోర్డు నిర్ణయంతో సాగర్ కుడికాలువకు జలకళ

**హైదరాబాద్,జనవరి6,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ తాగునీటి అవసరాలకోసం ఎన్ఎస్‌పి నుంచి ఐదు టిఎంసిల నీటిని విడుదల చేసేందుకు కృష్ణానది యాజమాన్య బోర్డు నిర్ణయించింది. కృష్ణానది యాజమాన్య బోర్డు గత అక్టోబర్‌లో 45 టిఎంసి నీటిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినది. తెలంగాణకు 35 టిఎంసిల నీటిని కేటాయించారు. త్రిసభ్య కమిటీ సమావేశంలో ≫2

## అంగన్‌వాడీలపై 'ఎస్మా'!

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కనీసవేతనం రూ.26 వేలకు పెంచడం తదితర అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలు 29 రోజులుగా ఆందోళన చేస్తున్నారు.వారితో ప్రభుత్వం నాలుగు పర్యాయాలు చర్చలు జరిపింది. ఇవి విఫలం కావడంతో అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. వారు ఈ నెల 5 లోపుగా సమ్మెను విరమించకుంటే,వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఇటీవల నోటీసులు జారీ చేసింది. పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీ ఆందోళన శిబిరాలను తొలిగించింది. ఈ నేపథ్యంలో శనివారం అంగన్‌వాడీలపై ఎస్మా ≫2



07-01Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:57 AM Page 1





శనివారం గుజరాత్ దేవభూమి ద్వారక జిల్లాలో ద్వారకాధీష్ దేవాలయాన్ని సందర్శించిన సిజెఐ చంద్రచూడ్ దంపతులు

# టిడిపికి, ఎంపి సభ్యత్వానికి రాజీనామా చేస్తా

## విజయవాడ ఎంపి కేశినేని నాని



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీలో కొనసాగే ఆలోచన తనకు లేదని విజయవాడ టిడిపి ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) స్పష్టం చేసారు.ఎంపి పదవికి, టిడిపి సభ్యత్వానికి రాజీనామా చేస్తానని తెల్చిచెప్పారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఆయన అధికార పార్టీ ఎంఎల్ఏలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక ఎంపీగా తను కేటాయించిన అభివృద్ధి నిధులతో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల శంకు స్థాపన కార్యక్రమాల్లో తన బాధ్యతగా పాల్గొంటున్నా నన్నారు. కేంద్రమంత్రి వస్తే ఆ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.వేర్వేరు పార్టీలకు చెందినా పిఎం వస్తే సిఎం స్వాగతం చెబుతారు. ఇవన్ని ప్రజాస్వామ్యబద్ధమైన అంశాలన్నారు.వీటిని రాజకీయాల పరిధిలో చూడకూడదన్నారు. తానె ప్పుడు టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాలను రామభక్త హనుమాన్ తరహాలో పాటించాన న్నారు. తన సేవలు పార్టీ వినియోగించు కుందన్నారు. తాను ఎంపీగా పారదర్శకంగా పని చేసినందునే ప్రజలు ఎంఎల్ఏలుగా వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్దులను గెలిపించినా, తనను ఎంపీగా గెలిపించారన్నారు.ఇప్పుడు ఇక ఎందుకో గౌరవం లేని చోట ఉండకూడదనుకుంటున్నానన్నారు.ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నానన్నారు.అదే విధంగా టిడపికి రాజీనామా చేసి తన అనుచరులతో సమావేశమవుతానన్నారు.ఈ సమావేశంలోనే భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానన్నారు. తన అనుచరుల నిర్ణయమే తనదన్నారు.తాను ఏం చేసినా పారదర్శకంగా పని చేస్తానన్నారు.తాను ఏ నిర్ణయం తీసుకున్నా సామాజిక మాధ్యమాల్లో తెల్లవారు జామున పోస్టులో పెడుతున్నానన్నారు. దానిని అందరు అనుసరించాలన్నారు.తాను రోజు మీడియా అడిగే ప్రశ్నలకు బదులు చెప్పలేనన్నారు.

# వ్యవసాయానికి జవసత్వాలు

చేస్తామన్నారు.వీటిలో హార్వేస్టర్లు,85హబ్స్ ఏర్పాటు చేస్తారు. మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు.535 హార్వేస్టర్లు, 85 హబ్స్ ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో నిర్దిష్ట వ్యవధిలో మొత్తంగా 10750 కమ్యూనిటి కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏరైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి. ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు.పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు.ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం,ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు. తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకువెళ్దామన్నారు.ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు.టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.

టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కూడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని,మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు.

అరటి,చీనీ.,టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్,స్ప్రింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి,ఒక కచ్చితమై కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పర్యాయాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్ధతుల్లోను, విత్తనాలు, ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు.ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్ధక ప్రయోజన (మల్టీ పర్పస్ పెసిలిటీ సెంటర్లు)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను చేపట్టాల్సి వుందన్నారు. ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ, డ్రైయింగ్ ఫ్లాట్‌ఫాం, గౌడౌన్లు, హార్టికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంట్ సెంటర్లు, ఈ-మార్కెటింగ్, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు.

రైతులకు విస్తార ప్రయోజనాలను కల్పించే విషయంలో ప్రభుత్వం ఎట్టిపరిస్దితుల్లో వెనుకంజ వేయదన్నారు.రైతులకు ప్రకృతి వైపరీత్యాల సమయంలో అండగా నిలుస్తుందన్నారు.మిచౌంగ్ తుఫాను దెబ్బతిన్న ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు.వారందరికి ఈ సీజన్‌లోనే పంటనష్ట పరిహారం అందిస్తుందన్నారు.కౌలు రైతులకు అడిగిమరి రైతు భరోసా పెట్టుబడి సాయం అందించిందన్నారు.ఎంత వరకు వీలైతే అంతవరకు ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు.రాష్ట్రానికి అత్యంత పెద్ద ఆర్ధిక వ్యవస్థ వ్యవసాయం అన్నారు.



బాంబు హెచ్చరికలతో ముంబయిలోని బైకుల్లా జూలో శనివారం విస్తృత తనిఖీలు చేస్తున్న దృశ్యం

# 'ఆదిత్య ఎల్1'

ట్టారు. 1475 కిలోల బరువు ఉన్న ఆదిత్య ఎల్1లో ఏడు అత్యంత ఆధునిక శక్తివంతమైన ఉపకరణాలు అమర్చారు. ఈ ఏడు పేలోడ్ల బరువు 244 కిలోలు మాత్రమే. అయితే మిగిలిన ఉపగ్రహంలోని బరువు ఎక్కువ ద్రవ ఇంధనం. అంత ఎక్కువ ఇంధనం సమకూర్చడం వల్లనే అంతరిక్షంలో సూర్యుడి వైపు సుదీర్ఘ ప్రయాణం చేసే అవకాశం ఏర్పడింది. మొదట భూమి చుట్టూ, ఆ తర్వాత సూర్యుడివైపు ఉపగ్రహం దూసుకెళ్లడానికి ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి ద్రవ ఇంజన్ మోటార్లను మండిస్తూ దూరం పెంచుకుంటూ పోయారు. అప్పట్లో ఈ ప్రయోగం తర్వాత ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల సూర్య యానం సాధ్యమవుతుందా అన్న అనుమానాలు లేకపోలేదు. అయితే శాస్త్రవేత్తలు వీటన్నింటినీ అధిగమించి మరో సూపర్ సక్సెస్ సాధించారు. 2008లో మొదటి చంద్రయాన్, 2013లో మంగళయాన్, 2019లో రెండవ చంద్రయాన్ ప్రయోగించిన ఇస్రో గత ఏడాది జూలైలో చంద్రయాన్-3ని దిగ్విజయం చేసి ప్రపంచ రికార్డు సాధించారు. ఇప్పుడు ఆదిత్య ఎల్1తో మరోసారి ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించారు. ఇస్రో తన ప్రయోగాలలో అతిపెద్ద అంతరిక్ష పరిశోధన సంస్థలకు ఏమాత్రం తీసిపోదని ఆదిత్య ఎల్1 ఇంకోసారి నిరూపించింది. ఈనెల 1న పిఎస్ఎల్‌వి సి-58ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో, వారంరోజులు తిరగకముందే ఆదిత్య ఎల్1ను క్షేమంగా లాగ్రాంజ్1 పాయింట్‌కు చేర్చి శభాష్ అనిపించుకుంది.

**భూకేంద్రాల నుంచి సక్రమంగా రైజింగ్ ఆపరేషన్లు**

శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3ని గాని, ఆదిత్య ఎల్1 గాని విజయవంతంగా మన రాకెట్ల ద్వారా ప్రయోగించినప్పటికీ ఆ తర్వాత బెంగళూరు సమీపంలో ఉన్న అంతరిక్ష ప్రయోగశాలల నుంచి వాటి నియంత్రణ చర్యలు విజయవంతంగా చేపట్టారు. ఆదిత్య ఎల్1కు సంబంధించికూడా ఈ 127 రోజుల సుదీర్ఘప్రయాణంలో ఎన్నో మార్లు పరిశోధనలుచేసి దిశ మారకుండా సూర్యుడి వైపు మళ్లించారు. అయితే అసలు సిసలైన లాగ్రాంజ్ పాయింట్‌కు చేర్చడానికి మరింత ఎక్కువగా శ్రమపడ్డారు. శనివారం సాయంత్రం అపోజి ద్రవ ఇంధన మోటార్‌ని మండించి లాగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఉపగ్రహం పరిభ్రమించేలా చేయగలిగారు. అక్కడ ఏమాత్రం సెకన్ల వ్యవధిలో తేడా జరిగినా ఈ ఉపగ్రహం నేరుగా సూర్యుడి వైపే దూసుకెళ్లి అక్కడి కాంతి ప్రభావానికి దగ్ధమయ్యే ప్రమాదం ఏర్పడి ఉండేది. అలా కాకుండా సూర్య పరిశోధనల కోసం ఒక పాయింట్ తీసుకొని అక్కడ ఉపగ్రహాన్ని చేర్చి దాని ద్వారా పరిశోధనలకు ఇస్రో శ్రీకారం చుట్టింది. ఇకపై ఈఉపగ్రహం, అందులోని శక్తివంతమైన ఉపకరణాలు ఐదేళ్ల పాటు సూర్య పరిశోధనలుచేస్తాయి. వాటిలో సౌర తుపాను సమయాన వెలువడే రేణువుల వల్ల భూమి మీద సమాచార వ్యవస్థకు అవరోధాలు ఏర్పడేటప్పుడు ముందుగా పసిగట్టి శాస్త్రవేత్తలకు అందిస్తుంది. ఫొటోస్ఫియర్, క్రోమోస్ఫియర్, సూర్యుడి వెలుపలి వలయంలోని కరోనాపై కూడా ఆదిత్య ఎల్1 సరికొత్త అధ్యయనాలు చేసి ప్రపంచ శాస్త్రవేత్తలకు కొత్త పాఠాలు నేర్పనుంది.

**ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని మోడీ అభినందనలు**

ఆదిత్య ఎల్1 నిర్ణీత లాగ్రాంజ్-1 పాయింట్‌కు చేరుకోవడంతో ప్రధాని నరేంద్రమోడీ ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సూపర్ సక్సెస్‌కు కారణమైన ఇస్రో ఛైర్మన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలను కూడా ఆయన ప్రశంసల జల్లులతో ముంచెత్తారు. ఇస్రోకు ఇది ఒక మరపురాని ప్రయాణమని ఆయన పేర్కొంటూ భవిష్యత్‌లో సూర్యుడిపై విస్తారమైన పరిశోధనలు ఈ ఉపగ్రహం ద్వారా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో శనివారం సాయంత్రం శాస్త్రవేత్తలు ఆదిత్య ఎల్1 ప్రయోగ విజయాన్ని ఆస్వాదించారు. ప్రసార మాధ్యమాలకు అతుక్కుపోయి అది క్షేమంగా నిర్ణీత కక్ష్యకు చేరిన తర్వాత ఒకరినొకరు అభినందించుకున్నారు. వరుస విజయాలతో షార్ హుషారుగా మారింది.

# వారం తిరగక ముందే అంబటి రాయుడు రాజీనామా



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైకాంగ్రెస్‌పార్టీకి పట్టుమని వారం రోజులు తిరుగక ముందే క్రికెటర్ అంబటి రాయుడు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.ఈ విషయాన్ని రాయుడే తన "వై" వేదికగా సోషల్ మీడియాలో ట్విట్ చేసారు.. రాజకీయాలకు కొంత కాలం దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నందున తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన ప్రకటించారు. త్వరలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.అయితే రాయుడు గుంటూరు ఎంపీ సీటుగాని, గుంటూరు జిల్లాలో ఓ అసెంబ్లీ స్ధానాన్ని గాని కావాలని వైకాంగ్రెస్ పార్టీ పెద్దల దగ్గర పట్టు బట్టినట్లు చెబుతున్నారు,ఈ విషయాన్ని వినడానికి సైతం సిఎం జగన్ ఆసక్తి చూపలేదంటున్నారు. రాజకీయాల్లో షార్ట్ టెంపర్‌మెంట్ పనికి రాదని జగన్ వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. ఈ పరిణామాల మధ్య అంబటి తాను పార్టీని విడుతున్నట్లు చెబుతున్నారు.నరసరావుపేట నుంచి పార్లమెంటుకు వైకాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్దిని నిలపాలని అభిప్రాయ పడుతుంది. గుంటూరునుంచి నరసరావు పేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులును నిలపాలని భావిస్తోంది. ఇందుకు లావు అంగీకరించ లేదంటున్నారు.ఈ నేపథ్యంలో టిడిపి తరపున అక్కడ గత ఎన్నికల్లో గెలిచిన గల్లా జయదేవునే కొనసాగించాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఆయనపై పోటీకి అంబటి రాయుడు సరిపోడని సిఎం జగన్ స్వయంగా అభిప్రాయపడినట్లు సమాచారం.ఈ క్రమంలో అంబటి వైకాంగ్రెస్‌కు రాజీనామా చేసారు.

# ఆంధ్రాకు ఎన్ఎస్‌పి నీరు విడుదల

అందుబాటులో వున్న నీటిని పంపిణీ చేయడంతో రెండు రాష్ట్రాల ఇంజనీర్ ఇన్ చీఫ్‌ల సంప్రదించిన తరువాత ఈ నిర్ణయంపై కెఆర్ఎంబి ఉత్తర్వులు జారీచేసింది. నవంబర్ నాటికే ఆంధ్రప్రదేశ్ తనకు కేటాయించిన వాటాను వాడుకోవడంతో నీటి విడుదల నిలిపివేశారు. దీనితో నవంబర్ 29 అర్ధరాత్రి ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఇరిగేషన్ అధికారులు ఎన్ఎస్‌పి డ్యామ్ సగం మేరకు ఆక్రమించి నీటిని విడుదల చేసుకున్నారు. ఐతే ఎన్ఎస్‌పి వద్ద పరిస్థితి అదుపు తప్పకుండా కేంద్ర ప్రభుత్వం సిఆర్‌పి బలగాలు మోహరించింది. టిఎస్ పోలీసులు కూడా ఎపి ప్రభుత్వంపై కేసుపెట్టింది. శ్రీశైలం కోటాను సాగర్‌కు మళ్లించింది. ఉమ్మడి జలాశయాల నుంచి తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌లకు 80 టిఎంసిల నీటిని కేటాయించారు. శ్రీశైలం కేటాయించిన నీటిని వినియోగించుకోలేక పోయామని అందువల్ల నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి ఐదు టిఎంసి నీటిని విడుదల చేయాలని ఏపి కోరిక మేరకు బోర్డు అనుమతి ఇచ్చింది. బోర్డు ఆర్థిక పరిస్థితిపై ఈనెల 12వ తేదిన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి బోర్డు బడ్జెట్ 23.5కోట్ల రూపాయలు వ్యయంచేశారు. అందులో రూ.12.7కోట్లు వేతనాల కోసం చెల్లించారు. ప్రస్తుతం బోర్డువద్ద 22 లక్షల రూపాయలు మాత్రమే ఉన్నాయి. కృష్ణానది యాజమాన్యం జనవరి వేతనాలు చెల్లించేందుకు నిధుల లేమితో కొట్టుమిట్టాడు తున్నది. నెలకు కోటి రూపాయలకు పైగా జీతాల కోసం వ్యయం చేయాల్సి వుంటుంది. కృష్ణా రివర్‌బోర్డు ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.45.63కోట్లు నిధులు రెండు రాష్ట్రాల నుంచి పొందింది. ఇప్పటి వరకు కెఆర్ఎంబి 45.45 కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. ఇందులో ఏపి ఇచ్చింది రూ.24.91కోట్లు తెలంగాణ ఇచ్చింది రూ,19.71కోట్లు. ఈసవంవత్సరం తెలంగాణ ఎపి ప్రభుత్వాలు కెఆర్ఎంబికి సకాలంలో నిధులు సమకూర్చడంలేదు. ఫలితంగా నిర్వహణ కష్టమైపోతున్నది. తెలంగాణ రూ.13.61కోట్లు, ఏపి రూ11.75కోట్ల రూపాయలు బోర్డుకుఇవాల్సి వున్నా ఇవ్వలేదు. తెలంగాణ, ఎపి ఇవ్వాల్సిన నిధులపై కూడా కెఆర్ఎంబి 12నజరిగే విడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ప్రస్తావించేఅవకాశం వుంది.

# అంగన్‌వాడీలపై 'ఎస్మా'!

చట్టాన్ని ప్రయోగించింది.ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.అంగన్‌వాడీలను అత్యవసర సర్వీసులు కిందకి తీసుకొస్తూ జీవో నెంబరు2ను విడుదలచేసింది. దీనిప్రకారం ఆరునెలలపాటు సమ్మెలు, నిరసనలు నిషేధిస్తున్నట్లు స్పష్టం చేసింది. అంతే కాకుండా అంగన్‌వాడీ వర్కర్లుకు, హెల్పర్లు వేతనంలో కోత విధించింది. సుమారు రూ.3,450లు తగ్గించి రూ.8050 వేతనాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి అంగన్‌వాడీ కార్యకర్తలు వెంటనే ఉద్యోగాల్లో చేరారు. ఆరునెలల పాటు సమ్మెల్లో,ఉద్యమాల్లో పాల్గొన కూడదు. ఈ చర్యను అంగన్‌వాడీ నాయకులు తీవ్రంగా పరిగణిస్తున్నారు.ఆ సంఘం(సిఐటియు) రాష్ట్ర నాయకురాలు సుప్రజ ఒకప్రకటనలో ప్రభుత్వ చర్యను తీవ్రంగా తప్పు పట్టారు,ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకుంటే ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తీవ్రంగా బుద్ది చెబుతామన్నారు.

**పలువురు నాయకులు తీవ్ర ఖండన**

అంగన్‌వాడీలపై ఎస్మాచట్టాన్ని జారీచేయడాన్ని పలు వురు రాజకీయనాయకులు తీవ్రంగా ఖండించారు. సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, టిడిపి అనుబంధ అంగన్‌వాడీ కార్యకర్తలసంఘం నాయకురాలు ఆచంట సునీత,ఎపిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ,బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిలు ప్రభుత్వం కనీసం వేతనం పెంచమంటే అత్యంత తీవ్రమైన ఎస్మా చట్టాన్ని విధించడాన్ని తీవ్ర అంశంగా పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.ఏకాదశి రా.12.47,విశాఖ రా.10.07
వ.రా.2.07-3.42
దు.సా.4.22-5.07, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం - ఉ.7.00-7.40
రాహుకాలం - సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం :** కళా, రాజకీయ రంగాల వారు సన్మనాలు సత్కారాలు పొందుతారు. ధన,వస్తులాభాలు.

**మిథునం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు తీరి, మానసిక ప్రశాంతత పొందుతారు. దైవదర్శనం.

**సింహం :** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**తుల :** వృత్తివ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలు వద్దు.

**వృశ్చికం :** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి. వస్తు కొనుగోలు.

**ధనుస్సు :** ఆర్థికపరమైన ఇబ్బందులు తొలుగుతాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**మకరం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. ఋణ వత్తిడులు తొలుగుతాయి.

**కుంభం :** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వాహన కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** ప్రముఖులతో ముఖ్య విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. ధనలాభం పొందుతారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:06/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 875595
2nd Prize Rs.7000/- 38018
3rd Prize Rs.3500/-
14042 20951 30931 48377 62925
67543 67617 70343 79669 89047
4th Prize Rs.200/-
0668 2200 2227 2766 2818 3878 3897
4810 6938 9328
5th Prize Rs.100/-
0420 1041 2069 3813 4290 4300 5193
5517 5572 7634
6th Prize Rs.50/-
0068 1253 2905 3653 5183 6825 8883
0072 1287 3018 3690 5399 6859 8939
0094 1488 3022 3723 5438 7244 8967
0104 1696 3063 3953 5461 7715 9003
0121 1985 3070 4025 5477 7843 9160
0122 2057 3074 4436 5480 7967 9238
0221 2127 3086 4482 5531 8324 9339
0605 2170 3120 4509 6068 8467 9353
0611 2299 3134 4584 6392 8538 9361
0647 2387 3152 4642 6401 8711 9994
0698 2515 3283 4687 6456 8712
0760 2643 3306 4886 6488 8811
0780 2698 3426 5017 6601 8833
0781 2739 3446 5018 6642 8850
1247 2827 3581 5164 6677 8851

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 936145
2nd Prize Rs.7000/- 94878
3rd Prize Rs.3500/-
01568 11244 13243 25615 36379
64986 70757 91391 97025 98096
4th Prize Rs.200/-
0016 0068 0566 1023 1508 2426 2897
4007 6517 8462
5th Prize Rs.100/-
0342 0427 1923 2125 2718 2900 4891
5549 7210 7264
6th Prize Rs.50/-
0232 1460 3454 4479 6836 8297 9303
0235 1537 3490 4822 7083 8359 9333
0239 1629 3699 4902 7184 8361 9375
0318 1774 3807 4942 7211 8490 9416
0547 1892 3817 4953 7245 8514 9518
0562 1994 4014 4970 7357 8580 9568
0704 1996 4020 5043 7613 8583 9594
0726 2055 4105 5096 7644 8629 9688
0862 2309 4238 5130 7658 8642 9719
0895 2761 4239 5135 7862 8771 9812
0898 2840 4343 5679 7903 8794
1045 2993 4368 5787 7944 8861
1121 3267 4421 6230 8132 9004
1151 3345 4469 6440 8254 9229
1227 3387 4478 6504 8272 9266

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:06/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 328270
2nd Prize Rs.7000/- 46233
3rd Prize Rs.3500/-
04264 09183 31779 33166 44844
47925 57457 60746 66545 78376
4th Prize Rs.200/-
1951 2695 5044 5566 6007 6521 7320
8130 9374 9892
5th Prize Rs.100/-
0330 2454 2903 3099 4599 5630 6862
8533 9096 9852
6th Prize Rs.50/-
0206 1562 3089 4884 6763 7970 8945
0321 1567 3232 5024 6777 8024 8964
0559 1609 3304 5045 6803 8036 9483
0678 1617 3314 5157 6846 8063 9524
0688 1870 3368 5234 6859 8133 9603
0721 1954 3677 5312 6897 8158 9638
0740 2054 3736 5457 7091 8163 9745
0760 2100 3823 5642 7226 8396 9775
0799 2112 3938 5976 7336 8434 9849
0878 2252 4079 6068 7433 8458 9974
1033 2389 4149 6082 7510 8473
1124 2791 4369 6277 7575 8511
1262 2877 4615 6297 7596 8691
1317 3044 4625 6347 7608 8692
1560 3058 4804 6658 7809 8932

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 283399
2nd Prize Rs.7000/- 08474
3rd Prize Rs.3500/-
15604 22459 32602 36166 40022
50457 52793 67999 87351 96440
4th Prize Rs.200/-
0132 0767 0780 1957 2664 2849 5883
6952 7014 8398
5th Prize Rs.100/-
0209 0710 0801 1889 4081 4883 5301
6808 8009 8619
6th Prize Rs.50/-
0148 1512 2605 4511 5978 7649 9267
0227 1609 2846 4575 6225 7714 9278
0352 1842 2865 4758 6340 7800 9342
0379 1853 2923 4761 6388 7869 9433
0399 1887 2948 4820 6422 7960 9655
0423 1918 2995 4881 6667 8088 9661
0651 1934 3131 4982 6668 8247 9732
0756 2002 3193 5024 6816 8434 9787
0792 2099 3625 5095 6923 8460 9815
0968 2135 3698 5127 7034 8640 9943
1060 2307 3804 5228 7162 8665
1265 2348 3842 5293 7190 8917
1335 2372 4040 5464 7229 8946
1350 2409 4359 5534 7362 9069
1446 2572 4420 5935 7519 9200

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:06/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 727728
2nd Prize Rs.7000/- 04764
3rd Prize Rs.3500/-
11199 24124 27611 35095 35600
42161 45439 60017 70250 99106
4th Prize Rs.200/-
0254 0563 1209 3881 6492 7119 7719
7940 8113 8186
5th Prize Rs.100/-
0124 1086 4726 7331 7578 8244 8314
8611 9303 9362
6th Prize Rs.50/-
0130 1817 3027 5329 6556 7941 9218
0252 1842 3233 5445 6562 8125 9449
0284 1982 3471 5736 6634 8177 9490
0296 2056 3544 5797 6679 8198 9649
0331 2234 3652 5860 6873 8253 9709
0516 2453 4157 5873 7005 8265 9727
0814 2486 4221 5972 7058 8380 9768
0861 2490 4423 6028 7088 8516 9882
0887 2495 4441 6057 7269 8565 9922
0950 2612 4486 6059 7304 8838 9978
1028 2678 4584 6065 7419 8850
1235 2766 4616 6342 7437 8855
1333 2792 4663 6362 7826 8933
1743 2895 4713 6372 7832 8967
1804 2930 4755 6421 7926 9195

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 532602
2nd Prize Rs.7000/- 64732
3rd Prize Rs.3500/-
28647 34586 36101 36183 44913
52521 57795 69451 84115 99267
4th Prize Rs.200/-
2478 5279 5461 5637 6025 6897 7155
8348 8908 9376
5th Prize Rs.100/-
0458 2751 3184 3433 4111 6407 6723
8297 8929 9103
6th Prize Rs.50/-
0054 1606 3627 4949 6602 7981 9063
0114 2070 3816 5039 6639 7990 9129
0181 2088 3925 5081 6754 8016 9201
0382 2387 3961 5137 6884 8069 9378
0441 2462 3970 5300 6913 8164 9425
0444 2493 4069 5325 7009 8196 9439
0450 2574 4071 5465 7266 8564 9708
0901 2612 4107 5585 7313 8590 9765
0960 2807 4188 5610 7437 8629 9766
1057 2903 4358 5922 7439 8784 9835
1189 2946 4396 5932 7506 8903
1247 2973 4467 6008 7598 8924
1266 3086 4660 6239 7646 8996
1347 3410 4780 6405 7679 9045
1423 3416 4845 6427 7744 9059

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:06/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 155100
2nd Prize Rs.7000/- 29327
3rd Prize Rs.3500/-
05187 15977 33837 38615 58192
70746 74968 86301 90783 94012
4th Prize Rs.200/-
0258 0441 0782 1812 2606 4579 6069
6207 6966 9819
5th Prize Rs.100/-
0671 2106 3485 3704 3935 4502 4550
6346 7773 9318
6th Prize Rs.50/-
0014 0793 2179 3656 6127 7425 8848
0073 0880 2232 3767 6208 7568 8893
0101 0934 2239 3844 6269 7640 9091
0142 1180 2294 4037 6336 7793 9230
0163 1266 2414 4192 6375 7880 9468
0189 1312 2473 4300 6473 8238 9710
0266 1343 2701 4407 6488 8243 9727
0295 1344 2938 4601 6655 8295 9893
0408 1517 3021 4641 6865 8319 9912
0416 1543 3051 4749 6876 8343 9931
0431 1599 3131 4877 7037 8428
0481 1603 3330 5024 7190 8670
0556 2030 3447 5101 7194 8673
0605 2103 3478 5564 7232 8710
0734 2125 3536 5680 7394 8718

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 468588
2nd Prize Rs.7000/- 51174
3rd Prize Rs.3500/-
15556 26221 56108 58273 60069
60428 61611 72011 77644 95369
4th Prize Rs.200/-
1151 2816 2849 4961 5520 6762 7425
7539 7821 9667
5th Prize Rs.100/-
0619 2319 2719 3017 3737 3758 4127
5469 8015 8611
6th Prize Rs.50/-
0003 1284 2353 4781 5954 7483 8991
0005 1326 2452 4829 6076 7515 9212
0054 1378 2490 4966 6321 7550 9229
0159 1500 3116 4997 6329 7866 9245
0162 1528 3126 5009 6405 7969 9300
0198 1554 3253 5147 6407 8261 9320
0393 1636 3260 5298 6419 8316 9409
0512 1710 3289 5354 6421 8377 9441
0640 1711 3455 5386 6436 8410 9625
0641 1744 3720 5576 6595 8492 9709
0713 1772 3729 5680 7004 8527
0785 1823 4099 5738 7190 8630
0813 2032 4422 5742 7227 8771
0876 2085 4424 5801 7289 8875
1009 2213 4554 5946 7472 8958

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:06/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 653823
2nd Prize Rs.7000/- 73724
3rd Prize Rs.3500/-
20475 30308 40786 44707 45717
60805 62954 77056 78020 91203
4th Prize Rs.200/-
1345 2583 3391 3572 3754 4763 6038
7312 7564 9171
5th Prize Rs.100/-
0107 0376 1033 1094 1817 3085 4000
6074 6617 9724
6th Prize Rs.50/-
0142 2034 3781 5755 6787 8038 8893
0221 2059 3948 5864 7057 8040 9022
0270 2281 4040 5880 7143 8041 9109
0484 2346 4223 6046 7200 8042 9152
0598 2646 4343 6132 7301 8089 9298
0892 2779 4547 6212 7455 8240 9368
0953 2829 4632 6280 7491 8266 9652
1200 2981 4812 6312 7519 8289 9728
1216 3020 4846 6401 7635 8325 9952
1296 3339 4974 6493 7788 8333 9975
1502 3464 5076 6522 7843 8348
1553 3574 5438 6525 7858 8392
1598 3680 5513 6580 7910 8394
1757 3713 5531 6676 7974 8702
1857 3726 5577 6773 8007 8755

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 248390
2nd Prize Rs.7000/- 76317
3rd Prize Rs.3500/-
07421 08293 20627 28750 30130
38846 66392 70624 72023 76366
4th Prize Rs.200/-
2479 2500 4191 4743 5786 5917 6692
8374 8485 9969
5th Prize Rs.100/-
1866 2868 3175 4213 5210 5505 5983
7275 8185 9425
6th Prize Rs.50/-
0056 1395 3220 4786 6042 7337 9124
0061 1744 3259 4832 6096 7439 9175
0329 1872 3284 4955 6194 7468 9214
0357 2068 3325 5007 6209 7648 9421
0403 2105 3426 5138 6324 7844 9438
0442 2180 3604 5157 6442 8061 9588
0460 2184 3633 5188 6491 8203 9680
0743 2215 3645 5360 6530 8308 9913
0779 2286 3654 5506 6637 8442 9933
0781 2292 3782 5606 6786 8571 9980
1067 2474 4120 5738 6960 8649
1206 2514 4373 5755 7164 8754
1276 2601 4376 5823 7187 8811
1286 2716 4514 5982 7225 8883
1370 3042 4677 6028 7291 8890

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:06/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 657292
2nd Prize Rs.7000/- 68939
3rd Prize Rs.3500/-
13234 13715 24309 24926 35791
46153 57866 79412 81739 92490
4th Prize Rs.200/-
0040 0882 2716 3031 3087 3354 3672
5812 7823 8063
5th Prize Rs.100/-
2031 3987 4175 6679 7235 7745 8259
8478 9272 9783
6th Prize Rs.50/-
0051 1676 3369 5097 5959 7968 8808
0167 1850 3498 5102 5996 7985 8815
0266 1897 3530 5147 6028 8033 8940
0288 2020 3598 5208 6049 8065 9179
0507 2142 3674 5290 6286 8204 9558
0538 2206 3717 5313 6563 8326 9574
0590 2262 3881 5332 6653 8338 9599
0658 2579 4057 5420 6715 8365 9655
0662 2644 4342 5424 6780 8472 9945
0839 2674 4346 5538 6954 8494 9965
0950 2958 4415 5558 7414 8505
1033 3004 4430 5636 7757 8703
1324 3006 4821 5789 7759 8732
1370 3053 4913 5877 7801 8759
1487 3335 5020 5933 7939 8797

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 256517
2nd Prize Rs.7000/- 45865
3rd Prize Rs.3500/-
12736 23547 34172 45640 56299
56942 67267 78430 89438 91570
4th Prize Rs.200/-
0536 2940 4440 4640 4709 5663 5948
7461 7544 9257
5th Prize Rs.100/-
0210 1330 4739 4968 5730 7000 7519
9466 9565 9605
6th Prize Rs.50/-
0181 1571 3277 4526 6278 7977 9260
0262 1685 3312 4592 6321 8063 9266
0460 1822 3498 4729 6337 8099 9393
0612 1846 3610 4838 6509 8133 9446
0765 2386 3720 4876 6637 8164 9515
0886 2420 3991 4935 6714 8290 9521
1080 2522 4024 5007 6808 8313 9615
1133 2534 4030 5019 6946 8365 9621
1232 2590 4070 5366 7206 8839 9640
1312 2781 4146 5472 7490 8856 9784
1400 2943 4303 5551 7532 8954
1412 3091 4317 5569 7567 9074
1420 3139 4397 5579 7638 9109
1444 3192 4415 5684 7712 9168
1564 3259 4496 5875 7730 9188

07-01Pg3exHMNWJQEBPRCKT:Layout 1 1/1/02 7:01 AM Page 1





## అంగన్‌వాడీలపై ఎస్మా అరాచక పాలనకు పరాకాష్ట

### తక్షణమే జిఓ 2ను ఉపసంహరించుకోవాలి: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు, పెత్తందారీపోకడలకు నిదర్శనమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఎస్మా ప్రయోగిస్తూ సమ్మె నిషేధించటానికి రాష్ట్రమేమైనా జగన్‌రెడ్డి జాగీరా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందన్నారు. అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నదే జీతాల పెంపుపై అయినపుడు సమ్మె చేసిన కాలానికి వేతనాలు తగ్గించడమేంటి అని ప్రశ్నించారు. ఉన్న వ్యవస్థను భరించలేనపుడు విప్లవం పుడుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతోన్నది అదే అన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేరని, జీవోలతో అంగన్‌వాడీల న్యాయ పోరాటాన్ని అడ్డుకోలేరని అన్నారు. తక్షణమే జీవో నెంబర్2ను ఉపసంహరించుకోవాలన్నారు. అంగన్‌వాడీల పోరాటానికి టిడిపి సంపూర్ణ మద్దతు తెలుపుతోందని, అంతిమ విజయం అంగన్‌వాడీలదే అని అన్నారు. ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్తల అపంకాళిగా మారి జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని భస్మం చేయటం ఖాయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## అంతిమ విజయం అంగన్‌వాడీలదే: లోకేష్

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** అమ్మనే గెంటేసినవ్యక్తికి అంగన్‌వాడీల విలువ ఏం తెలుస్తుంది? అంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోమని శాంతియుత నిరసనలు తెలపటం కూడ నేరమేనా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ ఉద్యమంపై సైకో ప్రభుత్వం ఉక్కుపాదం మోపటం దారుణమని, అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం, సమ్మెకాలానికి వేతనంలో కోతపెట్టం, జగన్ నియంత పోకడలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. అంగన్‌వాడీల సమ్మెను నిషేధిస్తూ వైకాపా ప్రభుత్వం తెచ్చిన జిఒ నెంబ 2 తక్షణమే ఉపసంహరించుకోవాలని, అంగన్‌వాడీల ఉద్యమానికి తెలుగుదేశంపార్టీ పూర్తిమద్దతు ఇస్తుందని తెలిపారు జగన్ అహంకారానికి, అంగన్‌వాడీల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఉద్యమంలో అంతిమ విజయం అంగన్‌వాడీలదే..అంటూ లోకేష్ ప్రకటన చేశారు.

## సిఎం ప్రచార పిచ్చి పీక్ స్టేజ్‌కి: లోకేష్

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌రెడ్డి ప్రచార పిచ్చి పీక్ స్టేజ్‌కి చేరిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కాటవరం మరుగుదొడ్ల వద్ద కూడా జగనన్న ఆరోగ్య సురక్ష మూత్రశాల అని ఫ్లెక్సీ పెట్టారట అని వ్యాఖ్యానించారు. చెప్పుకోవటానికి 4.9 ఏళ్లలో చేసిందేమీ లేకపోవటంతో చివరకు పాయిఖానాల వద్ద కూడ ఇలా బోర్డు ఏర్పాటుచేసే దుస్థితికి చేరుకున్నారన్నారు. అసమర్ధ సిఎం పాలనలో ఉద్యోగాల్లేక రోజు రోజుకో నిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చదువుకున్న నిరుద్యోగులు దేశం మొత్తం మీద రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్నారని నివేదికలు చెబుతున్నాయని, అవేమీ పట్టించుకోకుండా చివరకు ఇలా ఫ్లెక్సీలు కట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంతకంటే దిగజారడు అనుకున్న ప్రతిసారి మరో మెట్టు కిందకు దిగుతున్న ఇటువంటి పాలకుడిని ఏమనాలో చెప్పండంటూ లోకేష్ ప్రకటన చేశారు.

## శనీశ్వరునికి విశేషాభిషేకాలు

### వారాంతపు రద్దీ



**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతోంది. నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెలలాడిన ఆలయానికి శనివారం విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఉదయం నుంచి కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు క్యూకట్టారు. ఉదయం నుంచి భక్తుల రద్దీ తో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు. కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరవుతున్నారు.

# ఇక కాషన్ డిపాజిట్ సులభతరం!

### యుపిఐ విధానంలో డిపాజిట్‌కు గది ఖాళీచేసిన వెంటనే రీఫండ్, క్రెడిట్,డెబిట్ కార్డుతో చెల్లిస్తే 72గంటల్లో రీఫండ్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు వసతి పొందడానికి గదుల కు చెల్లించే కాషన్‌డిపాజిట్ నగదును తిరిగి భక్తులు పొందే విధానం తిరుమల తిరుపతి దేవస్థానం మరింత సులభతరం చేసింది. గతంలో గదుల కేటాయింపుకు అద్దె మాత్రమే వసూలుచేసిన టిటిడి వసతి కల్పన విభాగం ఆ తరువాత దాదాపు మూడేళ్ళుగా తిరుమలలో గదుల కేటాయింపు విచారణ కార్యాలయాల వద్ద భక్తులు తాము పొందిన గదికి అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్ చెల్లించడాన్ని తిరిగి పునరుద్దరించారు. అప్పట్లో నగదును స్వీకరించి గది ఖాళీచేసిన వెంటనే డిపాజిట్ మొత్తాన్ని భక్తులకు తిరిగి ఇచ్చేవారు. అయితే ఇందులో కొంత సమస్యలు ఎదురవడంతో టిటిడి అధికారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు లావాదేవీలు జరిపేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు తిరుమలకు వస్తే సిఆర్ఒ, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయాల వద్ద కౌంటర్లలో గది అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్‌ను క్రెడిట్,డెబిట్ కార్డులు ద్వారా చెల్లించాల్సి ఉంది. ఈ విధానం అమలుచేసిన తొలిరోజుల్లో భక్తులు గది ఖాళీ చేసిన తరువాత టిటిడితో అనుబంధమైన ఫెడరల్‌బ్యాంకు ద్వారా భక్తుల అకౌంట్ ఉన్న బ్యాంకుఖాతాకు జమ అవుతుంది. ఈ విధానంలో సాంకేతిక కారణాలతో చాలారోజులు సమయం పడుతుండటం,భక్తుల నుంచి ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. కాషన్ డిపాజిట్ రీఫండ్ కోసం కొంతమంది భక్తులకు 20రోజులుపైగానే సమయం పట్టేది. ఈ విధానం వల్ల భక్తులు అసహనానికి గురవుతున్నారు. గదిని ఖాళీ చేసిన తరువాత కాషన్‌డిపాజిట్ తిరిగి చెల్లించడాన్ని సులభతరం చేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు



పి.హరీంధ్రనాథ్, భాస్కర్‌తో కలసి ఐటి విభాగంతో సమీక్షించారు.

**యుపిఐ విధానంలో చెల్లింపులకు అనుమతి:** గదుల కాషన్‌డిపాజిట్ ఆలస్యమవుతోందనే ఫిర్యాదులు భక్తుల నుంచి వెల్లువెత్తడంతో టిటిడి అధికారులు నూతన విధానం అమలుచేశారు. భక్తులు తమతమ అకౌంట్లలో ఉన్న నగదును యుపిఐ విధానంలో ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం ద్వారా టిటిడి అకౌంట్‌కు స్కాన్‌చేసి గదుల కేటాయింపు కౌంటర్ల వద్ద ఈ విధానంలో నగదు చెల్లించేలా మార్గం సుగమం చేశారు. నూతన విధానంలో యుపిఐ ద్వారా భక్తులు తమ చరవాణుల నుంచి చెల్లింపులు చేసిన భక్తులు గదిని పొంది తిరిగి ఖాళీ చేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోంది. ఈ విధానాన్ని దాదాపు 40శాతంమంది వరకు భక్తులు వినియోగించుకుంటున్నారు. మిగిలిన భక్తులు డిజిటల్ విధానం క్రెడిట్‌కార్డు,డెబిట్‌కార్డుల ద్వారానే గదులకు చెల్లింపులు చేస్తున్నారు. తిరుమలలో మొత్తం 7వేల పైచిలుకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలోనే దాదాపు 700పైగా గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజు వారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50,1 00, 500 రూపాయల లోపు అద్దె ఉన్న గదులకు 500 రూపాయలు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్నారు. వెయ్యిరూపాయలు పైగా అద్దె ఉన్న మిగిలిన అన్ని గదులకు అంతే మొత్తంలో కాషన్‌డిపాజిట్ చెల్లించాల్సి ఉంది. యుపిఐ విధానంలో చెల్లింపులకు గది ఖాళీఅయిన వెంటనే డిపాజిట్ రీఫండ్ జరుగుతుండగా క్రెడిట్,డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులకు కాషన్‌డిపాజిట్ 72గంటల్లోనే రీఫండ్ జరుగుతుంది. సాంకేతిక కారణాలు, బ్యాంకుల సెలవుల సమయంలో వారంరోజులు లోపు రీఫండ్ అవుతుందని టిటిడి అధికారుల వెల్లడి.

## సంక్షేమపథకాలను వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యం

### కేంద్ర సహాయమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** పేద ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించే విషయంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాత్ర గురుతరమైందని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతీ



ఎన్టీఆర్ జిల్లాలో వికసిత భారత్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి భారతీ పవార్

ప్రవీణ్ పవర్ అన్నారు. కేంద్రం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ పథకంలో రాష్ట్రాలకు భాగస్వామ్యం కల్పించిందన్నారు. విద్యా,వైద్య, ఉపాధి, మహిళా ప్రయోజన పథకాల్లో ప్రధాని నరేం ద్రమోడీ పలు సంస్కరణలను తీసుకుని వచ్చార న్నారు. కేంద్రసంక్షేమ పథకాలను అందరికి వివరిం చాలన్నదే వికాసిక్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం అన్నారు.ఇందులో ప్రజలే ప్రచారకర్తలని, అర్హత ఉన్న ఏ ఒక్కరు పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకోడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్నారన్నారు. వికాసిక్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవర్, పార్లమెంటు సభ్యులు కేసినేని శ్రీనివాస్, శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు లు పాల్గొన్నారు. పొగరాని వంట ఇళ్ళు ఉండాలనే లక్ష్యంతో పేద గృహిణిలకు ప్రధాని నరేంద్రమోడీ ఉజ్వలను అందిస్తున్నారు.,గ్రామీణ స్థాయిలో అనేక పథకాలు అమలులోకి తెచ్చారన్నారు.ప్రతి ప్రాంతం అభివృద్ధి మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు,ఇందులో అందరి భాగస్వామ్యం ఆయన కోరుతున్నారన్నారు. అభివృద్ధి విషయంలో ఆయన ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపరన్నారు.దేశానికి మళ్ళీ,మళ్ళీ ప్రధానిగానే మోడీనే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

## 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మరోసారి సత్తాచాటిన ఎపి

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 జాతీయ స్థాయి పురస్కారాలలో పలు అవార్డుల కైవసం చేసుకోవటం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరోసారి సత్తాచాటిందని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఎండి గంధం చంద్రుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా నిర్వహించే అతి పెద్ద పారిశుద్ధ్య సర్వేలో దేశంలోనే అత్యుత్తమ నగరాలుగా గ్రేటర్ విశాఖ, విజయవాడ, తిరుపతి, గుంటూరు నగర పాలకసంస్థలు 2023 సంవత్సరానికి జాతీయ స్థాయిలో అవారులు దక్కించుకున్నాయన్నారు. పులివెందుల పురపాలక సంఘం రాష్ట్ర స్థాయిలో అవార్డు కైవసం చేసుకుందన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ 2021, 2022, 2023 సంవత్సరాలలో వరుసగా ఇండియా క్లీనెస్ట్ సిటీ, క్లీన్ స్టేట్ క్యాపిటల్, జాతీయ అవార్డు అవార్డులను పొందిందన్నారు. విశాఖ నగరం 2021 నుండి 2023 వరకు వరుసగా బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్, క్లీన్ బిగ్ సిటీ, జాతీయ అవార్డు సాధించిందన్నారు. తిరుపతి నగరం బెస్ట్ స్మాల్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ (2021), సఫాయి మిత్ర సురక్షిత్ ప్రెసిడెంట్ అవార్డు(2022), జాతీయ అవార్డు (2023) దక్కించు కుందన్నారు. పుంగనూరు పురపాలక సంఘం 2021, 2022 సంవత్సరాలలో బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డులను, పులివెందుల 2022 సంవత్సరంలో ఇన్నోవేషన్, బెస్ట్ ప్రాక్టీస్ అవార్డును, 2023లో స్టేట్ అవార్డులను దక్కించుకున్నాయన్నారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి మంచి ఫలితా దిశగా పునరంకితం అవుతామని తెలిపారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మార్గనిర్దేకత్వ విప్లవా త్మక నిర్ణయాల వల్లే అవార్డులు గత మూడేళ్ల లో మంచి ఫలితాలు



సాధిం చగలిగా మన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడమే ఇందుకు నిదర్శనమని గంధం చంద్రుడు స్పష్టం చేసారు. పారిశద్ధ్య నిర్వహణలో పట్టణాభివృద్ధి శాఖ అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్నదని ముఖ్య మంత్రి సూతం ప్రశంసించారని, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అందిస్తున్న సహకా రం వల్లే ఇది సాధ్యమైందన్నారు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి నిరంతర పర్యవేక్షణ, సమీక్షలు, మార్గదర్శకత్వం అవార్డుల సాధనకు ఎంతో ఉపకరించా యన్నారు. మెరుగైన పారుశుధ్య నిర్వహణ అవశ్యకతను నొక్కి చెబుతూ ప్రణాళికాబద్ధంగా పనిచేసేలా స్వచ్ఛ ఆంధ్రకార్పొ రేషన్‌ను ప్రోత్సహిస్తూ వచ్చారని గంధం చంద్రుడు తెలిపారు. పురపాలక శాఖ కమిషనర్ కేటేశ్వరరావు, సిఎంఒ అధికారులు పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం సలహాలు ఇస్తూ రావటం వల్లే ఇన్ని సంవత్స రాలుగా ఈ ఘనతను దక్కించుకున్నామన్నారు.

## శ్రీకాళహస్తి ప్రతిష్టను ఇనుమడింపజేసిన టెన్నిస్: అంజూరు

**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను ఆధ్యాత్మికంగానే కాకుండా క్రీడాపరంగా టెన్నిస్‌ఇనుమడింపజేసిందని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎస్‌డికే నగర్‌లో ఏర్పాటు చేసిన విక్రమ్ టెన్నిస్ అకాడమి సారధ్యంలో జాతీయ స్థాయి సీనియర్ల టెన్నిస్ టోర్నమెంట్ జరుగుతోంది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సభకు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సమావేశానికి అకాడమి నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో నాడు పరిపాలించిన రాజులు రిపబ్లిక్‌క్లబ్‌ను ఏర్పాటు చేసారన్నారు. శ్రీకాళహస్తిలో రాజుల కాలం నాటి క్రీడాకారులు టెన్నిస్‌లో రాణించారన్నారు. దాంతో రిపబ్లిక్ క్లబ్ సారధ్యంలో అంతర్జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు. అలాంటి చరిత్ర శ్రీకాళహస్తికి ఉందన్నారు.

**క్రీడాకారులకు ప్రోత్సాహం:** శ్రీకాళహస్తిలో టెన్నిస్ క్రీడాకారులను ప్రోత్సహించుటకు ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు. అంతేకాక యువకుడైన



టెన్నిస్ ఆకాడమిలో మాట్లాడుతున్న అంజూరు తారక శ్రీనివాసులు

శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించుటకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారని వివరించారు. అంతేకాక ప్రభుత్వం క్రీడామైదానాలను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులకు అన్ని రకాల సహాయ సహకారాలందిస్తూ ప్రోత్సహిస్తున్నారని శ్రీనివాసులు వివరించారు. ఇక శ్రీకాళహస్తిలో గత కొన్ని సంవత్సరాలుగా టెన్నిస్ క్రీడాకారులను ప్రోత్సహించుటకు విక్రమ్ విద్యాసంస్థలు అకాడమి ఏర్పాటు చేయటమే కాకుండా క్రీడలను, క్రీడాకారులను ఉత్సాహపరచుటకు రెండు అకాడమిలను ఏర్పాటు చేసి ఆదరించటం అభినందనీయం అన్నారు. సమావేశంలో సుధాకర్‌యాదవ్, చంద్ర,ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.

**సీనియర్ల ఉత్సాహం:** శ్రీకాళహస్తిలో విక్రమ్ టెన్నిస్ అకాడమి నిర్వహిస్తున్న సీనియర్ల జాతీయ స్థాయిపోటీలకు దేశ నలుమూలల నుంచి సుమారు 300మంది క్రీడాకారులు హాజరయ్యారు. కొందరు సీనియర్లు 75+ టెన్నిస్ అడుతుంటే చూపరులను ఆకట్టుకుంది. వారు ఎంతో శ్రద్ధగా పోటీలు పడుతుంటే చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది.

# తిరుమల సమాచారం





## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేష్‌బిందాల్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్, శ్రీలంక ఎంపి రాధాకృష్ణ, బెంగాల్ నటుడు జిత్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనంద నిలయంలో కొలువైన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.





## 2024లో ఎపిలో కాంగ్రెస్‌పార్టీదే అధికారం

### కర్ణాటక మంత్రి కెహెచ్ మునియప్ప

**తిరుమల,జనవరి6ప్రభాతవార్తప్రతినిధి:** త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని కర్ణాటక రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కేహెచ్ మునియప్ప జోస్యం చెప్పారు. 2024లో కాంగ్రెస్ పార్టీ విజయంసాధించాలని ఏడకొండల వేంకటేశ్వరుని



వేడుకున్నట్లు తెలిపారు. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పారు. పార్టీ అధిష్టానం సారధ్యంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పార్టీ బలోపేతానికి అవసరమైన కృషి చేస్తున్నారన్నారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటక మంత్రి మునియప్ప శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయంవద్దకు వచ్చిన ఆయనకు ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు స్వాగతంపలికారు. అనంతరం మునియప్పతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు.



## మొదటిఘాట్‌లో అదుపుతప్పిన లారీ

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళుతున్న మినీలారీ శనివారం మధ్యాహ్నం మొదటిఘాట్‌లో అదుపుతప్పింది. 26వ మలుపువద్ద లారీని అదుపుచేయలేక డ్రైవర్ గోడను ఢీకొన్నాడు. దీంతో పెద్దప్రమాదం నుండి బయటపడ్డాడు. ప్రమాదంతో ఘాట్‌లో వాహనాలు రాకపోకలు స్తంభించాయి. విజిలెన్స్ అధికారులు అక్కడకు చేరుకుని వాహనాన్ని తరలించడంతో ట్రాఫిక్ పునరుద్దరించారు.

## షర్మిల కాంగ్రెస్‌లో చేరడం వెనుక చంద్రబాబు: సజ్జల



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం వెనుక చంద్రబాబు ఉన్నారనే విషయం స్పష్టమైందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. వైఎస్ మరణంలో ఇప్పటి పరిస్థితిని చూస్తుంటే కాంగ్రెస్‌పై పాత్ర ఉందన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కుటుంబాలను చీల్చి రాజకీయం చేయాలనుకుంటే నష్టపోయేది చంద్రబాబేనన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ ఒకప్పుడు బ్రదర్ అనిల్‌పై టీడీపీ విరుచుకుని పడేదన్నారు. ఇప్పుడు అదే అనిల్‌ను ఎత్తుకుని మోస్తుం దన్నారు. బ్రదర్ అనిల్‌పక్కన టీడీపీనేతలు ఫోటోలు దిగుతున్నారన్నారు. కాంగ్రెస్‌ది నీచ రాజకీయ మన్నారు. పులివెందుల నుంచి వైఎస్ విజయమ్మ పోటీ చేస్తే వైఎస్ వివేకానందరెడ్డిని పోటీ పెట్టిందన్నారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరడం వెనుక చంద్రబాబు కుట్ర ఉందన్నారు. షర్మిల రాజకీయంగా ఎక్కడనుంచైనా ప్రాతినిధ్యం వహించవొచ్చు నన్నారు. సీఎం రమేష్‌కు సంబంధించిన సొంత విమానంలో షర్మిల.బ్రదర్ అనిల్ వెళ్ళా రన్నారు. ఎయిర్‌పోర్టులో బీటెక్‌రవి, బ్రదర్ అనిల్‌కుమార్ భేటీ అయ్యారు. ఇవన్ని చూస్తుంటే జగన్‌పై చంద్రబాబు కుట్ర అర్థమవుతుందన్నారు.

## 8, 9 తేదీల్లో పాలిటెక్నిక్ విద్యార్థులకు జాబ్ మేళా

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ పోస్టులకు జనవరి 8, 9 తేదీల్లో ఉద్యోగ మేళా,అంత ర్జాతీయ సంస్థ సుజ్లాన్ గ్లోబల్ సర్వీసెస్‌లో అవకాశాలు డిప్లొమా మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాలలో 2022, 2023 సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో పాటు, నుండి 3 సంవ త్సరాల అనుభవం కలిగియున్న అభ్యర్థుల కోసం విశాఖ వేదికగా జాబ్ మేళా నిర్వహి స్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పునరుత్పాదక ఇంధన పరిష్కారాల ప్రొవైడర్‌గా ఉన్న సుజ్లాన్ గ్లోబల్ సర్వీసెస్ ద్వారా దేశవ్యాప్తంగా డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ అవకాశాల కోసం ఉద్యోగ మేళా నిర్వహించటం జరగనుం దన్నారు. జనవరి 8, 9 తేదీలలో విశాఖపట్నంలోని గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్‌లో దీనిని నిర్వహిస్తున్నామని నాగరాణి తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న పునరుత్పాదక ఇంధన రంగంలో ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అంది పుచ్చుకునేలా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదనపు సమాచారం కోసం సాంకేతిక విద్యాశాఖ ట్రైనింగ్, ప్లేసెమెంట్ విభాగం అధికారులను 7382082692, విశాఖపట్నం గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీ రింగ్ సిబ్బందిని 7382463845 నెంబర్‌లలో సంప్రదించవచ్చని చదల వాడ నాగరాణి వివరించారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
RFP Tender Notice No.: 72/2023-24/SE-II/EE-III/DB/GVMC/ Dt: 02.01.2024
Number of Works : 1 - (one), Value of Works (ECV) : R.F.P. Tender
Downloading Starting Date : 02.01.2024 @ 3.00 P.M.,
Downloading End Date : 09.01.2024 @ 3.00 P.M.,
Last Date for Submission of bid : 09.01.2024 @ 4.00 P.M.,
Further details at http://www.apeprocurement.gov.in,
O/o the Executive Engineer (PW-III) Division, Ph: 98489 33239. For Commissioner

# సిట్టింగ్‌ల మార్పుతో రసవత్తర రాజకీయం

**విజయకుమార్ ఘంటా**

ఆంధ్రప్రదేశ్ రాజకీయం రంజుమీద ఉంది. సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీలో చూసిన బ్యాలెట్ మీట నొక్కుడు పోటీకి సన్నద్ధత, సందడి కన్పిస్తోంది. కీలకంగా అధికార వైకాంగ్రెస్‌పార్టీ గెలుపుపై అత్యంత ఆత్మవిశ్వాస ంతో. 175అసె ంబ్లీ స్థానాలపై గురి పెట్టి అడుగులు ముందుకు వేస్తోంది. ఆ పార్టీకి జవం, జీవమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పకడ్బంది వ్యూహంతో ఎన్నికలపై దృష్టిసారించారు. మెజార్టీ అసెంబ్లీ స్థానాలను గెలిచే దిశలో ఆయన అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల ఎంపికలో ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారో, ఎవరికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వరో అనే అంశంపై ఎంఎల్‌ఏల నుంచి మంత్రుల వరకు టెన్షన్ వాతావరణం నెలకుంది. ఇప్పటికి ఆయన అయిదు మం త్రులకు స్థానచలనం అంటే వారు ప్రస్తుతం ఉన్న చోటు నుంచి మరో నియోజకవర్గానికి బదలాయించారు. ఏడుగురు ఎంఎల్‌ఏలకు మళ్ళీ టిక్కెట్టు ఇచ్చేది లేదని స్పష్టం చేసారు. ఈ నిర్ణయాన్ని 96శాతం మంది గౌరవిస్తుంటే, కొందరు తిరుగుబాటు చేస్తున్నారు. వ్యతిరేకతలను, సానుకూలతను లెకి ్కంచక సీఎం జగన్ తనపనిలో తాను నిమగ్నమయ్యారు. ప్రజల మధ్యకు ఈ నెల నుంచి రూ.మూడువేలకు పెంచి పెన్షన్ మొత్తం, ఇతర ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు సంబం ధించి ముందుకు సాగుతున్నారు. దాదాపుగా రెండేళ్ల నుంచి ఆయన ఎంఎల్‌ఏలను, ఎంపీలను, నియోజకవర్గాల ఇన్‌చార్జీని పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నారు. చాలా స్పష్టంగా ఎంఎల్‌ఏలు ప్రజల మధ్యకు గడప గడప కార్యక్రమం ద్వారా ముందుకు వెళ్ళాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని, తమ పరిపాలనలో 55 నెలల కాలంలో సుమారు రూ.3లక్షకోట్ల లబ్ధిని వివిధ పథకాల ద్వారా సుమారు 1.40కోట్ల కుటుంబాలకు ప్రయోజనం జరిగిందని వివరించాలని స్పష్టం చేసారు. జనంతో మమైకం కాని వారికి వారు ఏ స్థితిలో ఉన్నా వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవని ఆయన వెల్లడించారు. గడప, గడపకు అనుసరణగా జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష, వైఏపీ నీడ్స్ జగన్ వంటి పలుకార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ క్యాడర్ నుంచి, తాను ప్రత్యేక ఏర్పాటు చేసుకున్న నిఘా వర్గాలను నివేదికలను తెప్పించుకున్నారు. ఈ నివేదికలను అనుసరించి ఆయన వచ్చేఎన్నికలపై పూర్తి దృష్టి పెట్టారు. పార్టీ అభ్యర్థులను ఆయా నియోజకవర్గాల నుంచి ఎంపిక చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎంఎల్



ఏలను మంత్రులను సీఎంఒ కార్యాలయానికి పిలిపించిఆయన వారితో మాట్లాడుతున్నారు. వారిలో టిక్కెట్టు ఇవ్వని వారి విషయం స్పష్టంగా చెబుతున్నారు. నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీల మార్పుపై సీఎం జగన్ కసరత్తు కొనసాగిస్తునే ఉన్నారు. తొలి జాబితాలో 11మంది ఎంఎల్‌ఏలకు స్థాన చలనం చేసిన జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొందరిని తప్పించింది. ఇంకొందరిని మరోచోటికి పంపించే ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీలకు ఆయన స్థాన చలనం కల్పించారు. ఈ సందర్భంలో ఆదిమూలపు సురేష్‌కు కేటాయించి కొండేపిలో అధికార పార్టీ సెకండ్‌క్యాడర్ లీడరు షిప్పు ప్రతిఘటించినా, సీఎం జగన్ స్పందించలేదు. అయితే అక్కడి క్యాడర్ ఆయనకు బ్రహ్మరథం పట్టింది. సంతనూతల పాడు నియోజకవర్గంలో మంత్రి నాగార్జున, గుంటూరు పశ్చిమలో విడదల రజనీలకు క్రమేపి సానుకూల పరిస్థితుల నెలకుంటున్నాయి. ఇవన్ని పాజిటీవ్ వైబ్స్‌గా జగన్ అభిప్రా యపడుతున్నారు. ఆయా నియోజకవర్గాలో అభ్యర్థుల ఎన్నిక కసరత్తు కొనసాగుతుంది. రెండో విడుతలో అయిదుగురికి స్థానచలనం, ఒకరి పూర్తిసీటు కేటాయించక పోవడం అనే విష యంలో సీఎం జగన్ ఒకనిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో రెండవ జాబితా తయారీక్రమంలో ఆయనపలువురు ఎంఎల్ఎలను తన దగ్గరకు పిలిపించుకున్నారు. విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, ఏలూరుజిల్లా దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవ రెడ్డి సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్ళి వచ్చారు. రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి వంటి వారిని ఆయన తన నిర్ణయాలు పంచుకున్నారు. సీటు మార్పుల విషయంపై సీఎం జగన్‌ను వైసీపీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు కలుస్తున్నారు. ఎమ్మెల్యేల గ్రాఫ్, సీట్ల మార్పుకు గల కారణాలు వారికి పార్టీసీనియర్లు జగన్‌కు తెలియజేస్తున్నారు. ఈసందర్భంలోనే విశాఖ ఎంఎల్‌సీ వంశీకృష్ణ జనసేనలో చేరడం, కొందరు ఎంఎల్‌ఏలు టిక్కెట్లు రాలేదని అలగడం, అసంతృప్తితో దాడి వీరభద్రరావు వంటి వారు టీడీపీ సీఎం జగన్ దృష్టిలో పార్టీ నాయకులు పెట్టినట్లు సమాచారం. తన చెల్లెలు షర్మిలకాంగ్రెస్‌లో చేరడం, ఆమెకు మద్దతుగా ఇటీవల పార్టీలో అసమ్మతి గళం విప్పిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే)పై ఆయన దృష్టి పెట్టారు. మనం వారికి ద్రోహం చేయలేదు. స్థానిక పరిస్థి తులను ప్రజాభిప్రాయాలు గౌరవిస్తున్నాం, ఇక వారి నిర్ణయం వారు తీసుకున్నప్పుడు ఎందుకు వారిని బుజ్జగించాలని జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. స్థానికంగా ఉండే పార్టీ లోని సహా నాయకులపై అసంతృప్తిని పార్టీపై చూపేవారు, అధిష్టానం నిర్ణయం తీసుకునే లోపలే స్పాట్ డెసియన్ తీసుకుంటే మనం ఏమీ చేయలేమనిజగన్ ఇప్పటికే వ్యాఖ్యానించారంటున్నారు. పార్టీ ముఖ్యం, నన్ను నమ్మి వచ్చిన వారికి నేను అన్యాయం చేయను, ఆ విషయం గ్రహించని వారికి ఏమీ చెప్పగలమని ఆయన అసహనం ప్రదర్శించినట్లు చెబుతున్నారు. ఈక్రమంలో మరో జాబితాను సీఎంఅధికారికంగా విడుదల చేసారు. ఇద్దరు ఎంపీ అభ్యర్థులను మార్చింది. ఈ జాబితాల్లో అయిదుగురిని ప్రస్తుత ఎంఎల్ఏ అభ్యర్థులకు, 16మంది కొత్తవారికి కేటాయించింది. సుదీర్ఘ కస రత్తు తరువాత ఈజాబితా విడుదల సీఎం మంగళవారం రాత్రి అనుమతించారు. ఈ జాబితాను విడుదల చేసే ముందు జగన్ రీజినల్ కోఆర్డినేటర్లతో చర్చించారు. అనంతరం వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి బొత్స సత్యనారాయణ, వైకాం గ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి సజ్జలరామాకృష్ణారెడ్డి మీడియావిడుదలచేసా రు. అన్ని కోణాల్లో చర్చించిన తరువాతనే తాము ఈజాబితాను విడుదల చేస్తున్నామన్నారు. 175స్థానాల్లో తమపార్టీ అభ్యర్థులను ఎంపిక చేసారు. ఈ రోజు విడుదల చేసిన జాబితాల్లో మంత్రిగుడివాడ అమర్నాథ్‌రెడ్డికి చోటు దక్కలేదు. సమాచార శాఖామంత్రి చెల్లుబోయిన వేణు గోపాల్‌కృష్ణ(వేణు), మరో మంత్రి ఉషాశ్రీ చరణ్‌లకు స్థానచలనం జరిగింది. తిరుపతిలో భూమ అభినయరెడ్డి, పిఠాపురం నుంచి ఎంపీ వంగాగీత, రాజ మండ్రి సిటీనుంచి మార్గాని భరత్, పత్తిపాడు నుంచివరపుల సుబ్బారావు, రామచంద్రాపు రం నుంచి పిల్లిసూర్యాప్రకాశ్, మచిలీపట్టణం నుంచి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), రాజం నుంచి తాళ్ళ రాజేష్, అనకా పల్లినుంచి మలసాని భరత్‌కుమార్, పాయకరావుపేట నుంచి కంబాల జోగులు, పి.వేణుగోపాల్, రాజమండ్రి గ్రామీణం నుంచి చెల్లుబోయిన వేణు, పోలవరం తెల్లం రాజ్యలక్ష్మి, కదిరి మక్బూల్ అహ్మద్, చంద్రగిరి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పెనుగొండ నుంచి మంత్రి కెవిఉషాచరణ్, కళ్యాణదుర్గం నుంచితలారిరంగ య్య, అరకునుంచి గొడ్డేటి మాధవి, పాడేరు నుంచి విశ్వేశ్వర రావు, విజయవాడ సెం ట్రల్ నుంచి వెల్లంపల్లి శ్రీనివాస్, విజ యవాడ వెస్ట్‌నుంచి షేక్‌ఆసిఫ్, జగ్గంపేట తోటనరసింహం. యర్ర గొండపాలెం ఎస్సీ నియోజకవర్గం నుంచి తాటిపత్రి చంద్రశేఖర్, ఎమ్మిగనూరు మాచాని వెంకటేష్, గుంటూరు ఈస్ట్ షేక్ నూరిపాతిమాలకు సమన్వయకర్తలుగా ఆహ్వానం కల్పించారు. దాదాపుగా వీరే వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉంటారని మంత్రి బొత్స తెలిపారు. ఈ జాబితా పేర్నినాని, పిల్లి సుభాష్ చంద్ర బోస్, చిఫ్‌విప్ చెవిరెడ్డిభాస్కరరెడ్డి, గుంటూరు ఎంఎల్‌ఏగా పాతిమాలకు వారసులుగా టిక్కెట్లులభించాయి.

ఇక అనంతపురం ఎంపీగా లక్ష్మీనారాయణ స్థానంలో మాలగుండ్ల శంకర నారాయణకు, హిందుపురం ఎంపీ అభ్యర్థిగా జోలదరాశి శాంతలకు అవకాశం కల్పించారు. ఈ జాబితా వాస్తవానికి డిసెంబరు మాసాంతంలో వెల్లడి కావాల్సి ఉంది. అయితే ఒక కీలక సామాజిక వర్గనాయకుడు ముద్రగడ పద్మనాభం, వంగవీటి రంగాకుమారుడు రాధా కృష్ణలు చేరిక స్పష్టత కోసం ఎదురుచూసిన సీఎం జగన్ నేడు జాబితాను ప్రకటించారు. ఒక వేళ ముద్రగడ వైకాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆయనకు కాకినాడ ఎంపీ స్థానం ,ఆయన కుమారునికి తుని స్థానం, వంగవీటి రాధా పార్టీలోకి వస్తే బందరు పార్లమెంటులేదా అవనిగడ్డ ఎంఎల్ఏ అభ్యర్థిత్వం ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. తొలి జాబితాలో11మంది అభ్యర్థులు. ఈ జాబితాలో 25 మంది అంట 36 మంది అభ ్యర్థులను ప్రకటించింది. మరో మూడు, నాలుగు రోజుల్లో మరో 15మందితో కూడిన జాబితా విడుదల అయ్యే అవకాశం ఉంది. మరో జాబితా విడుదలయ్యేలోపు సీఎం వోనుంచి పిలుపు వచ్చిన ఎంఎల్‌ఏలు బల ప్రదర్శనతో అక్కడికి వెళ్తున్నారు. కార్ల ర్యాలీ నిర్వహిస్తున్నారు. సీఎం జగన్ పార్టీ అంతర్గత అంశాలపై దృష్టిసారిస్తునే విపక్షాలపై దృష్టి పెట్టారు. ఆ పార్టీలపై పదునైన విమర్శలు చేస్తున్నారు. వ్యూహాత్మకంగా ఆయన వ్యవహరిస్తున్నారు. తాను మంచి చేసాననుంటేనే ఓటు వేసి గెలిపించమని ఆయన నిర్భయంగా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. రూ.25లక్షల వరకు ఉచిత వైద్యసేవలందించే దిశలో అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ, ప్రభుత్వ పాఠశాలలో నాడు, నేడు ద్వారా జరిగిన అభివృద్ధి, మహిళా సంక్షేమ పథకాలు, అన్నింటికి మించి 32లక్షల మందికి ఇళ్ళస్థలాల కేటాయింపు. జగనన్న కాలనీలతో సహా కీలక పథకాల అబ్ధిదారులు తనకు అండగా ఉంటారనే నమ్మకంతో ఆయన ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలుస్తాననే నమ్మకంతో ముందుకు

---

# శాంతికి బాటలు..

**ఎ.వి.వి ప్రసాద్**

అసోం

ఈశాన్యం శాంతించింది. ఎట్టకేలకు ఉల్ఫా ఉద్యమకారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. ఇది నాలుగు దశాబ్దాల కల. ఇంతకుముందు అనేకసార్లు చర్చలు జరిగినా, ఏదో ఒక దశలో అవి విఫలమవుతూనే వచ్చాయి. అయితే ఈసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక దృఢసంకల్పంతో ఉల్ఫా ఆందోళనకారులతో చర్చలు జరిపి వారిని శాంతిబాట వైపు నడిపించారు. ఇక ఉల్ఫాతో ఎలాంటి ఇబ్బందులు రావనీ, వారంతా ఇక ప్రజాస్వామ్య వాదులేననీ చర్చల అనంతరం కేంద్రహోం మంత్రి అమిత్‌షా చేసిన ప్రకటన చేస్తే అసోం ఇక శాంతివనంగా మారుతుందనే అభిప్రాయమే కలుగుతుంది. అసోం చరిత్రలో ఇది ఒక కీలక ఘట్టంగా మిగిలిపోతుందనడంలో కూడా సందేహం లేదు. గత శుక్రవారం(29, డిసెంబరు) సంవత్సరాంతం అసోంలో ఒక కొత్త ఉషోదయానికి నాంది పలికింది. 'యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోం(ఉల్ఫా) పేరిట గత నాలుగు దశాబ్దాలుగా హింసాత్మకమైన ఆందోళనే కొనసాగింది. 1979 నుంచి ఇప్పటిదాకా 10వేల మందిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 'స్వతంత్ర సార్వభౌమ అసోం' కోసం పోరాటం సాగించిన ఉల్ఫాలోని చర్చల అనుకూల వర్గంతో ఈ శాంతి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఇక ఎలాంటి హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడబోమనీ, ఉల్ఫాను రద్దు చేసి ప్రజా స్వామిక ప్రక్రియలో కలిసి ముందు సాగుతామనీ సంస్థ నాయకత్వం అంగీకరించింది. కేంద్రం తరపున అమిత్‌షా, అసోం తరపున హిమంత బిశ్వశర్మ, ఉల్ఫాతరఫున 16 మంది, పౌరసమా జంలోని 13 మంది సభ్యులు కలిసి మొత్తం 29 మంది ఢిల్లీలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీనితో అసోంలో ఒక కొత్త చరిత్ర మొదలయింది. సార్వభౌమ అసోం డిమాండ్‌తో 1979లో ఏర్పాటైన ఉల్ఫా విధ్వంసక చర్యలకు పాల్పడుతూండడంతో 1990లో కేంద్రం ఆ సంస్థపై నిషేధం విధించింది. తర్వాత 2011లో ఆ సంస్థ రెండుగా చీలిపోయింది. వారిలో అరబింద రాజ్ ఖోవా వర్గం కొంత సానుకూల వైఖరితో ప్రభుత్వంతో చర్చలకు ముందుకు వచ్చింది. అప్పటి నుంచి అనేక దఫాలుగా చర్చలు జరిగినా అవి ఇప్పటికి ఫలించాయి. ఒప్పందం ప్రకారం, కేంద్ర హోంశాఖ ఆధ్వర్యం లో ఒక కమిటీ ఏర్పాటవుతుంది. ఒప్పందంలోని ప్రతి అంశాన్ని నిర్ణీత వ్యవధిలో అమలు చేయ డానికి కేంద్రం అంగీకరించింది గనుక, ఉల్ఫాను రద్దు చేశారు గనుక ఇక ఎలాంటి అశాంతికి తావుండదనే భావించాలి. ఒప్పందంలోని అంశా లను నెరవేర్చడానికి ఆ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం తో కలిసి పనిచేస్తుంది.



అరబిందరాజ్ ఖోవా

అసోంకు భారీ అభివృద్ధి ప్యాకేజీని ఇస్తామని కూడా ఆ సందర్భంలో అమిత్‌షా ప్రకటించారు. మోడీ ప్రధాని అయిన అనంతరం ఈశాన్యంలోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వడంతో, ఇతర ఈశాన్య రాష్ట్రాలలోని అపరిష్కృత అంశాలను కూడా చర్చల ద్వారా పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవడంతో గత ఐదేళ్లలో 9 శాంతి ఒప్పందాలు కుదిరాయి. దాదాపు తొమ్మిదివేల మంది ఆందోళనకారులు కూడా ప్రభుత్వానికి లొంగిపోయారు. దీనితో మొత్తం ఈశాన్య రాష్ట్రాల్లో అలజడులు అన్నీ శాంతించినట్లే భావించాలి. ఉల్ఫా-పిటిఎఫ్, ఉల్ఫా-ఎటిఎఫ్ అని రెండు వర్గాలుగా చీలిపోయిన ఉల్ఫాలో అరబిందరాజ్ ఖోవా నేతృత్వం వహించిన వర్గం పరేష్‌బారువా వర్గాన్ని బహిష్కరించింది. 2011 లో ఆ రెండు వర్గాల మధ్య వచ్చిన భేదాభిప్రా యాలే ఈ చీలికకు కారణమయ్యాయి. హింసా మార్గంలోనే సార్వభౌమ అసోం సాధించాలనే పరేష్ బారువా వర్గంతో శాంతిచర్చలు జరుపు దామన్న రాజ్ ఖోవా వర్గం విభేదించడంతో ఉల్ఫా రెండు ముక్కలైంది. ఉద్యమం బలహీన పడిందన్న అభిప్రాయానికి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పటి నుంచి చర్చలను ముమ్మరం చేసినా, మోడీ ప్రధాని అయిన తర్వాత అవి సానుకూల దిశగా సాగాయి. అయితే ఇక్కడ గమనించవలసిన మరో విషయం పరేష్ బారువా నేతృత్వంలో ఉల్ఫా-ఎటిఎఫ్ వర్గం ఈ చర్చలలో పాల్గొనకపోవడం. బారువాను కూడా ఒప్పందంలోకి తీసుకురావాలని కేంద్రం గత ఆరు నెలలుగా ప్రయత్నిస్తూనే ఉంది. కానీ అతడు చర్చలకు ఎంతమాత్రం ముందుకురాక పోవడంతో రాజ్ ఖోవా వర్గంతోనే కేంద్రం ఒప్పందం కుదుర్చుకొంది. పరేష్ బారువా ప్రస్తుతం చైనా, మయన్మార్ సరిహద్దులలో గల ఓ గ్రామంలో నివసిస్తున్నట్లు తెలుస్తోంది. ఉల్ఫాతో శాంతి ఒప్పందం కుదుర్చుకొనడానికి 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం కూడా ఎంతో ప్రయత్నించింది. అప్పట్లో రాజ్‌ఖోవా, పరేష్ కలిసే ఉండడంతో ఆ ఒప్పందం కుదిరి ఉంటే ఇంకా పటిష్టంగా శాంతిమార్గం ఏర్పడి ఉండేదనిపిస్తుంది. తాజా ఒప్పందం ప్రకారం కేంద్రం, రాష్ట్రం కలిసి లక్షన్నర కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడతాయి. రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేకంగా ఐదువేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ ఇస్తుంది. డీలిమిటేషన్‌సహా అన్ని విషయాల్లోను భవిష్యత్తులో సైతం స్థానికుల ప్రయోజనాలు దెబ్బతినకుండా కేంద్రం జాగ్రత్తలు తీసుకొంటుంది. అయితే పరేష్‌బారువా వర్గం ఈ ఒప్పందంలో భాగం కానందువల్ల వారితో ముందు ముందు ముప్పుతలెత్తే ప్రమాదం కూడా లేకపోలేదు. గతంలో బోడోలాండ్ విషయంలో కూడా కేంద్రం ఇలాంటి త్రైపాక్షిక ఒప్పందమే చేసుకొన్నా, అది సక్రమంగా అమలు కావడం లేదనే వార్తలు వినబడుతూంటాయి. ఉల్ఫా ఒప్పందం అలా కాక సక్రమంగా అమలు చేసి, పరేష్ వర్గాన్ని కూడా దారికి తేవడానికి కేంద్రం ప్రయత్నించాలి. అప్పుడే పూర్తి శాంతి చేకూరుతుంది. ఉల్ఫా చీలికవర్గం ఉనికిలో ఉన్నంతకాలం శాంతికి ముప్పు ఏదో ఒక రూపంలో పొంచి ఉంటుందని గ్రహించాలి.


---

# అమెరికాను వణికిస్తున్న జెఫ్రీఎప్‌స్టీన్!

**గన్ని మోహన్**

అమెరికా

అగ్రరాజ్యం అమెరికాను ఒక అజ్ఞాత వ్యక్తి వద్ద లభించిన రహస్యపత్రాలు కుదిపేస్తున్నాయి. ఒకప్పుడు సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, చట్టసభల్లో అత్యున్నత స్థాయిలో ఉన్నవారితో స్నేహబంధం కొనసాగిస్తూ తన పరపతిని పెంచుకున్నాడన్న ఆరోపణలున్నాయి. మైనార్టీ తీరని బాలికలను ఈ సెలబ్రిటీలకు ఎరవేసి తన అవసరాలను తీర్చుకునేవాడన్న అభియోగాలు ఈ వ్యక్తిపై ఉన్నాయి. చివరకు జైలులోనే చనిపోయినప్పటికీ అతని పేరు ఇప్పుడు అమెరికాలో మారుమోగిపోతోంది. ఎవరావ్యక్తి? ఏమా కథ అంటే ఆతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న 1000పేజీల భాగోతం బయటకు రావడంతో ఈ అజ్ఞాత వ్యక్తి చరిత్ర మొత్తం వెలుగులోకి వచ్చింది. అతడే జెఫ్రీ ఎప్‌స్టీన్. స్వతహాగా సంపన్నుడయిన ఈ ఎప్‌స్టీన్ వ్యవహారం మొత్తం 2005నుంచి బయ టకు వచ్చింది. తన లైంగిక వాంఛలు తీర్చుకో డానికయితేనేమి సెలబ్రిటీలను ప్రసన్నం చేసు కోడానికి అయితేనేమి 15 ఏళ్లలోపు బాలికలను ఎరవేసేవాడని అతనిపై అభియోగాలు నమోదయ్యాయి. చివరకు ఒక బాలికచేసిన ఫిర్యాదు ఆధారంగా జైలుపాలయ్యాడు. 13 నెలలపాటు జైలులోగడిపిన ఎప్‌స్టీన్ ఖాతాలో అనేకమంది సెలబ్రిటీల పేర్లున్నాయి. ఏకంగా అమెరికా మాజీ అధ్యక్షులు బిల్‌క్లింటన్, డొనాల్డ్‌ట్రంప్‌ల పేర్లుకూడా బయటకు వచ్చాయంటే ఎప్‌స్టీన్ ఏస్థాయిలో పైరవీలు చేశాడన్నది తెలుస్తోంది. కార్పొరేట్లు, దిగ్గజ బలియనీర్ టైకూన్‌లతోపాటు ప్రముఖ పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ వంటి వారు కూడా ఉన్నారు. బ్రిటన్ యువరాజు దగ్గర్నుంచి అతని జాబితాలో వీరందరిపేర్లు ఉన్నాయి. దాదాపుగా 200 మంది ప్రముఖుల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయంటే ఎప్‌స్టీన్ చిత్తచాంచల్యం ఎలా ఉందో అందరికీ తెలిసింది. చివరకువ ప్‌స్టీన్‌పై 2019లో న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు సెక్స్‌ట్రాఫికింగ్ అభియోగాలు నమోదు చేసారు. ఒక్కసారిగా తనపై ఉన్న ఆరోపణలన్నీ రుజువవుతాయనుకున్నాడో ఏమోకానీ జెఫ్రీ ఎప్‌స్టీన్‌జైలులోనే తనువుచాలించాడు. అయితే అక్కడితో ఆగలేదు. మన్‌హట్టన్ అటార్నీ ఎప్‌స్టీన్ మాజీప్రేయసి ఘిస్లేన్ మ్యాక్స్‌వెల్‌ను విచారించి మొత్తం కూపీలాగారు. ఎప్‌స్టీన్‌వద్దకు పిన్నవయసు బాలికలను రప్పించడంలో ఆమె కీలకంగా పనిచేసిందని అభియోగాలు రుజువు కావడంతో ఆమెకు 20 ఏళ్లజైలు పడింది. విచారణలో మ్యాక్స్‌వెల్ కూడా ఎప్‌స్టీన్ ఎక్కువగా తన ఫ్లోరిడా, న్యూయార్క్, యుఎస్ వర్జిన్ ఐల్యాండ్స్, న్యూమెక్సికో నివాసాల్లోనే మైనర్ బాలికలపై లైంగిక హింసకు పాల్పడేవాడని తేలింది.



జెఫ్రీఎప్‌స్టీన్

ఎప్‌స్టీన్ అక్కడితో ఆగకుండా తన హైప్రొఫైల్ మిత్రులందరితోను లైంగిక చర్యలకు సహకరించాలని ఒత్తిడి తెచ్చేవాడని ప్రాసిక్యూషన్‌లో నిందితులు అంగీకరించారు. బ్రిటన్ ప్రిన్స్ ఆండ్రూ, మాజీ మెక్సికో గవర్నర్ బిల్ రిచర్డ్‌సన్, మాజీ యుఎస్ సెనేటర్ జార్జిమిచెల్, బలియనీర్ గ్లెన్‌డ్యూబిన్ ఇలా చెప్పుకుంటూపోతుంటే లెక్కలేనన్ని పేర్లు బయటకు వచ్చాయి. మొత్తం వెయ్యి పేజీల్లో కేవలం 40 పత్రాలు మాత్రమే బయటకు వచ్చాయి. మరో 250 పత్రాలుకూడా వెలుగులోకి వస్తాయని తెలుస్తోంది. మొత్తంగా చూస్తే ఇప్పుడు అమెరికా సెలబ్రిటీలకు ఎప్‌స్టీన్ కంటిలో నలుసుగా మారాడని చెప్పాలి. ఏ నిమిషంలో ఏపత్రం విడుదలవుతుందో? ఎవరెవరి పేర్లు బయటకు వస్తాయోనన్న ఆదుర్దా, ఆందోళన పెరిగిపోయింది. స్వతహాగా మిలియనీర్ అయిన జెఫ్రీ సెలబ్రిటీలతో పరిచయాలు పెంచుకునేందుకు ఇలా పిన్న వయ సు బాలికలను ఎరవేసేవాడన్నది అమెరికాలో బహిరంగ రహస్యమే. తన వ్యాపార అవసరాల కోసం అయితేనేమి, వాణిజ్యపరంగా తన చిక్కులు పరిష్కరించుకోడానికి అయితేనేమీ ఈ దారిని ఎంచుకున్న ఎప్‌స్టీన్ చివరకు జైలులోనే తనువు చాలించాడు. చనిపోయాడని అక్కడితో ఆగని అమెరికా ప్రాసిక్యూటర్లు అతడి ప్రేయసిలను అదుపులోకి తీసుకుని విచారించడంతో మొత్తం భాగోతం బయటపడింది. ఎవరెవరికి ఎప్పుడు ఎక్కడ ఎలా పరిచయంచేసిందీ కూడా వారంతా పూస గుచ్చినట్లు వివరించారు. మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో ఎప్‌స్టీన్ నివాసంలోను, ట్రంప్‌తో హెలికాప్టర్ పయనంలోను తనను తాకరానిచోట తాకినట్లు బాధితురాళ్లు వెల్లడించారు. ఇక ఎప్‌స్టీన్ అయితే మ్యాక్స్‌వెల్ ద్వారా తనవద్దకు వచ్చిన పిన్నవయసు బాలికలను తన నివాసాల్లోనే అత్యంత హేయకరంగా లైంగిక హింసకుపాల్పడేవాడని విచారణలో వెల్లడించడంతో ఎప్‌స్టీన్ గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి బాహ్య ప్రపంచానికి మరింత పెరిగింది. చనిపోయినా కూడా ఇప్పుడు ఎప్‌స్టీన్ రహస్యపత్రాలు అమెరికా అగ్రనేతలను వెంటాడుతున్నాయి. ప్రధానంగా ఎన్నికల బరిలోకి దిగుతున్న మాజీఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పుడు ప్రధాన అడ్డంకిగా మారింది. ఇప్పటికే ట్రంప్‌పై ఎన్నికల్లో పోటీచేయకుండా వేటుపడింది. సుప్రీంలో విచారణ జరుగుతున్న ఈపెండింగ్ అప్పీలు తీర్పు వెలువడే లోపే ఇప్పుడు ఎప్‌స్టీన్ రూపంలో మరోముప్పు ట్రంప్‌ను వెంటాడుతోంది. రాజకీయ నేతల్లో ఇద్దరు మాత్రమే కాకుండా మరికొందరి పేర్లు కూడా ఉన్నాయి. అయితే వీటన్నింటినీ బ్లాక్ చేసామని, ముందు లైంగికంగా వేధింపులకు గురయిన బాధితులను గుర్తించాల్సి ఉన్నందున ఆపేర్లు బయటికి వెల్లడించడానికి వీల్లేదని జడ్జి ప్రకటించారు. మిగిలిన పత్రాలు అలాగే మిగిలి ఉన్న సెలబ్రిటీల పేర్లను ఎప్పుడు విడుదలచేయాలన్న దానికి న్యాయమూర్తిప్రత్యేక టార్గెట్ అంటూ ఏది విధించలేదు. కానీ రానున్న కొద్దిరోజుల్లోనే ఈ రహస్యపత్రాలు మరికొన్ని విడుదలవుతాయన్న వార్తలు ఇప్పుడు అమెరికాలో హోరెత్తిపోతున్నాయి. ఇదేవిధంగా పలువురు కార్పొరేట్లు పేర్లుకూడా ఎప్‌స్టీన్ జాబితాలోఉన్నాయని తెలియడంతోనే ఇప్పుడు ఎప్‌స్టీన్ రహస్య పత్రాలు అమెరికాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

---

# నాణ్యతా ప్రమాణాలు లేని మందుల తయారీని అరికట్టలేమా?

**బి.లలితానంద ప్రసాద్**

మనిషికి మందులు ప్రాణావసరం. తయారీ దారులకు ఇవి కామధేనువులు. వాటి పాలిట కల్పతరువులు. వైద్యులు రోగులపాలిటి దైవస్వరూపాలు. ప్రజాస్వామ్య పాలనలో ప్రభుత్వాలు నియంత్రణలోని ప్రమాణాలు అన్నింటినీ నిర్దిష్టంగా, నెలకొల్పి పాటించాలి. అవి అన్ని విధాల సక్రమంగా అమలు పరిచినప్పుడే అక్కడి ప్రజలను రుగ్మతల పాలవకుండా కాపాడి ఆరోగ్యపరిరక్షణ ఇవ్వగలిగేది. ఈ పరస్పర అనుసంధాన ఆధారాలలో ఎక్కడ ఏ లింకు ఏ రూపంలో తెగినా అది మొత్తంవ్యవస్థనే కుప్పకూలుస్తుంది. తత్ఫలితంగా మహాభాగ్యం కావాల్సిన ఆరోగ్యమే మహాదౌర్భాగ్యంగా పరిణమిస్తుంది. ఈ దుష్ప్రభావం యావత్తు సమాజం మీద, వారి జీవన ప్రమాణాల మీద, ఉత్పాదకత మీద ప్రసరిస్తుంది. అంతిమంగా మొత్తం వ్యవస్థనే రుగ్మతలపాలుగావిస్తుంది. ఏ చికిత్సకు లొంగకుండా ముదిరిపోతుంది. ఇందుకు ప్రబల నిదర్శనం మనదేశంలో కొన్ని డ్రగ్స్‌సంబంధించిన వివరాలు ఎంతటి భయానకమో తెలుపుతున్నాయి. ఇండియా, ఖతార్, యూకేలకు చెందిన నూతన అధ్యయన బృందం ఇటీవల వారిపత్రాన్ని జర్నల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ ప్రాక్టీస్ 2023లో ప్రచురించారు. దీనిలోవారు మనదేశంలో అపరిమితంగా అనుమతులు లేని లేక నిషేధింపబడిన 'స్థిరమోతాదు మిశ్రమ్ణ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్' లేకఎఫ్‌డిసి) యాంటీ యబోటిక్స్ అమ్మకాలు జరగడం పట్ల ఆందోళన వెలిబుచ్చారు. వీరు ఆధారంగా తీసుకున్న ఫార్మాఎఫ్‌డిసి డేటా ప్రకారం 2020లో60.5శాతం ఎఫ్‌డిసి యాంటీ బయోటిక్స్(239 ఫార్ములేషన్) అనుమతులు లేనివి. మరో ప్రకారం 2020లో 60.5శాతం ఎఫ్‌డిసి యాంటీబయోటిక్స్ (239 ఫార్ములేషన్)అనుమతులు లేనివి. మరో 9.9శాతం (39 ఫార్ములేషన్) నిషేధింపబడినప్పటికి అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ విధంగా అనుమతులు లేని నిషేధింపబడిన వాటిలో అనేకం ప్రమాదకరమైన యాంటీ బయాటిక్స్ అధిక మోతాదులో యాంటీ బ్యాక్టీరియల్ మైక్రోబయోలన్ నిరోధకాలు(ఏఎంఆర్) ఉన్నాయి. ఈ ఎఫ్టీసీ అనేది ఒకటికి మించిన 'స్థిర మోతాదు మిశ్రమ్ణ వీటిని కొన్నిరకాల రుగ్మతల నివారణకు వైద్యంలో భాగంగా వినియోగిస్తుంటారు. ఈ మిశ్రమం ద్వారా రోగికి సత్ఫలితాలు వస్తాయని, దీని ప్రత్యేకత ఏకకాలంలో విభిన్న మందులకు బదులు అవన్నీ కలిపి ఉన్న ఒకే ఒకటి సరిపోతుందని, ఇదిఎయిడ్స్ లాంటి వ్యాధులు వైద్యంలో మంచి ఫలితాలు వచ్చినట్లు గత అనుభవాలు నిరూపిస్తున్నాయి. ఇది తీసుకోవడం ద్వారా తేలికగా మెరుగైన వైద్యం అందుతుంది. రోగాలకు అయితే దీనికి సంబంధించిన ఇతర పరిమితులు పరిగణిస్తే ఇది అంత సులువైనది ఏమీకాదు. అన్నిడ్రగ్స్ ఇతర వాటితో కలిపినప్పుడు సైడ్స్‌ఎఫెక్ట్స్‌పాటు అందులో ముఖ్య డ్రగ్స్‌ప్రభావాన్ని ఇతర వాటి కారణంగా వాటివాటి ప్రభావాలు దీనిపై పడతాయి. ప్రమాదకర ఫలితాలకు దారితీయొచ్చు. ఈ కారణంగా ఎఫ్‌డిసిలు శాస్త్రీయ నిర్ణీత అనుమతుల ప్రక్రియలో విశ్లేషణ సంక్లిష్టం అవుతుంది. ఫార్మా పరిశ్రమకు ప్రియమైనది ఈఎఫ్‌డిసి మనదేశంలో ఇందుకు కారణం. ఇక్కడగల బహుళ చట్టాల నుండి తేలిగ్గా తప్పించుకోవచ్చని. ప్రజారోగ్యం గురించి పట్టించుకోని పెడధోరణి వలన. ఈ ధరలో 'డిపిసిఓ మందుల ధరల నిర్దేశిక చట్రం దీని ద్వారానే మనదేశంలో మందుల ధరలు ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఆయా డ్రగ్స్ విడివిడిగా అయితే ఈ డిపిసిఓ 'స్థిరడోస్ కాంబినేషన్ ఆనవాయితీగా దీని పరిధిలో లేదు. దీనితో ఫార్మారంగానికి ప్రభుత్వం నిర్దేశకాలు, నిర్ణయాలు తప్పించుకోవడానికి ఇదో రహదారి అయింది. అతి సులభంగా తప్పించుకునే మార్గం అయింది. ఈ అందివచ్చిన అవకాశాన్ని అద్భుతంగా మార్కెట్ అవకాశంగా మలుచుకుని ప్రజా ఆరోగ్య రక్షణ ప్రయోజనాలను గాలికి వదిలి మరి ఫార్మారంగం మార్కెట్ని ఎఫ్‌డిసిలతో నింపింది. వాటికి వైద్యపరంగా హేతుబద్ధత ఏమాత్రం లేనప్పటికీ ఉదాహరణకి యాంటీ ఇన్ఫ్లమేటరీలలో విటమిన్స్‌కలపడం, యాంటీ హిస్టామైన్లో యాంటీ డయోరియల్ ఏజెంట్స్ కలపడం, పెన్సిలిన్లో సల్ఫోనామైన్స్ కలపడం, విటమిన్లోఎనాలజిసిక్స్ చేర్చడం లాంటివి అనేకం. ఇలాంటివి మరి ఏ ఇతర దేశం



లోనూ లేకుండటం మన ఫార్మారంగ ప్రత్యేకత. మరీమిక్కిలి పీడిత రోగుల పాలిటిశాపం. దీనివలన ఈ రంగానికిరెండు ప్రయోజనాలు ఉన్నాయి. మొదటిది వీటికి సంబంధించిన ఇండియాన్ ఫార్మాకోఫీయా ప్రకారం వీటికి ప్రమాణాలు లేవు. తయారీలోనూ నాణ్యత ప్రమాణాలు పాటించనవసరం లేదు. ఎప్పుడైతే ప్రమాణాల నిర్దేశిత మార్గదర్శకం చట్టం ప్రకారం లేదో ఇక అవి వాటి పరిధిలోకి రానేరావు. నాణ్యత ప్రమాణమే లేనప్పుడు దాని పరిధిలోకి రావటం ఉండదు. దానితో ఏంజరిగినా ఎంత జరిగినా విచారణకు ఆస్కారం ఉండదు. డ్రగ్స్‌అండ్ కాస్మెటిక్స్‌యాక్ట్ 1940 ఉన్నప్పటికీ. మహా అయితే మార్కెట్లో శాంపిల్స్‌తీస్తే వాటిని నాణ్యత పరీక్షలకొరకు తిరిగి తయారీ దారులకు పరీక్ష నిమిత్తం పంపుతారు. ఏటా వారి ఉత్పత్తులకు వాళ్లేతయారీ, పంపిణీ, శాంపిల్స్‌టెస్టింగ్‌లు, ప్రమాణాలు అన్నింటికి వారే సర్వాధికారులు. ఈ ఎఫ్‌డిసిల వలన మరో ఉపయోగం ధరల రూపంలో ఉంటుంది. అవి వారి ఇష్టానుసారం నిర్ణయించుకోవచ్చు. మచ్చుకి ఒక 30 ఫార్మా కంపెనీలలో ఒకే ఎఫ్‌డిసి ఏసిత్రోమైసిన్ తయారీ దారులు ఉంటే వారంతా పరస్పర పోటీపడతారు. పరస్పర పోటీలో ఒకరికి మించి ఒకరు ధరలుతగ్గించవచ్చు. తద్వారామార్కెట్లో అధికవాటా కొరకు ప్రయత్నిస్తారు. వారి పోటీ కొనుగోలుదారుకు ప్రయోజనకరం అవుతుంది. అదే జిరతోమైసిన్ని మరో డ్రగ్స్ కలిపితే సుఫిక్సిమ్ తోటి ఎఫ్‌డిసి చేస్తే దీనికి వారు ప్రత్యేక, విశిష్టమైన డ్రగ్గా, ఇది ప్రత్యేక అవసరాలు తీర్చుతుంది. అనేసాకుతో అదనంగా ఛార్జ్ చేయొచ్చు. వీరిని మరొకరు అనుసరించవచ్చు. అప్పుడు వారు మరో కొత్త మిశ్రమాలను అన్వేషిస్తారు. అంతిమంగా అందరూ కలిసి అనారోగ్య పీడితులను అదనంగా వైద్యపీడితులుగానుమార్చి పీక్కుతింటారు. విస్తృత ప్రజాఆరోగ్య పరిరక్షణకుఉద్దేశించిన ఆయా నియంత్రణలు, చట్టాలు వాటి పరిధినుండి సులభంగా తప్పించుకునే వీటిని ఏమీ చేయలేనప్పుడు వీటి ఆస్తిత్వానికి అర్థం ఏమిటి? యావత్తు ప్రజల ఆరోగ్యాన్ని, ఆర్థికాన్ని వారి దయాదాక్షిణ్యాలకు వదిలేయడమేనా? ఈ నకిలీ లేక కుహనా మందులకు సామాన్యులు అంతా ఎల్లకాలం అనంత మూల్యం చెల్లించవలసిందేనా? ఘనత వహించిన కొందరు డాక్టర్లు ప్రమేయం లేకుండానే ఇలాంటివన్నీ జరుగుతున్నాయి. వారు ఏ కారణంగా నైతేనేమి ప్రిస్క్రిప్షన్ రాస్తేనేగా, అందుకు సంసిద్ధం అయితేనేగా అమ్మకం దారులు అమ్మేది తయారీదారులు తయారు చేసేది. అయితే డాక్టర్లు అందరికీ నిజానికి వీటి వెనుక ఉన్న చిదంబర రహస్యం తెలియకపోవచ్చు. డ్రగ్స్‌మార్కెట్లోకి వచ్చిందంటే అవి అన్ని రకాల నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ నియంత్రణల మేరకేనని, వాటి అనంతరమేనని వారినిభావిస్తూ ఉండొచ్చు. అందువల్ల కేవలం డాక్టర్లని ఇందులో తప్పు పట్టరాదు. అయితే ఎవరి నిజాయితీకైనా వారిఅంతరాత్మే అసలుసాక్షి. ఈభాగోతం అంతా ప్రభుత్వందృష్టిలో లేకపోలేదు. దీనిపై 1978 లోనే మొదటిప్రభుత్వ అధ్యయన కమిటీ అధ్యయంచేసింది. ఈసమస్య ఉన్నట్లు అంగీకరించింది. వలస కాలపు చట్టమైన డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్‌యాక్ట్ 1940 ప్రకారంకేంద్ర ప్రభుత్వానికి డ్రగ్స్‌భద్రత, నాణ్యతకు సంబంధించి ఇండియాలో అమ్మకాలపై ఎలాంటి నియంత్రణలోలేదు. దీనిఅర్థం స్టేట్ డ్రగ్ కంట్రోలర్స్ అధీనంలో ఆయారాష్ట్రాల్లో డ్రగ్స్ తయారీ లైసెన్స్, నాణ్యతప్రమాణాలు వగైరాలు ఉండేవని. ఈకారణంగా కేంద్ర ప్రభుత్వం చేయాల్సింది అనుకున్నా అమ్మకాల నిషేధంలో చేయగలిగింది ఏమీలేదు. అయితే 1982లో మన పార్లమెంటు చట్టంచేసింది. దీనిలో కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు సంక్రమించాయి. అవి రోగనివారణలో న్యాయబద్ధంగా లేకుంటే వాటి తయారీని బహిష్కరించాలనేది. అనంతరం 1988లో కేంద్రప్రభుత్వం తన రూల్స్ని సవరించింది. నూతన డ్రగ్స్‌తయారీలో కావలసిన, ఉండాల్సిన అవసరం షరతులు విధించింది. దీని పరిధిలోకి ఎఫ్‌డిసిలను తెచ్చింది. భద్రతకు సంబంధించిన ఆధారాలు, డ్రగ్స్‌లోని మూలకాల పనితీరులాంటి వివరాలన్న 'డ్రగ్స్‌కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియ్యా కి సమర్పించాలి. ఆయనే 'సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ అధిపతి. దీని ప్రకారం స్టేట్‌డ్రగ్ కంట్రోలర్స్‌కొత్త డ్రగ్స్‌తయారీ లైసెన్సు ఇవ్వరాదు. అవి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా వారి భద్రత, ఎఫికేసి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ఇండియా ప్రమాణాల అనుమతి లేకుండా ఈ అంశాల పట్ల చట్టం ఇంతస్పష్టంగా ఉన్నప్పటికీ డ్రగ్స్ కంట్రోలర్స్ వీటిని అత్యంత సులువుగా విస్మరించటం, తయారీ లైసెన్సులు డ్రగ్‌కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా అనుమతి పొందని వాటికి సాంకేతికంగా విచారించవచ్చు.

07-01Pg5:Layout 1 1/1/02 6:00 AM Page 1



# 17 బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బిఐ




**న్యూఢిల్లీ, జనవరి6:** 2023లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకంగా 17 బ్యాంకుల లైసెన్స్ క్యాన్సిల్ చేసింది. గతం 9 సంవత్సరాల కాలంలో ఒకే ఏడాది ఇన్ని బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడం ఇదే మొదటిసారి. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు..బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ కింద రూల్స్ అతిక్రమించిన బ్యాంకుల లైసెన్సలను ఆర్‌బీఐ క్యాన్సిల్ చేసింది. ఇందులో లక్నో అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్, శంకర్రావు పూజారి నూతన నగరి సహకారి బ్యాంక్ లిమిటెడ్, శ్రీ శారదా మహిళాకో-ఆపరేటివ్ బ్యాంక్, హరిహరేశ్వర్ సహకార బ్యాంక్ మొదలైనవి ఉన్నాయి.ఆర్‌బీఐ లైసెన్స్ క్యాన్సిల్ చేసిన 17 బ్యాంకులలో 6 అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకులే ఉండటం గమనార్హం. ఈ బ్యాంకుల గ్రామీణ బ్యాంకుల కంటే మెరుగ్గా ఉన్నప్పటికీ, పని తీరు విషయంలో అంత ఆశాజనకంగా లేకపోవడం వల్ల ఆర్‌బీఐ లైసెన్స్ రద్దు చేసింది.2022లో 12 సహ కార బ్యాంకులు లైసెన్స్ క్యాన్సిల్ చేసిన ఆర్‌బిఐ, 2023లో 17 బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసింది. 2014 తర్వాత మొత్తం సహకార బ్యాంకులు కనుమరుగైనట్లు సమాచారం. ఇందులో అర్బన్,రూరల్ బ్యాంకులు రెండూ ఉన్నాయి. దీన్ని బట్టి చూస్తే బ్యాంకుల పనితీరు సరిగత్గా లేకపోతే ఆ బ్యాంకుల కాలంలో కలిసి పోతాయని తెలుస్తోంది. ఆర్‌బీఐ బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడంతో పాటు గత ఏడాది లెక్కకు మించిన బ్యాంకులకు భారీ జరిమానాలు కూడా విధించింది. ఇందులో కేవలం ప్రైవేటు బ్యాంకులు మాత్రమే కాకుండా, ప్రభుత్వబ్యాంకులు ఉన్నాయి.ఇవన్నీ చూస్తుంటే నియమాలు అతిక్రమించిన ఏ బ్యాంకుకైనా పనిష్మెంట్ తప్పదని స్పష్టంగా తెలుస్తోంది. ప్రజలు తమ వద్ద ఉన్న డబ్బు చిన్న బ్యాంకుల్లో కాకుండా పెద్ద బ్యాంకుల్లో దాచుకుంటే ఎటువంటి సమస్య ఉండదు. చిన్న బ్యాంకుల్లో ఎక్కువ మొత్తం దాచుకుంటే, అలాంటి బ్యాంకుల పనితీరు సరిగ్గా లేనప్పుడు ఆర్‌బీఐ లైసెన్స్ క్యాన్సిల్ చేస్తే.. ఆ భారం సదరు వినియోగదారుడు కూడా భరించాల్సి ఉంటుంది.



## కొద్దిగంటల్లో ఎన్నికలు..
# పోలింగ్ కేంద్రాలు, స్కూళ్లకు నిప్పు

**ఢాకా, జనవరి 6:** పోలింగ్ సమయం దగ్గర పడుతున్న తరుణంలో బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఐదు ప్రాథమిక పాఠశాలలు, పలు పోలింగ్ కేంద్రాలకు నిప్పంటించారు. ఆదివారం జనవరి 7 దేశవ్యాప్తంగా జరగనున్న ఎన్నికలకు అంతరాయం కలిగించే లక్ష్యంతోనే ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా శివారులోఉన్న గాజీపుర్‌లో చోటు చేసుకున్న ఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 'మేం పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టం చేశాం. ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉన్నాం' అని తెలిపారు. శుక్రవారం కొందరు దుండగులు రైలుకు నిప్పు పెట్టిన ఘటన వెలుగులోకివచ్చింది. దానివల్ల నలుగురు ప్రాణాలు కోల్పోయారు. గత డిసెంబరులోనూ బంగ్లాదేశ్‌లో రైలుకు దుండగులు నిప్పు పెట్టిన విషయం విదితమే. ఆపద్ధర్మ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాలని 'బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ' (బిఎన్‌పి) డిమాండ్ చేయగా షేక్ హసీనా ప్రభుత్వం దాన్ని తిరస్కరించింది. దీంతో పార్లమెంట్ ఎన్నికలను బిఎన్‌పి బహిష్కరించింది. ఈక్రమంలో ప్రస్తుత ప్రధాని షేక్‌హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ వరుసగా నాలుగోసారి విజయం సాధించడం లాంఛనమేననిసర్వేలు చెబుతున్నాయి.



# జమిలి ఎన్నికలపై సూచనలివ్వండి
## కోవింద్ కమిటీ ఆహ్వానం

**న్యూఢిల్లీ, జనవరి 6:** 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'పై అధ్యయనానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్రం కమిటీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఈ కమిటీ చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే ప్రజల నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానించింది. దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేలా ప్రస్తుతం ఉన్న చట్టపరమైన అడ్మినిస్ట్రేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లో తగిన మార్పులను సూచించాలని కోవింద్ కమిటీ తాజాగా ఓ ప్రకటనలో కోరింది. జనవరి 15లోగా ప్రజలు తమ సలహాలు ఇవ్వొచ్చని వెల్లడించింది. ఈ సూచనలను కమిటీ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయాలని తెలిపింది. ఒకే దేశం- ఒకే ఎన్నిక కోసం గతేడాది సెప్టెంబరులో ఈ కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండుసార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది.

# షెల్టర్ హోం నుంచి 26 మంది బాలికల అదృశ్యం!



**భోపాల్, జనవరి 6:** మధ్యప్రదేశ్‌లో షాకింగ్‌ఘటనచోటుచేసుకుంది. భోపాల్‌లో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న షెల్టర్ హోమ్ నుంచి 26 మంది బాలికలు అదృశ్యమయ్యారు. భోపాల్ శివారు ప్రాంతంలో అంచల్ బాలికల హాస్టల్ నిర్వహిస్తున్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) చైర్మన్ ప్రియాంక్ కనుంగో.. ఈ చిల్డ్రన్స్ హోమ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అయితే రిజిస్టర్‌ను తనిఖీ చేయగా.. అందులో 68 మంది బాలికల ఎంట్రీలు ఉండగా.. 26 మంది గల్లంతయినట్లు గుర్తించారు. అదృశ్యమైన వారిలో గుజరాత్, జార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని సెహోర్, రైసెస్, చింద్వారా, బాలాఘాట్ ప్రాంతాలకు చెందిన బాలికలు ఉన్నారు.
అదృశ్యమైన బాలికల గురించి షెల్టర్ హోమ్ డైరెక్టర్ అనిల్ మాథ్యూను ప్రశ్నించగా.. ఆయన పొంతనలేని సమాధానాలు చెప్పాడు. అనుమానం వచ్చిన అధికారి.. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో బాలికల హాస్టల్‌లో అనేక అవకతవకలు వెలుగులోకివచ్చాయి. అసలు షెల్టర్‌హోంను అక్రమంగా నిర్వహిస్తున్నట్లు తేలింది. వీధుల్లో ఒంటరిగా కనిపించిన పిల్లలను ఒకచోట చేర్చి, ఎలాంటి లైసెన్స్ లేకుండా ఓమిషనరీ (మతగురువు) ఈ షెల్టర్ హోమ్‌ను నడుపుతున్నట్లు కనుంగో ట్వీట్‌చేశారు. రక్షించిన పిల్లలకు రహస్యంగా క్రైస్తవ మతాన్ని ఆచరించేలా చేశారని ఆరోపించారు. ఈ హాస్టల్‌లో ఎక్కువమంది అమ్మాయిలు ఆరు నుంచి 18 యేళ్ల వారేనని.. వీరిలో అధికంగా హిందువులో ఉన్నట్లు తెలిపారు. కాగా ఈ విషయంగురించి తెలుసుకున్న గవర్నర్.. దీనిపై దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి నోటీసులు పంపినట్లు తెలిపారు. ఇక షెల్టర్ హోంలోని మిగతా పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పజెప్పారు.

# ఆ ఒక్కమాట అన్నందుకు గొంతులో పొడిచాడు!

**లక్నో, జనవరి 6:** ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ యువతి (25)ని కత్తితో మెడపై పొడిచాడు ఆమె బంధువు. ఇందుకు కారణం ఆయన ప్రపోజల్‌కు ఆమె అంగీకరించకపోవడమే. మరి ఇంతకీ ఆ కీచకుడి ప్రపోజల్ ఏమిటి? ఆమె ఏం అన్నది? అతను ఎందుకు పొడిచాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బందా జిల్లాలోని కొత్వాలీ పోలీసు స్టేషన్ పరిధిలోని డిఎం కాలనీలో యువతి తన మేనమామ ఇంట్లో ఉంటూ చదువుకుంటోంది. ఆమె మామ కుమారుడు ప్రకాశ్(26) కూడా ఆమెతో కలిసి ఒకే కాలేజీలో న్యాయ విద్య చదువుతున్నాడు. అయితే, శుక్రవారం సాయంత్రం పర్సనల్‌గా మాట్లాడాలంటూ ప్రకాశ్ ఆమెను బయటకు తీసుకెళ్లాడు. అప్పుడే తన మనసులోని మాటను బయటపెట్టాడు. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నట్లు ఆమెకు తన అభిప్రాయాన్ని చెప్పాడు. అయితే, సదరు యువతి అతనితో పెళ్లికి నిరాకరించింది. ఈ పెళ్లి తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పింది. అప్పటికే ప్లాన్ ప్రకారం తన వెంట తెచ్చుకున్న కత్తితో యువతి మెడపై బలంగా నరికాడు. గొంతులో పొడిచాడు. తర్వాత నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు.
ఈ ఘటనలో యువతి తీవ్రంగా గాయపడింది. తీవ్రరక్తపు మడుగులో కొట్టుమిట్లాడుతున్న యువతిని స్థానికులు గుర్తించి, ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే యువతి పరిస్థితి విషమంగా ఉందని వారు వెల్లడించారు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ప్రకాశ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు బందా ఎస్పీ లక్ష్మినివాస్ మిశ్రాతెలిపారు. వివాహ ప్రతిపాదనను తిరస్కరించినందుకే యువతిపై ప్రకాశ్ దాడి చేసినట్లు ప్రాథమిక తేలిందని ఆయన అన్నారు. అయితే నిందితుడు దొరికితే మరింత సమాచారం బయటకొచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు.




## గగనతలంలో ఊడిన డోర్..
# విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**పోర్ట్‌లాండ్, జనవరి 6:** గగనతలంలో ఓ విమానానికి అత్యవసర పరిస్థితి ఏర్పడింది. టేకాఫ్ అయిన వెంటనే బోయింగ్ విమానం డోర్ ఊడింది.దాంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటనతో సిబ్బంది ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. అలస్కా ఎయిర్‌లైన్స్‌కుచెందిన విమానం అమెరికాలోని పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియోకు బయలుదేరిన సమయంలో 16వేల అడుగుల ఎత్తులో ఈ ప్రమాదం జరిగింది. 'ఎస్1282 విమానం పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియో బయలుదేరిన కొద్దిసేపటికే సమస్య తలెత్తింది. దాంతో విమానాన్ని వెనక్కి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశాం. ఆ సమయంలో విమానంలో 171 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ఈ ఘటనకుగల కారణాలపై దర్యాప్తు చేస్తున్నాం'అని అలస్కా ఎయిర్‌లైన్స్ ఎక్స్‌లో పోస్టుపెట్టింది. దీనిపై యుఎస్ నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్‌కూడా దర్యాప్తు ప్రారంభించింది. ఈ ఘటనకు సంబంధిం చిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఊడిన డోర్ పక్కనే ప్రయాణికుల సీట్లు ఉన్నాయి. కొందరి ఫోన్లు బయటకు ఎగిరి పడ్డాయి.




# రాహుల్ యాత్ర లోగో, స్లోగన్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ,జనవరి 6:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తరహాలో మరో యాత్ర చేపడతారని కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే శనివారం రాహుల్ గాంధీ చేపట్టే యాత్ర 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా నామకరణం చేస్తూ కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు.భారత్ జోడో యాత్ర లోగో, స్లోగన్‌ను ఖర్గే ఆవిష్కరించారు.ఈ యాత్రకు 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా నామకరణం చేసి.. 'న్యాయం అందేవరకు' అనే స్లోగన్ పెట్టినట్లు తెలిపారు. ఇక.. ఈ జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ చేపట్టే భారత్ జోడో న్యాయ యాత్ర' మణిపూర్‌లోని ఇంఫాల్ నుంచి మహారాష్ట్రలోని ముంబై వరకు బస్సు యాత్ర కొనసాగనుంది.

## ఐలాండ్‌కు వెళ్లొచ్చిన రెండేళ్ల తర్వాత
# టాప్ మోడల్ ఆత్మహత్య!



**వాషింగ్టన్, జనవరి 6:** మరోసారి తెరపైకి వచ్చిన అమెరికా హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణంలో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రముఖ ఫైనాన్షియల్ జెఫ్రీ ఎప్‌స్టీన్ విమానంలో అతడి పామ్ బీచ్ బంగ్లాకు వెళ్లిన టాప్ మోడల్, రెండేళ్ల తర్వాత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసుకు సంబంధించిన రహస్య పత్రాల ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రష్యాకు చెందిన రుస్లానా కొర్షునోవా 2008లో న్యూయార్క్‌లోని విలాసవంతమైన భవనం తొమ్మిదో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. దానికి ముందు సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఆమె ఎప్‌స్టీన్‌కు చెందిన 'లోలితా ఎక్స్‌ప్రెస్' విమానంలో అతడితో పాటు ప్రయాణించింది.
వర్జిన్ ఐలాండ్స్‌లోని ప్రైవేట్ ఐలాండ్‌కు వెళ్లింది. పేద, మధ్య తరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశగా చూపించి, ఆ ఐలాండ్‌కు పిలిపించి ఎప్‌స్టీన్ అఘాయిత్యాలకు పాల్పడేవాడు. ఫ్లైట్ లాగ్‌బుక్ వివరాల ప్రకారం, కొర్షునోవా పలు ప్రముఖ బ్రాండ్‌లకు మోడల్‌గా వ్యవహరించారు. విమానంలో వెళ్లిన సమయంలో ఆమె వయస్సు 18 సంవత్సరాలే. ఎప్‌స్టీన్ అరెస్టు కావడానికి కొన్ని వారాల ముందు వారిద్దరు కలిసి ప్రయాణించారు. అయితే అక్కడికి వెళ్లిన తర్వాత ఏం జరిగిందనేది మాత్రం తెలియరాలేదు. అప్పట్లో రుస్లానా అందానికి ఎంతోమంది ఫిదా అయ్యేవారు. ఆమె మోడలింగ్ రంగాన్ని ఏలుతుందని అంతా భావించారు.
కానీ 20 యేళ్ల వయసులో ఆమె అనూహ్య మరణం అందరిని షాక్‌కు గురిచేసింది. చనిపోవడానికి కొద్ది రోజుల ముందు నుంచి భారీగా బరువు తగ్గిందని ఆమె మాజీ ప్రేమికుడు వెల్లడించాడు. ఆమె లవ్‌లైఫ్‌లో సమస్యలు ఉన్నాయని, కుటుంబాన్ని మిస్ అవుతున్నానని వాపోయేదని మృతి తర్వాత పలు కథనాలు వెలువడ్డాయి.

# మళ్లీ ఆగిన ట్రూడో విమానం



**ఒట్టావో, జనవరి 6:** కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోను తన అధికారిక విమానం మరోసారి ఇబ్బందిపెట్టింది. జమైకా పర్యటనలో ఉండగా దీనిలో సాంకేతిక సమస్య ఎదురైంది. దీంతో ప్రధాని స్వదేశానికి తిరిగొచ్చేందుకు వీలుగా మరో విమానాన్ని పంపించినట్లు కెనడా తాజాగా వెల్లడించింది. ప్రధాని ట్రూడో ఇటీవల కుటుంబంతో కలిసి వెకేషన్ నిమిత్తం జమైకాకు వెళ్లారు. జనవరి 2వ తేదీన ఆయన అధికారిక విమానంలో సాధారణ తనిఖీలు చేస్తుండగా సాంకేతిక లోపాన్ని గుర్తించారు. ఈ సమస్యతో విమానం పనిచేయదని గుర్తించిన భద్రతా సిబ్బంది, స్వదేశంలోని ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఆ మరుసటిరోజు మరో విమానంలో సాంకేతిక నిర్వహణ బృందాన్ని జమైకాకు పంపించినట్లు కెనడా డిపార్ట్‌మెంట్ ఆఫ్ నేషనల్ డిఫెన్స్ అధికార ప్రతినిధి వెల్లడించారు.
వారు మరమ్మతులు చేసిన అనం తరం జనవరి 4న ట్రూడో తన అధికారిక విమా నంలో కెనడాకు చేరుకున్నట్లు ఆ ప్రతినిధి తెలి పారు. ప్రధాని ప్రయాణించిన రాయల్ కెనడియన్ ఎయిర్‌ఫోర్స్ సిసి-144 ఛాలెంజర్స్ విమానాన్ని 2020లో కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇలా సాంకేతిక సమస్య ఎదురవడం నాలుగు నెలల్లో ఇది రెండోసారి. గతేడాది సెప్టెంబర్ జీ20 సదస్సు నిమిత్తం భారత్‌కు వచ్చిన సమయంలోనూ ఆయన విమానం నిలిచిపోయిన విషయం విదితమే. దీంతో సదస్సు ముగిసినా ఆయన ఢిల్లీలోనే ఉండాల్సి వచ్చింది. చివరకు రెండు రోజుల తర్వాత ఆయన కెనడాకు తిరుగుపయనమయ్యారు. అయితే కెనడా అధికారిక విమానాలు ఆ దేశ ప్రధానిని ఇబ్బంది పెట్టడం ఇదే తొలిసారి కాదు. 2016లో బెల్జియం బయల్దేరిన విమానం సాంకేతిక సమస్యతో తిరిగి కెనడాకే రావాల్సి వచ్చింది. 2019 అక్టోబరులో గోడను పొరపాటున ఢీకొట్టడంతో విమానం ముక్కుభాగం దెబ్బతిన్నది.



# విమాన ప్రమాదంలో ఇద్దరు కుమార్తెలు సహా హాలీవుడ్ నటుడి మృతి

**లాస్‌ఏంజిల్స్, జనవరి 6:** విమాన ప్రమాదంలో హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలివర్ దుర్మరణం పాలయ్యారు. ఆయనతో పాటు ఇద్దరు కుమార్తెలు ప్రాణాలు కోల్పోయారు. వారు ప్రయాణిస్తోన్న చిన్నపాటి విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కరేబియన్ సముద్రంలో కూలిపోయింది. తీర రక్షణ దళం ఘటనా స్థలం నుంచి వీరి ముగ్గురితో పాటు పైలట్ మృతదేహాన్ని వెలికితీసింది. జర్మనీలో జన్మించిన క్రిస్టియన్ ఒలివర్ వయసు 51 సంవత్సరాలు.
ఇద్దరు కుమార్తెలు అన్నిక్ (12) మదితా (10)తో కలిసి ఆయన ప్రైవేట్ విమానంలో బెక్వియా నుంచి సెయింట్ లూసియాకు వెళుతోన్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒలివర్ హాలీవుడ్‌తో పాటు జర్మనీలో పలు టివి సిరీస్‌ల్లో నటించారు. కోబ్రా 11 సిరీస్‌తో మంచి పేరు సొంతం చేసుకున్నారు. ది గడ్ జర్మన్, స్పీడ్ రేసర్ సహా మొత్తం 60 సినిమాల్లో ప్రేక్షకులను అలరించారు.

## స్వాతి మలివాల్ రాజీనామాకు
# ఢిల్లీ సిఎం ఆమోదం



**న్యూఢిల్లీ, జనవరి 6:** డిసిడబ్ల్యూ చీఫ్ స్వాతి మలివాల్ రాజీనామాను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం ఆమోదించారు. దానిని వెంటనే లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదానికి ఆయన పంపారు. ఢిల్లీ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా మలివాల్ ఉన్నారు. రాజ్యసభకు తన నామినేషన్ పత్రాన్ని సోమవారం ఆమె సమర్పించనున్నారు. స్వాతిమలివాల్‌ను రాజ్యసభకు 'ఆప్' నామినేట్ చేయగా, సంజయ్‌సింగ్, నారాయణ్‌దాస్ గుప్తాలను రెండోసారి నామినేట్ చేసింది. కేజ్రీవాల్ అధ్యక్షతన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఎసి) ముగ్గురి నామినేషన్లను శుక్రవారం ప్రకటించింది. సంజయ్‌సింగ్, సుశీల్‌కుమార్ గుప్తా, నారాయణ్‌దాస్ గుప్తాల ఆరేళ్ల పదవీకాలం ఈ నెల 27తో ముగియనుంది. ఆప్ హర్యానా విభాగం అధ్యక్షుడుగా ఉన్న సుశీల్‌కుమార్ స్థానంలో మలివాల్‌కు ఈసారి రాజ్యసభ అభ్యర్థిగా 'ఆప్' అవకాశం ఇచ్చింది. ఈ మూడు రాజ్యసభ స్థానాలు భర్తీకి ఎన్నికలు అనివార్యమైతే ఈ నెల 19న నిర్వహిస్తారు. నామినేషన్ల దాఖలు గడువు ఈ నెల 9తో ముగుస్తుంది. 10న నామినేషన్ల పరిశీలన, 12న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆప్‌కు 62 మంది ఎమ్మెల్యేలు బలం ఉండగా, బిజెపికి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

# రూ.100 కోట్ల విలువైన గ్యాంగ్‌స్టర్ గాళ్‌ఫ్రెండ్ బంగ్లా సీజ్

**న్యూఢిల్లీ, జనవరి 6:** స్క్రాప్ మెటల్ మాఫియా, గ్యాంగ్‌స్టర్ రవికానా ఆయన గ్యాంగ్‌కు సంబంధించిన రూ.200 కోట్ల విలువైన ఆస్తులను నోయిడా పోలీసులు సీజ్ చేశారు. అలాగే, సౌత్ ఢిల్లీలోని రవికానా గాళ్‌ఫ్రెండ్ కాజల్ ఝా బంగ్లాపై దాడి చేసి సీజ్ చేశారు. 100 కోట్ల రూపాయల విలువైన ఈబంగ్లాను ఆమెకు బహుమతిగా ఇచ్చాడు. ఉద్యోగం కోసం రవికానా వద్దకు వచ్చిన కాజల్ ఝా ఆతర్వాత ఆగ్యాంగ్‌లో చేరి ముఖ్యమైన సభ్యురాలిగా మారింది.ఈ క్రమంలో తనకు గాళ్‌ఫ్రెండ్‌గా మారిన కాజల్‌కు సౌత్‌ఢిల్లీలోరూ.100 కోట్ల విలువైన బంగళాను గిఫ్ట్‌గా ఇచ్చాడు.

## రూ.2000 నోట్లపై
# మళ్లీ ఆర్‌బిఐ కీలక నిర్ణయం!

**న్యూఢిల్లీ, జనవరి 6 :** గతేడాది మేలో రద్దు చేసిన రూ.2000నోట్లకు సంబంధించి భారతీయ రిజర్వు బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. విలువైన రూ.2000 నోట్ల మార్పిడి కోసం పౌరులకు మరో అవకాశం కల్పించింది. దేశంలోని ఆర్‌బిఐ కార్యాలయాలు, పోస్టాఫీసుల వద్ద పెద్దనోట్లను మార్చుకోవచ్చని తెలిపింది. అయితే ఇందుకు గడువును మాత్రం నిర్ణయించలేదని తెలిపింది. అయితే ఇందుకు గడువును మాత్రం నిర్ణయించలేదన తెలిసింది. అయితే రూ.2000 నోట్లు మార్చుకునే పౌరులు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో లభిస్తున్న దరఖాస్తు ఫామ్ నింపి పోస్టాఫీసు ద్వారా ఆర్‌బిఐకి పంపవచ్చని రిజర్వ్ బ్యాంక్ చెప్పింది. క్లీన్ నోట్ పాలసీలో భాగంగా గతేడాది మే నెలలో రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు భారతీయ సెంట్రల్ బ్యాంక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ముందుగా ప్రజలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న అప్లికేషన్ ఫారమ్‌ను పూర్తిచేయాలి. ఆ తర్వాత దగ్గర్లోని ఏదైనా స్థానిక పోస్టాఫీసు నుంచి రూ.2000 నోట్లను ఆర్‌బిఐ ఇష్యూ ఆఫీసులకు పంపాలి. ఎఫ్ఎక్యూలో సమాచారంప్రకారం స్థానిక పోస్టాఫీసు నుంచి రూ.2000 నోట్లను ఆర్‌బిఐ ఇష్యూఆఫీసులకు పంపాలి. ఎఫ్ఎక్యూలో సమాచారం ప్రకారం ఒక వ్యక్తి పోస్టాఫీసు బేస్డ్ ఫెసిలిటీతో పాటు 19 ఇష్యూ కార్యాలయాల్లో ఒకేసారి రూ.20,000 వరకు నోట్లను మార్చుకోవచ్చు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 774
## ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 774 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,17,378కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,79,804మంది కోలుకోగా 4,187 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,387కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

# కర్ణాటకలో విస్తరిస్తున్న కరోనా వైరస్
## 1800 యాక్టివ్ కేసులు

**బెంగళూరు,జనవరి 6,ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటకలో కరోనా వైరస్ నానాటికి వ్యాపిస్తోంది. శనివారం ఒక్కరోజునే 300 కేసులు కరోనాగా నిర్ధారణ అయ్యాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ 8500మందికి కరోనా వైద్యపరీక్షలు జరపగా 300మందికి వ్యాధిపీడితులని తేలింది.ఒక్క బెంగళూరులోనే 197మందికి కరోనా సోకింది. ఇదికాకుండా రాష్ట్రంలో జెఎన్.1 వైరస్ బారిన పడిన కేసుల సంఖ్య 200కు చేరుకుంది.రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రకటించిన అంకె సంఖ్యల ప్రకారం నిత్యం 150నుంచి 200కేసులు కరోనా బాదితులుగా గుర్తిస్తున్నారు.ముందుముందు పండగల సీజన్ కావటంతో రద్దీ ప్రాంతాల్లో బిబిఎంపి మార్షల్స్ కరోనావ్యాధి గురించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ప్రజలను సెన్సిటైజ్ చేయనున్నారు.నగరంలో సోమవారం నుంచి జెఎన్.1 బూస్టర్ డోస్‌ను ఆరోగ్యశాఖ సిబ్బందికి ఆరోగ్య కార్యకర్తలకు ఇతర స్వచ్ఛంద సేవా సంస్థల వారికి సూదిమందుగా ఇవ్వనున్నట్లు బిబిఎంపి పాలికె కమిషనర్ ప్రకటించారు. 60సంవత్సరాలు పైబడిన వారికి ప్రాధాన్యత ఆధారంగా బూస్టర్ డోస్ సూదిమందును ఇస్తామని తెలిపారు.

07-1Pg6exHMNWJQE :Layout 1 1/1/02 6:34 AM Page 1





# మంగళగిరి వైఎస్సార్సీకి షాక్

## పలువురు ప్రముఖులు టిడిపిలో చేరిక

## పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన లోకేష్

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరికి చెందిన వైకాపా నేతలు పలువురు శనివారం టిడిపి జాతీయ అధ్యక్షుడు నా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు.. ప్రముఖ వ్యాపారవేతనత అందె వెంకట ప్రసాద్, కాజ పిఎసిఎస్ మాజీ చైర్మన్ పల్నాటి నాగేశ్వరరావుతోపాటు మరో 100 కుటుంబాలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైకాపా నాయకులు టిడిపిలో చేరారు.. వీరందరినీ నారా లోకేష్ పార్టీకి సాదరంగా ఆహ్వానించారు.. మంగళగిరి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అంతా కలసి కట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీలో అన్నివర్గాలకు సముచిత స్థానం లభిస్తుందని , ఇప్పటికే పార్టీకోసం పనిచేస్తున్న నేతలను కలుపుకుని రాబోఏ రోజుల్లో టిడిపి విజయానికి కృషిచేయాలని కోరారు. అంతకుముందు మంగళగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జెండాలు కట్టిన కార్లు, బైకులతో ప్రదర్శనగా బయలుదేరి వచ్చారు. కాగా నారా లోకేష్ మంగళగిరిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యక్రమంలో టిడిపి మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్ధయ్య, నియోజకవర్గం పరిశీలకుడు ముమ్మిడి సత్యనారాయణ, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస్‌రావు, మంగళగిరి రూరల్ మండల పార్టీ అధనయక్షుడు తోట పార్ధసారధి, మండల ఉపాధ్యక్షుడు కొమ్మా సుకుమార్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రంగిసెట్టి నరేంద్ర (బాబీ), కాజా గ్రామ పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, ఆత్మకూరు గ్రామపార్టీ అధ్యక్షుడు తాటి వెంకట్రావు, కాజా గ్రామ ప్రధాన కార్యదర్శి నంబూరు సాల్మన్ రవి, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, గండికోట వీర్రాఘవులు, విన్నకోట శ్రీనివాసరావు, తాత కోటయ్య, తోట సాంబశివరావు, సుంకర రఘుపతి, గాదె లక్ష్మారెడ్డి, ఉయ్యూరు సాంబిరెడ్డి, రామకృష్ణారెడ్డి, లెనిన్ రెడ్డి, దానబోయిన రామరాజు ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనలో అంగన్‌వాడీలు.

# జగ్గయ్యపేటలో ఎస్మా చట్ట ప్రతులను దగ్ధంచేసిన అంగన్‌వాడీలు

## 26వ రోజు 26 అంకెవచ్చేలా కూర్చొని నిరసన

**జగ్గయ్యపేట, జనవరి 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులతో కలిసి ఎస్మా చట్ట ప్రతులను అంగన్‌వాడీలు దగ్ధంచేశారు. శనివారానికి ఆందోళన 26వ రోజుకు చేరుకోగా తహసీల్ధార్ కార్యాలయం ఎదుట 26వ రోజు 26 అంకెవచ్చేలా కూర్చొని నిరసన వ్యక్తంచేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు చిరుమామిళ్ళ హనుమంతరావు, సోమోజు నాగమణి, బి రాము, కోట కృష్ణ, రాంప్రసాద్, రావెళ్ళ శేషు, ఎస్ రామనాథం, పి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ అంగన్‌వాడీలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించకుండా వారిపై జీఓ నెం.2 ఎస్మా చట్టం ప్రయోగించటం దారుణమన్నారు. ఎస్మాచట్టం ప్రయోగించిన ప్రభుత్వాలేవి బాగుపడలేదని, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్షం స్థానంలో కూర్చున్నాయని హెచ్చరించారు. గతంలో తమిళనాడు జయలలిత ప్రభుత్వం, తెలంగాణాలో కెసిఆర్ ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించి ఆ తర్వాత ప్రతిపక్షంగా మిగిలారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలుచేయాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని నినాదాలు చేశారు. సిఐటియు అనుబంధ ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకత్వంలో ఎన్‌టిఆర్ జిల్లా చిల్లకల్లు ఐసిడిఎస్ పరిధిలోని 250మంది అంగన్‌వాడీ టీచర్లు, 250మంది ఆయాలు 5 వందల మంది జగ్గయ్యపేట తహసీల్ధార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు వహించారు. చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు అంజమ్మ, మధుకుమారి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సువర్చల, విశాలాక్షి, రత్నకుమారి,లక్ష్మీ, మేరి,జానమ్మ, ఉమారాణి,లీలామణి, ఖాజాబీ. హసీనా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

**13వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె:** జగ్గయ్యపేట మున్సిపల్ పాత కార్యాలయం వద్ద సమస్యల సాధనకు ఆందోళన చేపట్టిన మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు చేపట్టిన ఆందోళన శనివారానికి 13వ రోజుకు చేరుకుంది. కార్మికులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తంచేసూ్త నినాదాలుచేశారు. పట్టణ ఎస్ఐ డి ఆనంద్‌కుమార్, కమిషన్ నాగమల్లేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు కార్మికులతో చర్చించి సమ్మె విరమించాలని కోరారు. సిఐటియు, ఏఐటియుసి నాయకులు కోట కృష్ణ, రామ్‌ప్రసాద్, రావెళ్ళ శేషు, జె శ్రీనివాసరావు, ఏ శివాజీ, పోతుపాక వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్లు ఎలకమ్మ, మార్తమ్మ, సమాధానం, వి భాస్కర్, వి వెంకట్‌నారాయణ, ప్రసాద్, వాసు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాదశ రుద్రుల ప్రభల తీర్థ మహోత్సవానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఆర్డీఓ ముక్కంటి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 6, ప్రభాతవార్త:** ఏకాదశ రుద్రుల ప్రభల తీర్థ మహోత్సవానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి



సూచించారు. ఈనెల 16న సంక్రాంతి కనుమనాడు అంబాజీపేట మండలం మొసలపల్లి శివారు జగ్గన్న తోటలో నిర్వహించే ప్రభల తీర్థానికి సౌకర్యాలు ఏర్పాటుపై గంగులకుర్రు అగ్రహారం పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నాగపద్మలక్ష్మీ అధ్యక్షతన ఏకాదశ రుద్రులు ఉత్సవ కమిటీ సభ్యులు, ట్రస్ట్ చైర్మన్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంను శనివారం నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభల తీర్థంలో మొబైల్ టాయిలెట్స్, తాగునీరు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ ఆంక్షలు విధించాలని కోరారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ తీర్థంలో సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు, జంగిల్ క్లియరెన్స్‌తో పాటు ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాలుగున్నర శతాబ్దాల చరిత్ర కలిగిన ఏకాదశ రుద్రులు ప్రభల మహోత్సవం దేశ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు కలిగిందని, కార్తీక మాసంను పురస్కరించుకుని ఏకాదశ రుద్రులను దర్శించుకునేందుకు దూర ప్రాంతాల నుండి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చారని, సంక్రాంతి కనుమనాడు ఒకేచోట కొలువై ఉండే ఏకాదశ రుద్రులను దర్శించుకునేందుకు వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ముక్కంటి సూచించారు. పారిశుద్ధ్య ఏర్పాట్లకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎంపిడీఓ కె.సత్యనారాయణ మూర్తికి ఆర్డీఓ సూచించారు. అలాగే భక్తులకు వాటర్ ప్యాకెట్స్ అందించేందుకు ఆయా పంచాయతీల నుండి నిధులు అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ పద్మనాథం కోరారు. భుజాల పైకెత్తుకుని తీర్థానికి తీసుకువచ్చే ప్రభలకు అడ్డువచ్చే విద్యుత్ తీగలను తొలగించాలని ఆయా కమిటీ నిర్వాహకులు విద్యుత్‌శాఖ డిఈ జి.అన్నవరంను కోరారు. అనంతరం తీర్థం జరిగే ప్రాంతాన్ని ఆర్డీఓతో పాటు వివిధశాఖల అధికారులు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పరిశీలించారు.సమావేశంలో డీఎల్డీఓ ఎం.ప్రభాకర్, ఏపిడి డి.రాంబాబు, డివిజినల్ వైద్యాధికారి సుమలత, ఆర్‌అండ్‌బి డీ రాజేంద్ర, ఎస్సై ఎ.చైతన్యకుమార్, ట్రస్టు చైర్మన్ జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం, కాండ్రేగుల శ్రీనివాసరావు, దొంగ నాగేశ్వరరావు, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

## గవర్నర్ అబ్దుల్ నజీర్

**అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో :** విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ విద్యార్థులకు సూచించారు. జెఎన్‌టియుఏ 13వ స్నాతకోత్సవ వేడుకలు జెఎన్‌టియుఏ ఆడిటోరియం లో శనివారం ఘనంగా నిర్వహించారు. స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఛాన్సలర్ హోదాలో హాజరయ్యారు. స్నాతకోత్సవానికి ఛాన్సలర్ హోదాలో హాజరైన గవర్నర్‌కు విసి రంగ జనార్ధన్‌తో పాలక వర్గ సభ్యులు, డైరెక్టర్లు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి వేదికపైకి తీసుకొచ్చారు. ఛాన్సలర్‌తోపాటు ముఖ్య వక్తగా ఢిల్లీ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొ.సత్యనారాయణరాజు, గౌరవ డాక్టరేట్ పొందిన విశ్వేశ్వరయ్య టెక్నాలజీ యూనివర్సిటీ మాజీ విసి బాల వీరారెడ్డిలు హాజరయ్యారు. జెఎన్‌టియుఏ విసి రంగ జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో విశ్వవిద్యాలయం మైలురాయి వంటిదని అలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందాన్ని ఇస్తోందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని



గోల్డ్ మెడల్, పట్టాలను విద్యార్థులకు అందిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఉన్నత స్థాయికి చేరవచ్చునని, గతంలో సామాన్య కుటుంబం నుంచి వచ్చి ఎదిగిన వారు ఉన్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో ఒక కుగ్రామంగా సాంకేతిక రంగం చేదోడుగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఉన్నతప్రమాణాలతో జ్ఞాన సంపద, విద్య, వైద్యం, ఆర్థిక అభివృద్ధి, సమకాలిన ప్రగతితో భారత దేశాన్ని ప్రపంచ పటంలో ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జెఎన్‌టియుఏ అనంతపురం విశ్వవిద్యాలయం విద్యార్థుల మేధా సంపత్తి, వికాసం, ఉపాధి భవితకు వెలుగులు ఇస్తూ నూతన సాంకేతిక ఆవిష్కరణలు, పారిశ్రామిక విప్లవాత్మక మార్పులకు నాందిగా నిలుస్తున్నట్లు బావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అదే విధంగా బలగావి విశ్వేశ్వరయ్య టెక్నాలజీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ బాల వీరారెడ్డికి గౌరవ డాక్టరేట్‌ను అందించారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ.. స్నాతకోత్సవం సందర్భంగా 86,142 మంది విద్యార్థులకు డిగ్రీలు, 2021-22, 2022-23 సంవత్సరానికిగాను 71 మందికి పోస్టు గ్రాడ్యుయేట్, 67 మందికి అండర్‌గ్రాడ్యుయేట్, బంగారు పతకాలను అందించడం జరిగిందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాసటగా తీర్చి దిద్దుతూ బోధనా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా నూతనంగా నిర్మించిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌ను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమి, ఉన్నత విద్యా మండలి సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, జెఎన్‌టియు రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులతోపాటు బంగారు పతకాలు సాధించిన వారి కుటుంబీకులు హాజరయ్యారు. తమ పిల్లల గోల్డ్ మెడల్, పట్టాలను పొందిన ఆనందం విద్యార్థుల తల్లిదండ్రులు, వారి కుటుంబీకుల్లో సందడి నెలకొంది. సెల్ఫీలు దిగుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# 50శాతం రిజర్వేషన్ మహిళలకు జగనన్న వరం : ఎంపి వంగా గీత

## 40 యేళ్ల అనుభవం అని చెప్పుకునే వ్యక్తి 175 సీట్లలో పోటీ చేయగలడా: ఎంపి నందిగం సురేష్

## పెద్దాపురం సామాజిక సాధికార బస్సుయాత్రలో నేతలు



**పెద్దాపురం/గండేపల్లి జనవరి 6, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర శనివారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో ఘనంగా సాగింది. పెద్దాపురం వైఎస్ఆర్‌సిపి కార్యాలయం నుండి బస్సు యాత్ర ప్రారంభమై మున్సిపల్ సెంటర్ వరకు యాత్ర చేపట్టి బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపి నందిగం సురేష్, ఎంపి వంగా గీత, ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎమ్మెల్సీ కొయ్యే మోషెన్ రాజు, పెద్దాపురం వైసిపి ఇంచార్జ్ దవులూరి దొర బాబు, ప్రభుత్వ సలహాదారు జుపూడి ప్రభా కర్‌లు పాల్గొన్న సమావేశంలో కాకినాడ ఎంపి వంగా గీత మాట్లాడుతూ ప్రజలందరు బాగుండాలనే తపనతో పని చేస్తున్న వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వాలంటే ప్రజలకు నమ్మకం పోయిందని, జనాన్ని కేవలం ఓటర్ల కింద చూసే విధానం ఉండేదని, కానీ నేడు జగనన్న రాగానే అదే ప్రజల్లో మార్పు వచ్చిం దన్నారు. మహిళలకు పెద్ద పీట వేస్తూ 50శాతం అవకాశం ఇచ్చారన్నారు. నిజమైన పరిపాలన చేస్తున్న వ్యక్తి మన మద్దతిని ఇవ్వాలని కోరారు. 2019కి ముందు, 2019 తర్వాత రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలని గీత సూచించారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు మీకిచ్చిన హామీలన్నింటిని నేరవేర్చిన ప్రభుత్వం వైసిపి అని పేర్కొన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, రుణమాఫీ, ఫించన్ వంటి కార్యక్రమాలతో సంక్షేమాన్ని ప్రతీరోజూ గుమ్మం వద్దకు చేర్చామని అదీప్‌రాజు పేర్కొన్నారు. ఇలా గుర్తుండే ఒక్క కార్యక్రమమైన చంద్రబాబు చేశాడా అని ప్రశ్నించారు. మా మేనిఫెస్టోని పట్టుకుని మేం నెరవేర్చాము అని వైసిపి గర్వంగా చెప్పగలం కానీ టిడిపి చెప్పగలదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం నాయకులు చుట్టూ ప్రజలు కాళ్లరిగేలా తిరిగేవాళ్లు నేడు జగనన్న ప్రభుత్వంలో ప్రజల చుట్టూ నాయకులు తిరిగే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఎమ్మెల్సీ కొయ్యే మోషెన్‌రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని అభివృద్ధిని మూడు విభాగాలుగా చూస్తారన్నారు. అది రాజకీయం, సామాజికంగా, ఆర్థికంగా అందుకు ఉదాహరణగా చెప్పుకుంటే జగనన్న ప్రభుత్వం దళితుడిపైనే నేను రాజకీయ సమానత్వానికి చిహ్నం బీసీలను, మైనార్టీలను 15 మందిని మంత్రులుగా పెట్టిన ఘనత జగనన్న దేనన్నారు. నవరత్నాల ద్వారా లంచాలు, వివక్ష లేకుండా ప్రతీ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్నామన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రతీ పేదవాడి బిడ్డ చదువుకోవడం చూస్తుంటే సామా జిక న్యాయం అంటే ఇది కాదా అని అనిపిస్తుందన్నారు.

ఎంపి నందిగం సురేష్ మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయ జీవితమంతా కుట్రలే నన్నారు. గతంలో ప్రజారాజ్యంలో పవన్ కళ్యాణ్ ఉన్నప్పుడు చంద్రబాబు ఒక వెన్నుపోటుదారుడని విమర్శించాడని అలాంటివాడు తిరిగి 2014లో చంద్రబాబుకు ఓటెయండని యూటర్న్ తీసుకున్నాడని ఎంపి నందిగామ సురేష్ ఎద్దేవా చేశారు. చంద్రబాబును సీఎం చేయటం కోసం పవన్ జీవితమంతా కష్టపడుతూనే ఉంటాడని చంద్రబాబు అధికారం కోసం ఎస్సీలను, బీసీలను వాడుకునే వాడని, 14 ఏళ్ల పెత్తందారి మనసుతో పరిపాలించి నేడు నా బీసీలంటూ చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తున్నాడని విమర్శించారు. ప్రజలు తేడాను గమనించాలని వ్యవసాయం, విద్యా, వైద్యా రంగాలన్నీ జగనన్న ప్రభుత్వంలోనే బాగున్నాయని మన భవిష్యత్తు జగనన్నే నేడు ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25లక్షలకు పెంచితే ఏ ఒక్క పచ్చ మీడియా చూపించలేదు. కానీ ప్రక్క రాష్ట్రంలో 5 నుంచి 10లక్షలు చేస్తే సంబర పడిపోతూ ప్రచారం చేస్తున్నారన్నారు. 14ఏళ్ళ అనుభవం ఉందని, సీనియర్‌ని అని చెప్పుకుంటూ తిరిగే చంద్రబాబు సింగిల్‌గా 175 నియోజక వర్గాల్లో పోటీ చేసే ధైర్యం చేయలేకపోతున్నాడని ఎంపి నందిగామ సురేష్ దుయ్యబట్టారు. జుపూడి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రేమ, దయ కలిస్తేనే జగనన్న సమానత్వం చూపించే వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. అందుకే నేడు సామాజిక సాధికార బస్సు యాత్ర చేయగలుగుతున్నా మన్నారు. ఆర్బాటాలకు పోయే మోదీ, సినీహీరో పవన్ కళ్యాణ్ కావాలా నిరాడంబరంగా ఎదిగే కొద్ది ఒదిగి ఉండే జగన్ కావాలా 40 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పుకునే వ్యక్తి ముఖ్యమంత్రి అయితేనే అసెంబ్లీకి వస్తాడంటా ఇది ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం కాదా అని విమర్శించారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలివచ్చిన ప్రజలు




**జనంజగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త:** వెనుకబడిన వర్గనేతలు రాష్ట్రంలో ఏ స్థానం నుంచైనా పోటీచేయగల సత్తా జగన్‌కల్పించారని, చంద్రగిరిలో పుట్టిచంద్రబాబు కుప్పంలో , హైదరాబాద్‌లో పుట్టి మంగళగిరిలో లోకేశ్ ఎలా పోటీచేస్తున్నారని మంత్రి మేరుగ నాగార్జున ధ్వజమెత్తారు.విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 41వరోజు వైఎస్సార్‌సిపి సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం ఉప్పెనలా తరలివచ్చారు. అడుగడుగునారపజలు బ్రహ్మరథంపట్టారు. బస ఉసయాత్రలో భాగంగా గ్రేటర్‌విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని 26వవార్డులోనిఎన్‌జిజిఒఎస్ కాలనీలో స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించిన జివిఎంసి స్కూల్‌ను వైఎస్సార్‌సిపిప్రజా ప్రతినిధులుప్రారంభించారు. అనంతరం మాధవధార నుంచి భారీ ఎత్తున బైక్‌ర్యాలీ చేపట్టారు. వేలాది బైక్‌లతో సామాజిక సాధికార బస్సు యాత్ర కైలాసపురం వద్దఇన్ ఆర్బిట్ మాల్‌స్థలంలో ఏర్పాటు చేసిన బహిరంగ భ వద్దకు చేరుకుది. ఉప ముఖ్యమంత్రి బూడిము త్యానాయుడు,మంత్రి మేరుగ నాగార్జున, ఎరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, వెస్సార్‌సిపిఉత్తరాంధ్ర రీజినల్‌కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్‌జగ్గుపల్లిసుభద్ర, గ్రేటర్ విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకెరాజుహాజరయ్యారు.అభివృదిలి, సంక్షేమంకోసం దేశంలో ఆహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నసిఎం జగన్ ఒక్కరేనని డిప్యూటీ సిఎంబూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు,రైతుల ఉణాలను మాఫీచేస్తానిచంద్రబాబు మోసంచేస్తే,జగన్ఇచ్చిన హామీ మేరకుదఫదఫాలుగా మాఫీచేస్తున్నారన్నారు. నాడునేడుద్వారా అభివృద్ధి పనులను చేస్తున్నారని, అవ్వా, తాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3 వేలకు పెంచి అందిస్తున్నఘనత జగన్‌దేనని ఉద్ఘాటించారు. ఆరోగ్యశ్రీకిచ్చే మొత్తంను సిఎం జగన్ రూ.25 లక్షల మేరకు ం చి ప్రీ కుఉంబ ఆరోగ్యంపట్లతనచిత్తశుద్దిని చాటి సాహసోపేత నిర్ణయాలను తీసకుంటున్నారన్నారు. విశాఖనార్త్‌లో వైసిపి అభ్యర్థి కెకెరాజును వచ్చే ఎన్నికల్లో గెలిపం దచడంతో ద్వారా జగన్‌ను సిఎంగాచేసుకోవాలని ముత్యా లనాయుడు పిలుపునిచ్చారు.-మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతు దేశంలో ఇప్పటి వరకు ఏరాష్ట్రంలోను సామాజిక సాధికారత సాధ్యంకాకపోగా, రాష్ట్రచరిత్రలో ఎన్నడూ లేనివిధంగా జగన్‌పాలనలో సామాజిక సాధికార విప్లవం సాధ్యమయ్యిందన్నారు. అసమానతలు,అవినీతి,ఆశ్రితపక్షపాతంతో ఎస్సీ, ఎస్టీ,బిసి మైనార్టీలను అవమానించి రాజ్యాంగ బద్ధహక్కులను కాలరాసారని మండిపడ్డారు.ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ:ప్రభుత్వ విప్ చోడవరంఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చేయూతనివ్వాలని సంకల్పించారని,రెండు లక్షల నలభైఆరువే కోట్ల ఖర్చు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తప్పితే మరెవరూ లేరని వాఖ్యానించారు. 133 కులాలు ఉంటే వాటినిక్రోడీకరించి56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి సంక్షేమం అందిస్తున్నారన్నారు. -విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ గతంలో ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలనుఓటు బ్యాంక్‌లు గా మాత్రమే పరిగణించారని,సిఎంజగన్ సముచితస్థానం కల్పించి కేబినెట్‌లో చోటుతోపాటు ఉపముఖ్యంత్రి పదవులు,కార్పొరేషన్‌చైర్మన్‌ల పదవులుకట్టబెట్టి ఆత్మగౌరవం పెంచారన్నారు. వెనుకబడిన వర్గానికిచెందిన గృహిణినైన తనను విశాఖవంటి మహానగరానికి మేయర్‌నుచేసారంటే సిఎం జగన్ ఏస్థాయిలో సామాజికవిప్లవం తీసుకువచ్చారో అర్థం చేసుకోవచ్చునన్నారు. నాడు నేడుతోవిద్యా రంగంలోను ఆరోగ్యశ్రీ, జగనన్న సురక్ష వంటి పథకాలతో ఆరోగ్య రంగంలోను పెద్దఎత్తునమార్పులు తీసుకువచ్చి దేశంలోనే ఇతరరాష్ట్రాలకుస్ఫూర్తిదాయకంగా నిలిపారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి గెలిపించాలని హరివెంకటకుమారి కోరారు. -ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్సీపి సమన్వయకర్త కెకె రాజు:ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్సీపి సమన్వయకర్త కెకెరాజు మాట్లాడుతూసిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిక్షణం ప్రజాహితం కోసం పరితపిస్తుండడాన్ని చంద్రబాబు, ఆయన తోక పార్టీల అధ్యక్షులు ఓర్వలేక కోర్టుల కేసులపేరుతో అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఉత్తర నియోజకవర్గంలో అభివృద్ధి పనులను 3,472 కోట్లరూపాయలతో చేపట్టామని, 7హాస్పిటల్స, 14 స్కూల్స్ నిర్మాణంచేపట్టామని కెకెరాజు వివరించారు. విశాఖలోని ఇన్‌ఆర్బిటల్ మాల్ నిర్మాణం పూర్తయితే స్థానికంగాఉన్న యువత 15వేల మందికి ఎంఎంసి మాల్‌ద్వారా 3వేల మందికి ఉపాధి లభించబోతుందనివివరించారు. జిల్లాపరి షత్‌చైర్‌పర్సన్ జగ్గుపల్లి సుభద్ర మాట్లాడుతూ దేశంలో గాంధీ,అంబేద్కర్, పూలే కలలుగన్న సమా జాన్ని సాకారం చేసిన నేత సిఎం ఒక్కరేనని గుర్తుచేసారు.

# కాపు కోపం చల్లారినట్లేనా?

**అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైఎష్ఆర్‌సిపి అధిష్టానంపై కోపం చల్లారిందా..? నిర్ణయాన్ని మార్చుకున్నాడా..? పార్టీ అధిష్టానం కాపు కోపాన్ని చల్లార్చి ఎందుకు రంగంలో దిగిందా అన్నది సస్పెన్స్‌గా ఉంది. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శనివారం జిల్లా పర్యటనలో మౌనం దాల్చడం, పాత్రికేయులతో మాట్లాడకపోవడం, పాత్రికేయులు అడిగినా నోరు విప్పుకోవడం విశేషంగా చెప్పొచ్చు. ఈ మౌనం వెనుక ఏమైనా కారణం ఉందా.. లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం రోజు రాయదుర్గం టికెట్ కోసం తాడేపల్లిలో సిఎం నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి పడిగాపులు కాశారు. అయితే తనకు టికెట్ ఇవ్వమని చెప్పారని, సీఎం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పదవికి వైసీపీకి రాజీమానా చేస్తున్నానని, కళ్యాణదుర్గం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని ఎమ్మెల్యే కాపు తీవ్ర అసంతృప్తితో రగిలిపోయిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి తాడేపల్లి నుంచి బళ్లారికి కుటుంబ సభ్యులతో కలిసి కాపు రామచంద్రారెడ్డి చేరుకున్నట్లు సమాచారం. శనివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం కపటంలింగంపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి కాపు రామచంద్రారెడ్డి ఆంజినేయస్వామిని దర్శించుకున్నాడు. కాపు సతీమణి కాపు భారతికుమారుడు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే తమ గ్రామానికి రావడంతో జడ్పిటిసి ప్రభావతి, సింగిల్ విండో అధ్యక్షులు రామాంజినేయులు తదితర వైసీపీ నాయకులు ఆ కార్యక్రమంలో పాల్గొనట్లు తెలిసింది. కపటనలింగంపల్లి గ్రామంలోకానీ, ఇతర చోట్లకాని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడకుండా మౌనం దాల్చడం గమనించ దగ్గ విషయం. ఇదిలా ఉండగా రాయదుర్గం టికెట్ రేస్‌లో ఉన్న ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి గత కొన్ని రోజులుగా తాడేపల్లిలో తమ మద్దతు దారులతో కలిసి తిష్ట వేశారు. రాయదుర్గం టికెట్ మెట్టుకే ఇవ్వాలని వైసీపీ అధిష్టాన వర్గం నిర్ణయించినప్పటికీ అధికారికంగా ప్రకటించడంలో జాప్యం చేసింది. శుక్రవారం సాయంత్రం మెట్టు గోవిందరెడ్డి కూడా తాడేపల్లి నుంచి బెంగుళూరు వచ్చినట్లు సమాచారం. పార్టీ అ ధిష్టాన వర్గం ప్రకటన కోసం మెట్టు, ఆయన మ ద్దతు దారులు ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా శనివారం రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని గుమ్మఘట్టలో జరిగిన ఆంజినేయస్వామి రథోత్సవంలో ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి తమ మద్దతు దారులతో పాల్గొనడం గమనించ దగ్గ విషయం.

**మనస్సు మార్చుకున్నారా..?**
**మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి**
**బ్రహ్మసముద్రం మండలంలో పర్యటన**

# ఎంపీ జీవీఎల్ సంక్రాంతి సంబరాలు... ముహూర్తపు రాట




8లో


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

ఆదివారం, 7 జనవరి, 2024




# నారా దారి అడ్డదారి : విజయసాయి

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక చంద్రబాబు అడ్డదారులు వెతుక్కుంటున్నాడని, అధికార దాహంతో కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నాడని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తన మనుషులు ద్వారా చంద్రబాబు నడిపిస్తున్నాడని, అవసరమైనప్పుడల్లా పార్టీలకు ఇంధనం ప్రత్యేక విమాన సేవలు అందిస్తున్నాడని తెలిపారు. నాడు కాంగ్రెస్ ద్వారా జగన్మోహన్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించాడని గుర్తు చేశారు.

**సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు నడపాలి...**

దేశ నలుమూలల నుంచి సంక్రాంతికి తెలుగు వారు తమ సొంత గ్రామాలకు చేరుకుంటారని, ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ ఏపికి ప్రత్యేక రైళ్లు నడపాలని కోరారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబాయి వంటి మహానగరాల నుంచి స్వగ్రామాలకు చేరుకుంటారని, ప్రత్యేక రైళ్లు నడపడం ద్వారా ప్రజలు సౌకర్యం కలగడంతో పాటు రైల్వేకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుందని అన్నారు.

**కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు జగన్...**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కమిట్ అయ్యారంటే ఆ సంక్షేమ ఫలాలు, అభివృద్ధి ఫలాలు తప్పక అందుతాయని రాష్ట్ర ప్రజలకు తెలుసని విజయసాయిరెడ్డి అన్నారు. చేతల నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడంతో ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు.

# గడపగడపకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ...

- 11వ వార్డులో కొనసాగుతున్న ఎంపి ఎంవివి పాదయాత్ర - 14వ రోజు 9 కి.మీ మేర నడక



8లో

# మున్సిపల్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి : సిఐటీయు



8లో

# జగన్‌తోనే సామాజిక న్యాయం



8లో

# సామాజిక సాధికార బస్సుయాత్రకు బ్రహ్మరథం

- వేలాదిగా తరలివచ్చిన జనం



8లో

# ప్రజా సంక్షేమమే సిఎం ధ్యేయం

- ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి



8లో

# ఘనంగా సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ యూత్‌ఫెస్టివల్

-ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ర్యాలీ - జెండా ఊపి ప్రారంభించిన మనీష్‌జంగ్రా



జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా 37వ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ యూత్ ఫెస్టివల్ (యూనిఫెస్ట్) 2023-24 శనివారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఈనెల 9వతేదీ వరకు జరిగేఈ సాంస్కృతిక ఉత్సవంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళరాష్ట్రాలతోపాటుకేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరి నుంచి 23 విశ్వవిద్యాలయాలకుచెందిన 800మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎయు పరిపాలనా భవనం నుంచి విద్యార్థులతో సాంస్కృతిక ర్యాలీ అట్టహాసంగా ప్రారంభవయ్యింది. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ టెక్నికల్ అబ్జర్వర్ మనీష్‌జంగ్రా ర్యాలీని జెండా ఊపిప్రారంభించారు. ర్యాలీఎయు పరిపాలనా భవనం నుంచి అమెరికన్ కార్నర్, ఎయు ఇన్‌గేట్, ఎయు ఇంగ్లీషుమీడియం పాఠశాల మీదుగా ఎయు - మిగతా 8లో

# ఎస్ఐ అభ్యర్థులు 8,9 తేదీల్లో హాజరవ్వండి : డిఐజి

8లో

# శోభాయమానంగా కనక మహాలక్ష్మి రథయాత్ర



8లో

# కొత్తపాలెం పీఏసీఎస్ ఛైర్మన్‌గా ఆళ్ల పైడిరాజు



8లో

# ప్రగతి పథంలో రాష్ట్రం : ముత్తంశెట్టి



8లో

# పింఛన్ల పంపిణీకి డుమ్మా కొట్టిన కార్పొరేటర్లు



9లో

# అమానవీయ ఘటన

పదేళ్ల బాలికపై అత్యాచారం చేసి... ఉరేసి చంపేసిన అగంతకుడు

నాలుగు రోజుల తర్వాత వెలుగులోకి...



10లో

# నాడు ఐపి పెట్టిన క్యాండిడేట్... నేడు ఎంపీ కోసం ఆర్భాటం

- గుడి గోపురాలు తిప్పేస్తే ఓట్లు వేస్తారా...? - ప్రధాన పార్టీలు పట్టించుకోవడం లేదు

అనకాపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

రాజకీయాలంటే నాలుగు పైసలు ఉంటే చాలు అనుకుంటున్నారు. ఒకప్పుడు ప్రజా సేవ రాజకీయం అనుకున్నవారు అనకాపల్లిలో హఠాత్తుగా ఎంపీ అయిపోతాను అంటూ కలలు కంటున్నారు. అనకాపల్లి ప్రజలు మాత్రం నాడు ఐపీ పెట్టినంత సులువు అనుకుంటున్నాడు రాజకీయం అంటే అని గుసగుసలాడుతున్నారు. జిల్లాలో కొంతమందిని గుడి గోపురాలు తిప్పుతూ సేవ చేస్తున్న అనుకుంటున్నాడు తప్ప ప్రజా సమస్యలపై అవగాహనలేదు. కొంత మంది భజనలు పౌరులు తయారు చేసుకుని వారి ద్వారా ఆలయాలకు డబ్బులు ఇచ్చుకుంటూ తనకు తానే సన్మానం చేసుకున్న విధంగా తయారు చేసుకున్నారు. జిల్లాలో ముఖ్యమైన సమస్యలను ఏ ఒక్కటి దాని మీద కూడా అవగాహన లేని వ్యక్తి రానున్న ఎన్నికల్లో నేను ఎంపీ అయిపోతానని ఏ పార్టీలోకి వెళ్తాడని ఇప్పటికి చెప్పలేని దుస్థితిలో ఉన్నాడు. ప్రజా రాజకీయ నాయకుడు లా కాకుండా సినీ స్టార్‌లా గా వ్యవహరించడం పట్ల రాజకీయ నాయకులు, రాజకీయ విశ్లేషకులు, ఒకంతగా విచారం వ్యక్తం చేస్తున్నారు. అనకాపల్లిలో రాజకీయంలో చక్రం తిప్పిన కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు లాంటి వ్యక్తులు ప్రజల్లో తిరగకపోవడం వల్ల, నేడు పార్టీలు కూడా పట్టించుకునే స్థాయి లేకపోవడం సోచనీయం. అలాంటిది ఒక్కసారి కూడా రాజకీయాల్లో రంగ ప్రవేశం చేసింది కూడా లేకుండానే ఎంపీ అయిపోతాననడం తన రాజకీయం అంటే ఇట్టే అర్థమవుతుంది. ప్రజా సమస్యలపై పోరాటాలు లేవు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లేదు. డబ్బుతో రాజకీయం చేద్దామనుకున్నారు. ఇలాంటి - మిగతా 8లో

# అవంతి ప్రతిభకు పట్టాభిషేకం

- 800 మంది గ్రాడ్యుయేట్లకు పట్టాలు

- ప్రశంసాపత్రాలు అందజేసిన విద్యాసంస్థల ఛైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు



8లో

# వైభవంగా వివేకానందుడి శోభాయాత్ర

-పాత జైల్‌రోడ్డు నుంచి ఆర్కే బీచ్ వరకు భారీ ర్యాలీ -వేలాదిగా పాల్గొన్న విద్యార్థులు, అభిమానులు

జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త



నేషనల్ యూత్ డేను పురస్కరించుకుని శనివారం విశాఖ ఆర్కేబీచ్‌లో నిర్వహించిన శోభాయాత్ర విజయవంతమయ్యింది. రామకృష్ణ మిషన్ ఆశ్రమ ఆధ్వర్యంలో యూత్ శోభాయాత్ర పేరిట నిర్వహిం చిన ఈ ర్యాలీలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఇతర కళాశాలలు, స్కూలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివేకానందుడి లక్ష్యం, ఆశయాల్ని దిక్కులు పిక్కటిల్లేలా విద్యార్థులు నినాదాలు చేశారు. యాత్ర ఆద్యంతం యువత ఉత్సాహాన్ని ప్రస్ఫుటించింది. నగరంలోని పాత జైలు రోడ్డు నుంచి ఆర్కేబీచ్ రోడ్డులోని రామకృష్ణమిషన్ వరకు సాగిన యాత్రలో విద్యార్థులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు. వివేకానందుడి ఆశయాల్ని భావితరాలకు విస్తరింపచేయాలని కోరారు.

# ఎంపీ జీవీఎల్ సంక్రాంతి సంబరాలు... ముహూర్తపు రాట

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అధ్యక్షతన ఈ నెల 12 నుంచి 15 వరకు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో టీం జీవీఎల్ సభ్యులచే నిర్వహించబడుతున్న భారీ స్థాయి సంక్రాంతి సంబరాలకు శనివారం ఉదయం ముహూర్తపు రాట పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జీవీఎల్ దంపతులచే పండితులు మంత్రోచ్ఛారణల మధ్య పూజ నిర్వహించి సంక్రాంతి సంబరాలు వైభవోపేతంగా జరగాలని ఆశీర్వదించారు. పూజ అనంతరం జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే నగర ప్రజలు వివిధ గ్రామాలకు వెళ్లి తెలుగు సాంప్రదాయాలను వీక్షించి, వేడుకల్లో పాల్గొని సంక్రాంతి పిండి వంటలు భుజించేందుకు ఆసక్తి చూపిస్తారని, అటువంటి అవకాశం నగరం నడిబొడ్డున నగర ప్రజలందరికీ లభించేవిధంగా నడుద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని త్వరలోనే కార్యక్రమ వివరాలు పూర్తిగా తెలియజేస్తామని నగర ప్రజలందరూ తృప్తిగా ఆనందించేలా ఈ కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.

# అవంతి ప్రతిభకు పట్టాభిషేకం

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ ఆడిటోరియంలో జరిగిన అవంతియన్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ అయినటువంటి (తగరపువలస, నర్సీపట్నం, భోగాపురం, గరివిడి) కాలేజీల నుంచి పట్టభద్రులైన ఇంజనీరింగ్, ఫార్మసీ విభాగాలలో 800 మందికి ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. విద్యార్థులకు తమలో దాగి ఉన్న వినూత్న ఆలోచనలతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని హితవు పలికారు. మారుతున్న కాలానుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పరిశోధనలు చేయాల్సిన దిశగా యువతీ యువకులు ముందడుగు వేయాలన్నారు. లక్ష్యంతో యువత ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి తమలో ఉన్న నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి అత్యున్నత కనపరిచిన విద్యార్థులకు బంగారు, రజిత పతకాలు బహూకరించారు. కార్యక్రమంలో అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డా.ఎం.ప్రియాంక, వైస్ చైర్మన్ శివ సందీప్, మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.బి.మురళీకృష్ణ, డైరెక్టర్ డా.చంద్రశేఖర్, అవంతి, నర్సీపట్నం ప్రిన్సిపాల్ డా.సి.వి.ఎస్‌జె మోహన్‌రావు, అవంతి రిసెర్చ్ ప్రిన్సిపాల్ గోవిందరావు, అవంతి గరివిడి ప్రిన్సిపాల్ జామునా జయప్రసాద్, డైరెక్టర్ రాఘవరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంబివి రాజు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం విద్యార్థులకు పతకాలు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

# వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రగతి పథంలో రాష్ట్రం : ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా 6వ వార్డు కార్పొరేటర్ డా.ప్రియాంక ఆధ్వర్యంలో నూతన పెన్షలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విచ్చేసిన అవంతి ప్రియాంక నాయకత్వంలో ఘనమైన సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నాలుగున్నరేళ్లలో జగనన్న పాలనపై మీ అభిప్రాయం తెలపండని ప్రజలను కార్పొరేటర్ ప్రియాంక అడగగా జగనన్న పాలనలో మీ నాన్న మా ఎమ్మెల్యే అవంతి గారి సహకారంతో ఒక్క 6వ వార్డులోనే 110 కోట్లతో సంక్షేమం అభివృద్ధి క్రింద వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, అభివృద్ధి ఇంటింటి కుళాయిలు, సామాజిక భవనాలు, వాకింగ్ ట్రాక్‌తో కూడిన ఓపెన్ జిమ్‌లు, దోభీ ఘాట్‌లు ఇలా పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అవంతి పాలనను ముక్త కంఠంతో బలపరచడం జరిగింది. కార్యక్రమానికి ఉద్దేశించి జీవీఎంసీ చీఫ్ విప్ ప్రియాంక మాట్లాడుతూ ప్రజలు కోరుకునేది మాటలు ప్రభుత్వం కాదు చేతలతో పనులు చేసే చేతల ప్రభుత్వం అని, వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో కాక ఇవ్వని హామీలను కూడా నిజం చేసి చూపించిందని మాది ప్రజా ప్రభుత్వం మాది పేదల కళ్లల్లో ఆనందం చూసి సంక్షేమ ప్రభుత్వం అని ధైర్యంగా చెప్పుకొనే పాలన అని, జగనన్న పాలనలో వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా జగనన్న పథకాలను అందని ఇల్లు లేదని, ఆయన పాలనలో పచ్చని పొలాలు లేని ఊరు లేదని, ఆయన పాలనలో మౌలిక వసతులు లేని బడి లేదని, పాదయాత్రలో నేను ఉన్నాను అన్న మాటలను నిజం చేస్తూ ప్రతీ సంక్షేమంలో ప్రతి అభివృద్ధిలో ఆయన ఉన్నారని, జననికి జగనన్న ఉన్న బంధం పెత్తందారులకిష్టానికి అర్థం కానిదని, దేశంలో పేదల పెన్నిధి సంక్షేమ సారథి ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారని అంటే అది కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్ రెడ్డి అని, పల్లెలు పట్టుకొమ్మలు అన్న మహాత్మ గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని అలాగే విద్య భవిష్యత్తుకు మూలం మన హక్కులు సాధించేందుకు ప్రాణప్రదమైన ఆయుధం అన్న నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిజం చేసిన గొప్ప నాయకుడు జగనన్న అని, మాది పేదలు కోరుకున్న ప్రభుత్వం అని, ఇప్పుడు ఉన్నది మా ప్రభుత్వం రాబోయేది మా ప్రభుత్వం మరో 20 సం. ఉండేది మా ప్రభుత్వమే అని, ఇది మేము కాక మా నమ్మకం నీవే జగనన్న మా భవిష్యత్ నీ రాజన్న బిడ్డ అంటూ ఆంధ్ర ప్రజలు అంటున్న మాట అని భీమిలి ప్రజలు ఓటలే ఆలోచించుకోవాలి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా మీ వద్దకే పథకాలు అందించి మీకు లబ్ధి చేకూర్చే జగనన్న పాలన కావాలి...? లేక జన్మభూమి కమిటీలు పెట్టి పథకాలు ఇవ్వడానికి నానా తిప్పలు పెట్టి లంచాలతో నరకయాతన పెట్టే టీడీపీ ప్రభుత్వ పాలనా కావాలో...? మీకు మీరుగా ఆలోచించుకుని మీకు మంచి జరగాలి అన్నా మీకు మంచి పాలన అందాలన్నా రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మీ అవంతిని గెలిపించాలని పిలుపునిస్తూ మాట్లాడారు. అనంతరం అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో పథకాలతో పాటు పింఛన్లు పొందాలంటే ప్రజలను ఎలా ఎగొట్టేలా అని ఆలోచించి కుళ్లు కుతంత్రాలు, గ్రామానికి వార్డులో ఇంత మందికే లబ్ధి అనే కోటా పథకాలలో కోతలు కోసి ఎవరైనా చనిపోతే గాని కొత్త వారికి మాత్రమే అవకాశం వచ్చేది అంతంత మాత్రమే కాక వారి వర్గం వారి పార్టీ వారికి పెన్షన్లు ఇచ్చే ధోరణి ఉండేది అలాంటి విధానాన్ని రూపు మాపి నూతన పాలనా ఒరవడికి నాంది పలికిన వైసీపీ పాలనలో జగనన్న మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని వర్గాల ప్రజలకు అన్నింటా సముచిత స్థానం కల్పిస్తూ ప్రవేశపెట్టిన ప్రతీ పథకం సమయానికే అందేలా చేశారని ఆయనతో ఒకటైన నూతన పెన్షన్ కూడా గ్రామ వార్డు వాలంటీర్ల ద్వారా ఆదివారం తెల్లవారుజాము సరే ఠంచన్‌గా ప్రతీ నెల 1న పొద్దున్నే తలుపు తట్టి అవ్వా తాతలకు మనవడిగా ఒంటరి మహిళలకు వితంతువులు దివ్యాంగులకు అన్నగా తమ్ముడిగా చేనేత మత్స్య చర్మ కారులు అందగా ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు ఆసరాగా జగనన్న మనసుతో పెంచి ఇస్తున్న రూ.3వేలు పెన్షన్లు అందివ్వడం జరుగుతుందని ప్రజలకు మంచి చేయడానికి కావాల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్నకు ఉందని, ఆయన అందించే పాలన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా చేస్తున్నారని, పెంచిన పెన్షన్‌తో అవ్వా తాతలు ఆదరణ లేని వితంతువులు కన్నీళ్లు తుడిచి వారి కళ్లల్లో ఆనందం వెల్లి విరిసిన విధం చూస్తుంటే జగనన్న పాలనలో ఎమ్మెల్యే గా నేను భాగస్వామిని అవ్వడం నాకు చాలా సంతోషంగా ఉందని రాజకీయ ప్రజా పాలనకు ఆయన ఒక రోల్ మోడల్ అని, ఆయన చూపిన బాటలో నేను ముందుకు సాగుతూ అంతే అండలుగా భీమిలిని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నా దానికి కావాల్సింది గతంలో రెండు మార్లు ఆదరించినట్టు మూడోసారి ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని కోరారు. అనంతరం నూతన పెన్షన్లు పెంపును హర్షిస్తూ మహిళలు అవ్వా తాతలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అందులో భాగంగా 6వ వార్డులో గల 12 సచివాలయాల్లో ఉన్న లబ్ధిదారులకు 3,81,78,000 నూతన పెన్షన్ చెక్కును అవంతి, ప్రియాంక చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. అనంతరం రూ.4 వేలకు పైగా ప్రజలకు అవంతి, చీఫ్ విప్ ప్రియాంక, భీమిలి నియోజకవర్గం వైసీపీ నాయకులు శ్రావణ్ కుమార్, సంయుక్తంగా ఆత్మీయ ప్రేమ విందును ఏర్పాటు చేసి వడ్డించడం జరిగింది. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు భీమిలి నియోజక వర్గం వైసీపీ నాయకులు శ్రావణ్‌కుమార్, 6వ వార్డు వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నాడు ఐపి పెట్టిన క్యాండిడేట్... నేడు ఎంపీ కోసం ఆర్భాటం

7వ పేజీ తరువాయి..

వారు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు. తన దగ్గర ఉన్న భజనగాళ్లు రోజు ఎంపీ అంటే ఎంపీ అని మురిసిపోతున్నారు తప్ప స్థానికంగా ప్రజలు ఏమనుకుంటున్నారు అనేది గ్రహించలేని వీరు రాజకీయాల్లో ఎలా మనుగడ సాధిస్తారు. జిల్లాలో ఇప్పటికే వీళ్లని డ్రామా ఆర్టిస్టులుగా చూస్తూ ప్రజలు నవ్వుకుంటున్నారు.

**ఏ పార్టీ పిలవడం లేదు పాపం...**

జిల్లాలో ఎంపీ అయిపోదామని అనుకుంటున్న ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపి వీరిని పట్టించుకున్న సందర్భాలు లేవు. స్థానిక నాయకత్వం పూర్తి సమాచారాన్ని పార్టీ పెద్దలకు ఇచ్చారు. వీరు పార్టీలో ఉండడం వల్ల పార్టీకి నష్టమని సంకేతాలు పంపించగా నిస్సహాయ స్థితిలో ఉన్నట్టు సమాచారం.

# గడపగడపకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ...

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గంలో విశాఖ పార్లమెంటు సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు ప్రతి అడుడుకు నీరాజనాలు పడుతున్నారు. 14వ రోజు బుధవారం 20, 30వ సచివాలయాల పరిధి విశాఖ ఆరిలోవ, 11వ వార్డు రవీంద్ర నగర్ గాంధీనగర్2, శ్రీహరి నగర్, కైలాస్ నగర్ ప్రాంతాల్లో పాదయాత్ర జరిగింది. ఎంవివి సత్యనారాయణ గడప గడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్థానిక జీవీఎంసీ 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరి వెంకటకుమారి శ్రీనివాస్‌తో కలిసి బుధవారం 14వ రోజు 9 కిమీ పాద యాత్ర కొనసాగింది. ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో అన్ని వర్గాలను పలకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. ఏ గడపగడపకి వెళ్లిన మరలా ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించే దిశగా ప్రతి ఒక్కరూ హారతులు పడుతూ ఆప్యాయంగా పలకరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీల కులు మొల్లి అప్పారావు, నగర మహిళా అధ్యక్షురాలు కృపాజ్యోతి, చొక్కర శేఖరరావు,బొండాశ్రీనివాసరావు అధిక సంఖ్యలో మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

# శోభాయమానంగా కనక మహాలక్ష్మి రథయాత్ర



విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు సందర్భంగా శనివారం సాయంత్రం అంబికాబాగ్‌లోని శ్రీ అమ్మవారి దత్తత దేవాలయం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం నుంచి జగదాంబ జంక్షన్, పూర్ణామార్కెట్, ఏవిఎన్ కాలేజీ డౌన్, కొత్తరోడ్డు రీడింగు రూమ్ మీదుగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు రథయాత్ర అత్యంత వేడుకగా నిర్వహించారు. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని రథంపై వేంచేయించి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, పులి వేషాలు, కోలాటాలు, తప్పిటగుళ్లు, కాళీమాత నృత్యాలు, భక్తిగీతాలు తదితర సాంస్కృతిక ప్రదర్శనలతో ఊరేగింపు సాగింది. ముందుగా శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథయాత్రను విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన గావించి రథయాత్రను ప్రారంభించారు. ఈ రథయాత్రలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శిరీష, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వి. రమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోన తిరుమలేశ్వరరావు, సహాయ ఇంజనీర్ సూర్యనారాయణ మూర్తి, ట్రస్ బోర్డు ఉత్సవ కమిటీ చైర్మన్ కొల్లి సింహాచలం, ఇతర సభ్యులు అధికార, అనధికారులు పాల్గొన్నారు. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని భక్తజనం కీర్తించడంతోపాటు ఆధ్యాత్మిక శోభను వెదజల్లుతూ ఈ రథయాత్ర సాగింది. రథయాత్ర అనంతరం శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తి, దేవస్థానం కళ్యాణ మండపంలో వేంచేయించారు. కార్యక్రమాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ రథయాత్రకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది.

# సామాజిక సాధికార బస్సుయాత్రకు బ్రహ్మరథం

జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త

వెనుకబడిన వర్గనేతలు రేపోష్టంలో ఏ స్థానం నుంచైనా పోటీచేయగల సత్తా జగన్‌కల్పించారని, చంద్రగిరిలోపుట్టిచంద్రబాబు కుప్పంలో, హైదరాబాద్‌లో పుట్టి మంగళగిరిలో లోకేశ్ ఎలా పోటీచేస్తున్నారని మంత్రి మేరుగ నాగార్జున ధ్వజమెత్తారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 41వరోజు వైఎస్సార్‌సిపి సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం ఉప్పెనలా తరలివచ్చారు. అడుగడుగునారపజలు బ్రహ్మరథం పట్టారు. బస్సు యాత్రలో భాగంగా గ్రేటర్‌విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని 26వవార్డులోని ఎన్‌జిజిఓఎస్ కాలనీలో స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించిన జివిఎంసి స్కూల్‌ను వైఎస్సార్‌సిపిప్రజా ప్రతినిధులుప్రారంభించారు. అనంతరం మాధవధార నుంచి భారీ ఎత్తున బైక్‌ర్యాలీనిచేపట్టారు. వేలాది బైక్‌లతో సామాజిక సాధికార బస్సు యాత్ర కైలాసపురం వద్దఇన్ ఆర్బిట్ మాల్‌స్థలంలో ఏర్పాటు చేసిన బహిరంగ భ వద్దకుచేరుకుది. ఉప ముఖ్యమంత్రి బూడిముత్యాలనాయుడు, మంత్రి మేరుగ నాగార్జున, ఎరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వ విప్‌కరణం ధర్మశ్రీ, వెస్సార్‌సిపి ఉత్తరాంధ్ర రీజినల్‌కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ జగ్గుపల్లిసుభద్ర, గ్రేటర్ విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకెరాజు హాజరయ్యారు.అభివృదిలి, సంక్షేమంకోసం దేశంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నసిఎం జగన్ ఒక్కరేనని డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు,రైతుల ఉణాలను మాఫీచేస్తానని చంద్రబాబు మోసం చేస్తే, జగన్ ఇచ్చిన హామీ మేరకుదఫదఫాలుగా మాఫీచేస్తున్నారన్నారు. నాడునేడు ద్వారా అభివృద్ధి పనులను చేస్తున్నారని, అవ్వా, తాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3 వేలకు పెంచి అందిస్తున్నఘనత జగన్ దేనని ఉద్ఘాటించారు. ఆరోగ్యశ్రీకిచ్చే మొత్తంను సిఎం జగన్ రూ.25 లక్షల మేరకు ఫ్రీ కుటుంబ ఆరోగ్యం పట్ల తనచిత్తశుద్దిని చాటి సాహసోపేతనిర్ణయాలను తీసకుంటున్నారన్నారు. విశాఖనార్త్‌లో వైసిపి అభ్యర్థి కెకెరాజును వచ్చే ఎన్నికల్లో గెలిపండచడంతో ద్వారా జగన్‌ను సిఎంగాచేసుకోవాలని ముత్యాలనాయుడు పిలుపునిచ్చారు.

-మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతు దేశంలో ఇప్పటి వరకు ఏరాష్ట్రంలో ను సామాజిక సాధికారత సాధ్యంకాకపోగా, రాష్ట్రచరిత్రలో ఎన్నడూ లేనివిధంగాజగన్‌పాలనలో సామాజిక సాధికార విప్లవం సాధ్యమయ్యిందన్నారు.అసమానతలు,అవినీతి,ఆశ్రితపక్షపాతంతో ఎస్సీ, ఎస్టీ,బిసి మైనార్టీలను అవమానించి రాజ్యాంగ బద్ధహక్కులను కాలరాసారని మండిపడ్డారు.

ప్రభత్వ విప్ కరణం ధర్మశ్రీ: ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చేయూతనివ్వాలని సంకల్పించారని,రెండు లక్షల నలభైఆరువే కోట్ల ఖర్చు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తప్పితే మరెవరూ లేరని వాఖ్యానించారు. 133 కుఆలు ఉంటే వాటినిక్రోడీకరించి56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి సంక్షేమం అందిస్తున్నారన్నారు.

**– నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**

విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ గతంలో ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలనుఓటు బ్యాంక్‌లుగా మాత్రమే పరిగణించారని,సిఎంజగన్ సముచితస్థానం కల్పించి కేబినెట్‌లో చోటుతోపాటు ఉపముఖ్యంత్రి పదవులు,కార్పొరేషన్‌చైర్మన్‌ల పదవులుకట్టబెట్టి ఆత్మగౌరవం పెంచారన్నారు.వెనుకబడిన వర్గానికిచెందిన గృహిణినైన తనను విశాఖవంటి మహానగరానికి మేయర్‌ను చేసారంటే సిఎం జగన్ ఏస్థాయిలో సామాజికవిప్లవం తీసుకువచ్చారో అర్థం చేసుకోవచ్చునన్నారు. నాడు నేడుతోవిద్యా రంగంలోను ఆరోగ్యశ్రీ, జగనన్న సురక్ష వంటి పథకాలతో ఆరోగ్య రంగంలోను పెద్దఎత్తునమార్పులు తీసుకువచ్చి దేశంలోనే ఇతర రాష్ట్రాలకుస్ఫూర్తిదాయకంగా నిలిపారన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి గెలిపించాలని హరివెంకటకుమారి కోరారు.

**–ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్సీపి సమన్వయకర్త కెకె రాజు**

ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్సీపి సమన్వయకర్త కెకెరాజు మాట్లాడుతూసిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిక్షణం ప్రజాహితం కోసం పరితపిస్తుండడాన్ని చంద్రబాబు, ఆయన తోక పార్టీల అధ్యక్షులు ఓర్వలేక కోర్టుల కేసులపేరుతో అడ్డంకులుసృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఉత్తర నియోజకవర్గంలో అభివృద్ధి పనులను 3,472 కోట్లరూపాయలతో చేపట్టామని,7హాస్పిటల్‌స, 14 స్కూల్స్ నిర్మాణంచేపట్టామని కెకెరాజు వివరించారు.విశాఖలోని ఇన్‌ఆర్బిటల్ మాల్ నిర్మాణం పూర్తయితే స్థానికంగాఉన్న యువత 15 వేల మందికి ఎంసి మాల్‌ద్వారా మూడు వేల మందికి ఉపాధి లభించబోతుందని వివరించారు. జిల్లాపరిషత్‌చైర్‌పర్సన్ జగ్గుపల్లి సుభద్రమాట్లాడుతూ దేశంలో గాంధీ,అంబేద్కర్, పూలే కలలుగన్న సమాజానిన కారం చేసిన నేత జగన్మోహన్‌రెడ్డి ఒక్కరేనని గుర్తుచేసారు.

# ఘనంగా సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ యూత్‌ఫెస్టివల్

7వ పేజీ తరువాయి..

కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంది.విద్యార్థులుతమ సంస్కృతి సంప్రదాయాలను, కళలనుప్రస్ఫుటం చేస్తూ ప్రత్యేక వస్త్రధారణలో ర్యాలీలో పాల్గొన్నారు. సంగీత వాయిద్యాలకు అనుగుణంగా నర్తిస్తూ ఎంతో ఉత్సాహభరితంఆ ర్యాలీలో పాల్గొన్నారు. ఎయు కన్వెన్షన్‌సెంటర్ వద్ద కల్చరల్‌ర్యాలీలో పాల్గొన్న విశ్వవిద్యాలయాల ప్రత్యే ప్రదర్శనను న్యాయనిర్ణేతలు తిలకించారు. అనంతరం ఎయు కన్వెన్షణ్ సెంటర్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ది అసోషియేసన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీ (ఎఐయు) కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తు, ఎయు సమన్వయంతో నిర్వహిస్తుంది. ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఐయు అబ్జర్వర్ మనీష్ జంగ్ర మాట్లాడుతూ ఎఐయు తరుపున విద్యార్థులకు స్వాగతం పలికారు. ఎయు సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. నంది అవార్డుగ్రహీత కె.మహేంద్ర చక్రవర్తి మాట్లాడుతూ కళ సమాజ చైతన్యం కోసమేనన్నారు. తాను ఎయు పూర్వవిద్యార్థినని చెప్పుకోవడానికి గర్విస్తున్నానన్నారు. పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దడానికి కళ ఉపకరిస్తుందన్నారు. ఎయులో గతంలో నిర్వహించినయూత్ ఫెస్టివల్‌లో తాను పాల్గనడం ఆనందంగా ఉందన్నారు.

# మున్సిపల్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి : సిఐటియు

విశాఖసిటీ, జనవరి 6 ప్రభాతవార్త:

మున్సిపల్ కార్మికులు గత 12రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమ్మె డిమాండ్లు పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ కార్మికులపై పోలీసు నిర్బంధం ప్రయోగించడాన్ని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్ర వ్యాప్తి పిలుపులో భాగంగా గ్రాటర్ విశాఖ మున్సిపల్‌కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేయుటకు కార్మికులకు సిద్ధమయ్యారు ప్రభుత్వం తెల్లవారుజామునుండే యూనియన్ నాయకులను కార్యకర్తలను వెళ్ళవద్దని ముందస్తు అరెస్టులు చేసి నిర్భంధించింది. జీవీఎంసీ వద్దకు వచ్చిన కార్మికులను నాయకులు వచ్చిన వారిని వచ్చినట్లు అరెస్టులు చేసి పోలీసు బెరక్స్ కు తరలించారు. జగదాంబ సిఐటియు కారా ్యలయం నుండి జీవీఎంసీ వరకు ప్రదర్శినగా బయల్దేరిన 200 లమంది కార్మికులను యూనియన్ నాయకులు పి.వెంకటరెడ్డి ,సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ లను అరెస్ట్ చేసి మూడువ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూత రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల జీవితాలతోను, ప్రజల ఆరోగ్యంతోను చెలగాటమాడుతుందన్నారని వారు దుయ్యబట్టారు. గత 12 రోజులుగా సమ్మెచేస్తూ ఉంటే వీరి సమస్యలు పరిష్కరించకుండా పోటీ కార్మికులను తీసుకొని వచ్చి బలవంతంగా వారి చేత పనిచేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని , నిర్బంధాల తోటి ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. ఒక వైపు చర్చలకు పిలుస్తూ మరోవైపు పోలీసులను పెట్టి అరెస్టులు చేసి నిర్బంధాలు ప్రయోగించడం సరికాదన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని క్లాప్ డ్రైవర్లకు 18,500 రూపాయలు చెల్లించాలని ఉద్యోగభద్రత కల్పన వంటి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయమంటే ఎందుకుచేయడం లేదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్నాయని ఇటువంటి పరిస్థితులలో వీరి సమస్యలు పరిష్కరించకుండా వీరిని రోడ్డున పడేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపచేయాలని లేకపోతే దీనికి తగిన మూల్యం చెల్లించుకోక ప్రభుత్వం తప్పదని హెచ్చరించారు.

# ఎస్ఐ అభ్యర్థులు 8,9 తేదీల్లో హాజరవ్వండి : డిఐజి

విశాఖ క్రైం- ప్రభాతవార్త

తాత్కాలికంగా ఎంపికైన సివిల్ ఎస్సై ఏపిఎస్పీ ఆర్ఎస్ఐ అభ్యర్థులు ఈనెల 8,9 తేదీల్లో విశాఖ కార్యాల యంలో హాజరుకావాలని డిఐజి హరికృష్ణ ప్రకటనలో పేర్కొన్నారు. ఏపి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుచే విశాఖప ట్నం రేంజ్ పరిధిలో సివిల్ ఎస్సై (పురుషులు, మహిళలు), ఏపిఎస్పీ, ఆర్ఎస్ఐ పురుషులు పోస్టులకు తాత్కాలి కంగా ఎంపికైన అభ్యర్థులు అలాగే ఫిజికల్ మెజర్మెంట్ పరీక్ష, ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యి సర్టిఫికెట్ వెరిఫికెట్ చేయించుకున్న అభ్యర్థులు ఆయా తేదీల్లో ఉదయం 10.30 గం. నుంచి సాయంత్రం 5గం.ల మధ్య ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో వచ్చి అటెస్టేషన్ ఫామ్స్ నింపి, తదుపరి ఉత్తర్వులు స్వీకరించేందుకు హాజరుకావాలని పేర్కొన్నారు.

# వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా ఆళ్ల పైడిరాజు

విశాఖసిటీ , జనవరి 6 ప్రభాతవార్త

కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన చైర్మన్‌గా ఆళ్లపైడిరాజు నియమితులైయ్యారు. ఈ సందర్భంగా శనివారం 89వ వార్డులో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంకి ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా పనిచెయ్యాలని వైఎస్ఆర్‌సీపీ కేంద్ర పార్టీ కార్యాలయం వారి ఆదేశాల మేరకు ప్రియతమ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ప్రమాణస్వీకారం చేసిన పైడ్రాజుకి శుభాకాంక్షలు తెలిపారు.రైతులకు మేలు చేసే విధంగా సంఘం పనిచేయాలని ప్రభుత్వ పరంగా కూడా ఏ సహకారం కావాలన్నా తాను ఉన్నానని చెప్పారు. పార్టీని నమ్ముకుని పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని తెలియజేసారు.సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయంలో అందరికీ సముచిత న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా సంగం సభ్యులుగా ఎన్నికైన బలిరెడ్డి శ్రీనివాసరావు, ఆళ్ల రాఘవేంద్రరావు, ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పైడ్రాజు మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ పరపతి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు సహకార సంఘ: పరపతి సంఘ: సభ్యులు వైఎస్ఆర్‌సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే సిఎం ధ్యేయం

జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు ఆధ్వర్యంలో సామాజిక సాధికార యాత్ర చేపట్టడం జరిగిందని ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి తెలిపారు. బడుగు,బలహీనవర్గాలు, ఎస్సీ,ఎస్టీ,బిసిల అభివృద్ధే ధ్యేయంగా గత నాలుగు సంవత్సరాలుగా విద్య, వైద్యం అన్నిరకాలుగా ఆదుకుంటుంది. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో వైఎస్ జగన్మోహనరెడ్డి అంతటివారు లేరన్నారు. మూడో విడతబస్సు యాత్రను ఇంకా ఆరు నియోజకవర్గాలను ఈనెలాఖరులోపుల నిర్వహిస్తామని, దీనికోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు వైవిసుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 21న పాయకరావుపేట తదితరప్రాంతాల్లో ఈ సామాజికసాధికార బస్సు యాత్ర ఉంటుందని వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకెరాజు మాట్లాడుతూవైఎస్ జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో అన్నిరంగాల్లోను అభివృద్ధిని సాధించారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటు ప్రతి మాటను చేసి చూపించారన్నారు.రాష్ట్రంలో సంపూర్ణ ఆరోగ్యపథకం ఆరోగ్యశ్రీని పెంచి అందరి మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో నగరమేయర్ గొలగాని హరివెంకటకుమారి, వైసిపి నగర అధ్యక్షుడు కోలాగురువులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ మోహన్‌రెడ్డితోనే సామాజిక న్యాయం

విశాఖసిటీ, జనవరి 6 ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సామాజిక సాధికారక యాత్ర కైలసపురం పోర్టుహాస్పిటల్ వద్ద ఇనార్బిట్ మాల్ రోడ్డులో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్‌చైర్మన్ కెకె.రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైఎస్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి మంత్రులు పాల్గొన్నారు. ముందుగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సామాజిక సాధికార యాత్ర యొక్క విశిష్టత వివరించారు. తదుపరి 26వవార్డు ఎన్‌జీజీఓఎస్ స్మార్ట్‌సిటీ నిధులతో అభివృద్ధి చేసిన జీవిఎంసీ స్కూల్ ను అతిథులు ప్రారంభించారు. అనతరం మధ్యాహ్నాం మాధవధార వుడా కోలనీ గ్రాండ్ మిలన్ ఫంక్షన్ హాల్ వద్ద నుండి భారీ బైచ్‌ర్యాలీ మధ్య బస్‌యాత్ర నిర్వహించారు. ఈ ర్యాలీ బహిరంగ సభ వద్దకు వచ్చారు. ఈ బహిరంగ సభ ద్వారా ఈ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి, మహిళలకు చేసిన సామాజిక న్యాయం గురించి వివరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి పాటు రాష్ట్ర మంత్రులు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమరనాథ్, మేరుగ నాగార్జున, ఇతర శాసన సభ్యులు,శాసన మండలి సభ్యులు, మాజీ శాసన సభ్యులు, నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు కార్యకర్తలు , మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రోజువారి ఆహారంలో పోషకాలు భాగం కావాలి

జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త

మనంరోజు తీసుకునే ఆహారంలో పోషకాలు కల్గిన వంటకాలను తప్పనిసరిగా తీసుకోవాలనిప్రముఖ న్యూమట్రిషన్, వెల్నెష్ కన్సల్టెంట్ షీలాకృష్ణస్వామి చెప్పారు. ఈ సందర్భంగా రిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ పండుగసీజన్ సందర్భంఆ తరచుగా వివిధరకాల రుచికరమైన వంటలలో మునిగిపోవడం కనిపిస్తుందని, డెజర్ట్‌లకుఆరోగ్యకరమైన అంశాలను జోడించాలన్నారు. డెజర్ట్‌లకోసం పరిగణించగల మూడు ఉత్తేజకరమైన ఆరోగ్యకరమైన జోడింపులు వెల్లడించారు. బాదం మీ డెజర్ట్‌లకు అద్భుతమైన జోడింపుగా ఉపయోగపడుతుదనీ, వీటిలో విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రోటీన్, రిబోఫ్లావిన్ జింక్ వంటి 15 కంటే ఎక్కువ పోషకాలను గి ఉంటాయన్నారు. బాదం పప్పులు భోజనాల మధ్య ఆకలిని దూరంచేస్తాయన్నారు.ఎల్ డి ఎల్ కొలెస్ట్రీల్‌ను తగ్గించడానికి , మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాదం దోహదం చేస్తుందన్నారు. నోబేక్ ఓట్ మీల్ కుకీలు, డార్క చాక్లెట్‌తో కప్పబడినస్ట్రాబెర్రీలు కూడా తీసుకుంటే మంచిదన్నారు.

# 8న చక్రవర్తి ఏనుగు కథల సంపుటి ఆవిష్కరణ

విశాఖసిటీ, జనవరి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) విశాఖ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన సాయంత్రం ఆరు గంటలకు విశాఖ పౌరగ్రంథాలయంలో ప్రముఖ బాలల కథా రచయిత ఎస్.హనుమంతరావు రచించిన చక్రవర్తి ఏనుగు కథల సంపుటి ఆవిష్కరణ జరుగుతుందని అరసం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి, ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. ప్రముఖ విశ్లేషకుడు గరిమెళ్ళ నాగేశ్వరరావు పుస్తకాన్ని సమీక్షిస్తారని తెలిపారు. ఈ సభకు కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

# పేపర్ ఆధారిత ప్యాకేజింగ్‌ను ఆవిష్కరించిన ఐటిసి సన్‌ఫీస్ట్

జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త

ఐటిసి సన్‌ఫీస్ట ఫార్మ్‌లైట్‌అనేది ఐటిసి ఫుడ్స్ నుంచి ఆరోగ్యమకరమైన బిస్కెట్ల శ్రేణి, 100 శాతం వెలుపలి పేపర్‌బ్యాక్ ప్యాకేజింగ్‌లో, తను కొత్తగా అందిస్తున్న సన్‌ఫీస్ట ఫార మ్‌లైట్ డైజెస్టివ్ బిస్కెట్ ఫ్యామిలిప్యాక్‌ను విడుదలచేసింది. ప్యాకేజింగ్ విధానంలో పరిశ్రమలోనే మొదటి ఆవిష్కరణగటా, ఈ చర్య బిస్కెట్ విభాగంలో బ్రాండ్‌ను ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచేలా చేసిందని ఆ సంస్థప్రతినిధిఆలీహారీష్ షేర్‌చెప్పారు. సన్‌ఫీస్ట ఫార్మ్‌లైట్ పరిశ్రమలో 100 శాతం వెలుపలి పపర్‌పాపర్ ప్యాకేజింగ్‌ను స్వీకరించిన మొదటిబ్రాండ్‌గా నిలిచిందన్నారు. డిజూన్ అంశాలను అన్నింటిని ఎంతో జాగ్రత్తగా ఏర్పాటు చేశామని, పేపర్ ప్యాకేజింగ్ అనేది వినియోగదారుస్నేపూర్వకంగా, చపులకు ఆకర్షనీయంగాను, సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ సరికొత్త ఆవిష్కరణ ప్లాస్టిక్‌ను తగ్గించడంతో బ్రాండ్ చేసే ప్రయత్నానికి అనుగుణంగా ఉంటుందన్నారు.

# చిల్కాను సందర్శించిన వైస్ అడ్మిరల్



విశాఖసిటీ , జనవరి 6 ప్రభాతవార్త

ఈఎన్‌సీ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ,సంధ్యారావు పెంధార్కర్ భువనేశ్వర్‌లోగల చిల్కా సందర్శంచారు. భువనేశ్వర్ రెండు రోజుల పర్యాటనలో భాగంగా వారు అగ్నివీర్ల శిక్షణకు సంబంధజంచిన వివిధ అంశాల పై సమకాలిన శిక్షణను , మౌలిక సదుపాయాల వృద్ధి ప్రణాళికలపై అడిగితెలుసుకున్నారు. రాణాలో చేపడుతున్న పలు హరితహారం కార్యక్రలపై కూడా అడిగారు. కార్యక్రమంలో చిల్కాలక్ష అధికారులు, నావికులు, డిఎస్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు వైఎస్ జగన్

## - రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏ విషయంలోనైనా కమిట్ అయ్యారంటే ఆ సంక్షేమ ఫలాలు,అభివృద్ధి ఫలాలు తప్పక ప్రజలకు తప్పక అందుతాయన్న విషయం రాష్ట్రప్రజలకు తెలుసునని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. చేతలనాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ఉండడంతో ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు.

# 'పెన్షన్ల' మంజూరు నిరంతర ప్రక్రియ..!

## పంపిణీ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



కొయ్యూరు, జనవరి6, ప్రభాతవార్త

గతప్రభుత్వాల మాదిరిగా కాకుండా అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ పెన్షన్ మంజూరుచేస్తూనే ఉంటామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉంటుందని పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. శనివారం మండలకేంద్రంలో నూతనంగా పెంచిన పెన్షన్లను ఆమె పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ–మండలానికి 68కొత్తపెన్షన్లు మంజూరయ్యాయన్నారు. పాడేరు నియోజకవర్గంలో నూతనంగా 236పెన్షన్లు మంజూరయ్యాయని ఆమె వివరించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమపథకాలు అమలుచేస్తున్న ఘనత వైసిపిదేనన్నారు. దీనికి సాక్ష్యమే ఇప్పుడు నూతన పెన్షన్లు మంజూరవడమేనన్నారు. మండలంలో 7,757మందికి వైఎస్ఆర్ పెన్షన్ అందజేస్తున్నట్టు తెలిపారు. మండలానికి రూ.2కోట్ల36లక్షల పెన్షన్‌రూపంలో ప్రభుత్వం అందిస్తుందని, ఏడాదికి రూ.28.35కోట్లు అందిస్తుందని తెలిపారు. హామీలు ఎన్నికలకే పరిమితంచేసి, ఎన్నికల్లో గెలిచిన తరువాత వాటిని అమలుచేయలేని ప్రభుత్వాలే ఇప్పటివరకు చూసామని, తొలిసారిగా ఇచ్చిన ప్రతీహామీని అమలుచేసినటువంటి ఏకైక నాయకుడు జగన్ అన్నారు. ప్రభుత్వాలు,నాయకులు ప్రజలకు సేవకులుగా ఉండాలేతప్పా, పాలకులుగా కాదని జగన్ నిరూపించారన్నారు. పేదలపక్షాన నిలవడంకోసం పెత్తందారులతో యుద్ధం చేస్తున్నారని, దానికోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, ట్రైకార్ డైరెక్టర్ సుమర్లసరస్వతి, జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్లు రీమెలగంగాధర్, నీలాపుసూరిబాబు, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, పిఎసిఎస్ చైర్మన్ సుమర్లసూరిబాబు, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, మండలమహిళా అధ్యక్షురాలు సడ్డాసావిత్రి, సర్పంచులు నత్తూరుశోభన్, సుర్ల చంద్రరావు, శేఖర్, కోడారాజుబాబు, కోడాచినతల్లి, ఉపసర్పంచ్ సత్యవతి, మాదలచిన్నా, ఎంపిటిసి పొడుగురత్నం, సడ్డామల్లేశ్వరి, సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, కొర్రాతిరుపతి, రామరాజు, ఎంపిడిఒ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు, మండలాధికారులు, సచివాలయసిబ్బంది, వైసిపినేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ఆడుదాం..ఆంధ్రా' గ్రామీణ క్రీడాకారులకు వరం..!

## టీషర్టులు పంపిణీలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

కొయ్యూరు, జనవరి6, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన 'ఆడుదాం..ఆంధ్ర' కార్యక్రమం గ్రామీణక్రీడాకారులకు ఒక వరం వంటిదని, తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఒక సదవకాశమని పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం మండలంలో ఆడుదాం..ఆంధ్ర టీషర్టులను ఆమె ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ–గిరిజన ప్రాంతంలో నిరంతరం క్రీడలు ఆడుతున్న యువతను చూస్తున్నామని, వారి ప్రతిభను నిరూపించుకునేందుకే వేదికలు లేవని, దీనికోసం చాలామంది ఇబ్బంది పడుతున్నారని, అటువంటి వారికి ఆడుదాం ..ఆంధ్ర ఒక మంచి వేదిక అన్నారు. ఆడుదాం ఆంధ్రలో ప్రతీఒక్కరూ పాల్గొని, రాష్ట్రస్థాయి బహుమతులు పాడేరు నియోజకవర్గం నుండి పొందాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, ట్రైకార్ డైరెక్టర్ సుమర్లసరస్వతి, జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్లు రీమెలగంగాధర్, నీలాపుసూరిబాబు, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, పిఎసిఎస్ చైర్మన్ సుమర్లసూరిబాబు, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, మండలమహిళా అధ్యక్షరాలు సడ్డాసావిత్రి, సర్పంచులు నత్తూరుశోభన్, సుర్ల చంద్రరావు, శేఖర్, కోడారాజుబాబు, కోడాచినతల్లి, ఉపసర్పంచ్ సత్యవతి, మాదలచిన్నా, ఎంపిటిసి పొడుగురత్నం, సడ్డామల్లేశ్వరి, సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, కొర్రాతిరుపతి, రామరాజు, ఎంపిడిఒ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు, మండలాధికారులు, సచివాలయసిబ్బంది, వైసిపినేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగనవాడీ దీక్షా శిబిరానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

తమకు ఉద్యోగభద్రత కల్పించాలంటూ, నెలవారీవేతనం రూ.26వేలకు పెంచాలంటూ గతకొన్నిరోజులుగా వివిధ రూపాలలో నిరశన కార్యక్రమాలు చేపడుతున్న మండలకేంద్రంలోని అంగనవాడికార్యకర్తల దీక్షాశిబిరం వద్దకు శనివారం పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి వెళ్లారు. ఈ సంధర్భంగా తమ డిమాండ్లను పరిష్కరించడానికి తగుకృషి చేయాలంటూ ఎమ్మెల్యేభాగ్యలక్ష్మిని అంగనవాడికార్యకర్తలు,హెల్పర్లు కోరారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ–అంగనవాడిసమస్యల పరిష్కారానికి వైసిపిప్రభుత్వంలో సానుకూల చర్చలు సాగుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు,అంగనవాడియూనియన్‌నేతలు అప్పలనాయుడు, సూరిబాబు, అచ్చియమ్మ. ముత్యాలమ్మ ,జిపిరమ్యలత పలువురు అంగనవాడివర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

# మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు..జగన్‌రెడ్డినే..!

## రత్నంపేటలో బాబు షూరిటి..భవిష్యత్ గ్యారంటీలో టిడిపి నేతలు

కొయ్యూరు, జనవరి6, ప్రభాతవార్త




రానున్న ఎన్నికల నేపథ్యంలో వైసిపి గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ ఎమ్మెల్యేలను మార్చు తుందని, నిజానికి మార్చాల్సి ంది ఎమ్మెల్యేలనుకాదు, జగన్ రెడ్డినేనని టిడిపినేతలు అభిప్రాయ పడ్డారు శనివారం మండలంలోని రత్నంపేట పంచాయి తీలో 'బాబుషూరిటి..భవిష్యత్‌గ్యారంటి' కార్యక్రమాన్ని టిడిపి మండల ప్రధానకార్యదర్శి తోటదొరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకటసురేష్‌కుమార్ హాజరై ఈ సంధర్భంగా మాట్లాడుతూ–వైసిపి అధికారంలోనికి వచ్చాక రూ.3వేల పెన్షన్ ఇస్తానని చెప్పి, అధికారం పోయేముందు రూ.3వేలు ఇస్తున్నారన్నారు. 45ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చెప్పిన జగన్‌రెడ్డి, ఆ హామీ ఎక్కడుంది?అని ప్రశ్నించారు.ప్రతీఏటా జనవరినెలలో జాబ్‌క్యాలండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్‌రెడ్డి, ఆ జాబ్‌క్యాలండర్ ఎక్కడని? టిడిపినేతలు ఎద్దేవాచేసారు. 2019ఎన్నికలకు ఓట్లు అడగడానికి వెళ్లేముందు మద్యంషాపులు లేకుండా చేస్తానని చెప్పిన జగన్‌రెడ్డి ఈరోజు ఏ మొహంపెట్టుకుని ఓటుకల అడగడానికి వెళ్తారో? చెప్పాలని డిమాండ్‌చేసారు. ఎమ్మెల్యేలను, ఎంపిలుగా, ఎంపిలను ఎమ్మెల్యేలుగా మారిస్తే గెలవరని, ఈరోజు ఆంధ్రరాష్ట్రప్రజలు జగన్‌నే మార్చాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపినేతలు పాడేరునియోజకవర్గ బిసిసెల్‌కార్యదర్శి ఏలూరురత్నం, మహిళాకార్యదర్శి గర్రంగి రాజేశ్వరి, మండలబిసిసెల్ అధ్యక్షుడు పక్కుర్తికృష్ణ, నియోజకవర్గ రైతుసంఘం అధ్యక్షుడు కొంతిలి వెంకటప్రసాద్, మండలటిఎన్‌ఎస్‌ఎఫ్ ప్రధానకార్యదర్శి బూదరాళ్లపండు తదితరులు పాల్గొన్నారు.

# సింగంపల్లి బాలికోన్నత ఆశ్రమపాఠశాలలో సంక్రాంతి సందడి

## భావితరాలకు పండుగల విశిష్ఠత తెలియాలి : హెచ్‌ఎం పి.సుబ్రమణ్యేశ్వరి

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం సింగం పల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో శని వారం సంక్రాంతి సందడి జరిగింది.



భావితరాలకు పండు గల విశిష్టత తెలియాలనే ఉద్దేశ్యంతో సంక్రాంతి పండుగ పద్ధతులతో పాఠశాల ఆవర ణ లో నిర్వహించడంజరిగిందని ప్రధా నోపాద్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి తెలిపారు. విద్యార్థినులు అంద రూ ఐక్యంగా రంగులుతో ముగ్గులు, గొబ్బమ్మలు, బోగిమంటలు వేసారు. విద్యానిలయంలో ఒక్కసారిగా పండుగ వాతావరణం ఏర్పడింది, విద్యార్థినులు కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మామిడి ఆకుల తోరణాలు,ముగ్గులు మధ్య బోగిమంటలు ప్రక్కనే చెరుకుగడలు వాటి చుట్టూ సాంప్రదాయ దుస్తులుతో కోలాటం, గిరిజన సాంప్రదాయ నృత్యాలుతో సాగింది. 246 మంది విద్యార్థినులు, ఉపాద్యాయులుతో ఆనందంగా గడిపారు. ఇంటివద్ద జరిగే పండుగ కంటే ఇంటిని మైమరపించేలా పండుగను జరుపకున్నామని విద్యార్థినులు చెప్పే మాటల్లో ఆనందానికి అవధులు లేవు. ఉపాద్యాయులు, విద్యార్థినులు కలిసి మెలసి కుటుంబసభ్యులుగా పండుగను జరుపుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి, డిప్యూటీ వార్డెన్ వి.సత్యవతి, ఉపా ద్యాయులు వంతు లక్ష్మీబాయి, శాంతిపాప, స్రవంతి, సత్యవతి, గౌతమీదేవి, కె.వరలక్ష్మి, ప్లారెన్స్‌మణి, రాజ్యలక్ష్మి, జాస్మిన్, సిఆర్టీలు నూకరాజు, లక్ష్మి, లావణ్య, కుమారి, సిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు.

# ఇరుముడితో విజయవాడకు బయలుదేరిన భవానీలు

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం జెడ్డంగి దుర్గాదేవి ఆలయంలో శనివారం భవానీ దీక్షాపరులుతో కిక్కిరిసిపోయింది. మండల, అర్ధమండల దీక్షలను చేపట్టిన బనదీక్షాభక్తులు విరుముడి దారణకు అన్ని గ్రామాలు నుండి కుటుంబ సమేతంగా తరలివచ్చారు. గురుభవాని తోట సూరిబాబు పూజలను చేయించి భవానీ దీక్షపరులకు పూలమాలలను వేసివిరుమడి సంచెలో బియ్యం, జాకిట్టు, పసుపు, కుంకుమ, అగరవత్తులు,వట్టివేర్లు, కొబ్బరికాయ, ఆవునెయ్యిని కొబ్బరికాయ మద్యలో నింపి సీలువేసి వాటినన్నంటిని విరుముడిలో ఉంచి దీక్షపరుల శిరస్సుపై గురుభవాని ఉంచడం జరుగుతుంది. విజయవాడ వెళ్ళి కొండపై జరిగే చండీయాగం వద్ద విరుముడిని సమర్పించే వరకూ అతిపవిత్రంగా అమ్మవారిగా భావించి విరుముడిని చూసుకోవాలని గురుభవాని సూరిబాబు భవానీలకు సూచించారు. భవానీ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది.లబ్బర్తి గ్రామ దుర్గాదేవి ఆలయంలో బవానీలకు విరుముడిలను గురుభవాని మాడెం కళ్యాణం ఏర్పాటు చేసారు. విజయవాడ, శ్రీశైలం, ద్వారకాతిరుమల యాత్రలకు ఏర్పాటు చేసుకున్న బస్సులో 150 మంది భవానీలు, కుటుంబసభ్యులు తరలివెళ్ళారు.

# లాగరాయిలో ఇళ్ళు కాలిపోయిన గిరిజన కుటుంబాలకు వైద్యసిబ్బంది సహకారం

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామానికి చెందిన పొట్టబోయిన మారయ్య, పొట్టబోయిన నూకరాజులకు చెందిన తాటాకు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గత నెల 28 తేదీ సర్వం కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారు. శనివారం లాగరాయి పిహెచ్‌సి వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు సంయుక్తంగా రూ.6,200లు నగదు, బట్టలను పిహెచ్‌సి డా.ఉషశ్రీ రెండు కుటుంబాలకు అందించారు. ఈకార్యక్రమంలో డా.ఉషశ్రీ, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, ఎల్‌టి విశ్వారెడ్డి, యం.నాగేశ్వరరావు, పార్మాసిస్ట్ యం.అర్జున్‌కుమార్, హెచ్‌వి చిన్నయ్యమ్మ, ఎఎన్‌ఎమ్‌లు డి.మంగరాజు, కె.విలక్ష్మి, పి.లక్ష్మమ్మ,కె.వరహాలు, యుడిసి మణిదీఫ్, ఆశవర్కర్లు బి.అమ్మాజీ, సిహెచ్.సూర్యకుమారి పాల్గొన్నారు.

# ఎస్మా ప్రయోగించినా తగ్గేదేలా...అంటున్న అంగన్వాడీలు

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త



తమకు కల్పించాల్సిన కనీస సమస్యలు కోసం పోరాడుతుంటే పరిష్కరించకుండా ఎస్మాను ప్రయోగించి భయపెట్టాలని ఎస్మాని ప్రయోగిస్తే తగ్గేదేలా అంటూ అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండల అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు చిన్నికుమారి, మండల కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. నిర్బందాలతో ఉద్యమాలను ఆపలేరన్నారు. శనివారంతో రాజవొమ్మంగి మండలకేంద్రంలో చేపట్టిన దీక్షలు 26 రోజుకు చేరాయి. దీక్షా శిబిరం వద్ద 26 అంకెలో కూర్చొని నిరసనలు తెలిపారు. దీక్షలకు హిజ్రాలు మద్ధత్తుని ఇచ్చారు. అంగన్వాడీలు అమ్మవారి అవతారంలో వేషదారణలో పూనకాలతో ఊగారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు నాయకులు పుట్టా రామరాజు, టి.శ్రీను, గిరిజన సంఘం నాయకులు కుంజం జగన్నాధంలు డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సత్యవతి, నూకరత్నం, కె.లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, రమణ, రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# మిషను ద్వారా ఓటు వేసే కార్యక్రమ అవగాహన కార్యక్రమాలు



రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల బడదనాంపల్లి, కొండపల్లి అమ్మిరేకుల, అప్పలరాజుపేట, శరభవరం గ్రామాల్లోగల ఓటు వేసే పోలింగ్ బూత్ కేంద్రాలు వద్ద శనివారం మిషను ద్వారా ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలనే పద్ధత్తులపై మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి పర్యవేక్షణలో సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, విఆర్వో రామదాసు, త్రినాధ్, బి.యల్.ఓలు, ఓటర్లు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీకి డుమ్మా కొట్టిన కార్పొరేటర్లు

విశాఖసిటీ జనవరి 6 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పింఛన్లు పంపిణీ ఉత్సవంకు దక్షిణ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేతో పాటు ఇద్దరు కార్పొరేటర్లు మాత్రమే పాల్గొన్నారు. నియోజకవర్గంలో తొమి మ్మిది మంది కార్పొరేటర్లు ఉండగా వారు పాల్గొపోవడంపై నియోజకవర్గ ప్రజలు ముక్కున వేలు వేసుకున్నారు. ఎమ్మెల్యే పై కార్పొరేటర్లుకు ఉన్న వ్యతిరేఖత చాపక్రిందనీరుల జారుతూ పింఛన్లు పంపిణీ సమయంలో బయటపడింది. దీంతో ఎమ్మెల్యేకి కార్పొరేటర్లుకు మధ్య దూరం ఎంత ఉందో అని కార్యకర్తలు అనుకుంటున్నారు. వీరి మధ్య ఉన్న వ్యతిరేఖత పింఛన్లు పంపిణీలో స్పష్టంగా కనబడిందని వారు చెవులుకొరుకుంటున్నారు.

# పోర్టు కాలుష్యానికి చెక్:



## -విశాఖ పోర్టుచైర్మన్ అంగముత్తు

జగదాంబ, జనవరి 6, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టులో వాతావరణ కాలుశ్యానికి గురికాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు విశాఖపట్నం పోర్టు చైర్మన్ అంగముత్తు శనివాం ఉదయం పోర్టులోని వెస్ట్‌బెర్త్‌లు, ఈస్ట్ ఆఫ్ బెర్తులను క్షుణ్ణంగా ఆయన పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేసారు. విశాఖపట్నం పోర్టుకు వివిధ కార్గోలలో వాణిజ్య నౌకలు వస్తుంటాయి. ఎక్కువగా బల్క్ కార్గోలు ఎగుమతులు, దిగుమతుల పనులు కోసం రావడంతో పోర్టులోని పరిసరాలు కాలష్యానికి గురికాకుండా ఉండేందుకు ఉవంటి చర్యలు తీసుకోవాలి, ర్టులోని మరింత మౌళిక వసతులు కల్పించడానికి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పోర్టుచైర్మన్ రకంగముత్తుతోపాటు ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్,సిఐఎస్‌ఎఫ్ కమాండెంట్, పోర్టు సిఎంఇ అండ్ డిప్యూటి కన్జర్వేటర్, పోర్టు అధికారులు, సిహెచ్‌డి సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి నూతన గెలాక్సీ ఎస్‌సిరీస్

జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త

విప్లవాత్మక మొబైల్ అనుభవం, జీవిస్తున్న, కనెక్ట్ అవుతున్న , సృష్టించే విధానాన్ని సమూలంగా మార్చడానికి రూపొందించబడిన తాజా గెలాక్సీ ఆవిష్కరణలతో నూతన మొబైల్ రాబోతుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్ ఇంకా అత్యంత తెలివైన మొబైల్ అనుభవం కోసం అధికప్రమాణాన్ని సెట్ చేస్తుందన్నారు. ఈనెల 17న శాంసంగ్, ఎలక్ట్రానిక్స శాన్‌జోస్‌లో అన్‌ప్యాక్డ్‌ని నిర్వహిస్తుందన్నారు. తాజా ప్రీమియం గెలాక్సీ ఆవిష్కరణలను చేస్తున్నప్పుడు ఎఐ ఆధారితమైన సరికొత్త మొబైల్ అనుభవాన్ని ఇది అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం సాంసంగ్ సాంసంగ్‌డాట్‌కామ్, శాంసంగ్ నూస్‌రూమ్ ఇండియా , శాంసంగ్‌యు ట్యూబ్ ఛానెల్‌లో ప్రత్య ప్రసారం చేయబడుతుందన్నారు.

# అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మాచట్టాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలి



విశాఖసిటీ జనవరి 6 ప్రభాతవార్త

అంగన్వాడీల సమ్మె ప్రారంభమై నేటికి 26 రోజుల అయినా ప్రభుత్వం స్పందించినందుకు నిరసనగా శనివారం నుండి 24 గంటల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. రాత్రులు కూడా టెంట్ వద్ద ఉండాలని నిర్ణయించామని అంగన్వాడీలు తెలిపారు. పోరాడుతున్న తమ పట్ల ప్రభుత్వం చాలా కర్కశంగా వ్యవహరించిందని తమ న్యాయమైన పరిష్కరించాల్సింది పోయి ఎస్మా ప్రయోగిచడం అన్యాయం అని వారు ఆవేదన వ్యక్తంచేసారు. ఈ దీక్షలన్ని ప్రారంభిస్తూ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు అయోధ్య మాట్లాడుతూ తక్షణం ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, అంగన్వాడీలతో భుజం భుజం కలిసి పోరాటం చెయ్యడానికి స్టీల్ ప్లాంట్ ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. దీక్షను ప్రారంభిస్తూ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బి.పద్మ మాట్లాడుతూ జగన్ మొండి వైఖరి విడనాడాలని డిమాండ్ చేసారు. ఈ దీక్షలో అర్బన్ ప్రాజెక్టు అధ్యక్ష , కార్యర్శులు ఏ.నూకరత్నం, ఎం.వెంకటలక్ష్మి, ఏఐటియూసీ నాయకులు పి.శ్యామల, ఇఫ్ట్ నాయకులు రామలక్ష్మి, ప్రాజెక్టు నాయకులు సుజాత, సంతోషి ,కనకమహాలక్ష్మి, పద్మ,పార్వతి దేవి పాల్గొన్నారు.

# రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది

## బుద్ధ నాగ జగదీష్



విశాఖసిటీ జనవరి 6 ప్రభాతవార్త

వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలని ,మన రాష్ట్రాన్ని ఈ సైకో పాలన నుండి కాపాడుకోవడానికి ప్రజలందరూ ముందుకు రావాలని , జగన్‌రెడ్డి అవినీతి అక్రమాల నుండి తుద ముట్టించేందుకు మన అందరి బాధ్యత అని రా కదిలిరా తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజలను చైతన్య పరచడానికి ముందుకు వస్తున్నారని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మజీశాసన మండలి సభ్యులు బుద్ధ నాగజదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. కులాల పేరుతో జగన్‌రెడ్డి ప్రజలను విడగొడుతున్నారని రానున్న ఎన్నికల్లో మరల ముఖ్యమంత్రి పదవిచేపట్టడానికి అనేక కుట్రలో కుతంత్రాలతో సోషల్‌మీడియా వైసీపీ గ్రూప్‌లు పెట్టి ,ప్రతిపక్ష పార్టీల కుటుంబసభ్యులను తెలుగుదేశం పార్టీలో బలమైన నాయకులను టార్గెట్ చేస్తూ బడుగు బలహీన వర్గాల మహిళలను మానప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలకు భద్రత లేకుండా పోయిందని పోలీసులను అడ్డం పెట్టుకొని బాధితులపైనే తిరిగి అక్రమ కేసులు బనాయిస్తున్నారని , బీసీ, ఎస్సీ,ఎస్టీ, ముస్లిం మైనార్టీలు దగాపడారని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తంచేసారు. ప్రభుత్వ ప్రైవేటు భూములు తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్బాలుచేస్తూన్నారని దీనికి సిఐడి అధికారులు సహకరిస్తున్నారని రాష్టంలో లాండ్ ఆర్డర్ గతి తప్పిందని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. వీటన్నిటి నుండి ప్రజలకు రక్షణగా ఉండాలంటే మరలా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు రావాలని నాడు ఎన్టీఆర్ పిలిపిచ్చిన రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది తిరిగి చంద్రబాబు రా కదిలిరా అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో చేపట్టారని కనిగిరి సభలో వైసీపీ ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనపడిందని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గోఅన్నరని నాగజగదీష్ అన్నారు.

# గుడివాడ అమర్ నటనకి అవార్డు ప్రకటించాలి

## ఉత్తరాంధ్ర వైసీపీ నేతల తక్షణమే వైసీపీ కి రాజీనామాచేయాలి రాజీనామాలు చేయని వారు ఉత్తరాంధ్ర ద్రోహులు దాడి వీరభద్రరావు ను సత్కరించిన బి.వి.రామ్

విశాఖసిటీ జనవరి 6 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రకు చెందిన వైసీపీ నాయకులు ఆపార్టీకి రాజీనామా చేసి బయటికి రాకపోతే ఉత్తరాంధ్ర ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు.శనివారం అనకాపల్లిలో దాడి వీరభద్రరావు నివాసంలో వ్యాఖ్యానించారు. తక్షణమే వైసీపీ లో ఉన్న ఉత్తరా ంధ్ర నాయకులందరూ ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రజల మనసులను గెలుచుకోవాలి అన్నారు. సీనియర్ నాయకుడు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తమ ఇద్దరు కుమారులు దాడి జైవీర్, దాడి రత్నాకర్, కుటుంబసభ్యులు, అనుచరులతో సహా వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. ఈ నేపథ్యంలో దాడి వీరభద్రరావు ను తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ శనివారం కలుసుకుని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాడి వీరభద్రరావు వంటి నాయుకులు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యంగా ఉత్తరా ంధ్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కుటుంబంతో సహా వైసీపీ రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలోకి రావడం గొప్ప విషయం అన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ప్రతి ఒక్క వైసీపీ నాయకుడు దాడి బాటలోనే పయనించి ఆపార్టీ నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. గుడివాడ అమర్ నటనకి నందీ అవార్డు ప్రకటించాలని రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే టికెట్ దక్కదని దాదాపుగా ఖరారైన పరిస్థితులలో ఏ ఒక్క వైసీపీ నాయకుడు గాని కార్యకర్త గాని అమర్‌కు అనుకూలంగా మాట్లాడడం లేదన్నారు. రాష్ట్రం ఇప్పుడు కనీసం నిలబడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి అవసరమని చెప్పారు. ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా రాష్ట్ర భవిష్యత్తు కోసం పాటుపడాలని సూచించారు,

# ఐదుగురుపై బైండోవర్ కేసులు నమోదు : ఎస్ఐ వెంకయ్య

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త

సంక్రాంతి నేపద్యంలో ముందస్తులో భాగంగా శనివారం రాజవొమ్మంగి గ్రామానికి చెంది గతంలో కోడిపందాలు ఆడుతూ పట్టుబడిన ఐదుగురుపై ఒక బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగిందని రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య శనివారం తెలిపారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I **Anish Pasila** residing at Flat No.401, KSR Paradise Apt, Satavahana Nagar, Kurmmana palem, Visakhapatnam 530046 have changed my name to **Enosh Robinson Pasila** dated 04-01-2023 before notary K.V Brahmam.
(Ro.No.43521)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం**
విశాఖపట్నం జిల్లా

**ఆర్.సి.నెం : సి3/08/2022, తేది.06.01.2024**
**సెల్ నెం.9885054588 / 9959446669**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్, సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలములు ప్రకటన**

శ్రీ స్వామి వారి కొండ పైన, కొండ దిగువ మరియు వివిధ ప్రదేశములలో గల వివిధ తోటలు ఫలసాయమును **జనవరి-2024 నుండి డిసెంబర్-2026** వరకు మూడు సంవత్సరముల కాలపరిమితికి అనుభవించు హక్కునకు **తేది.22.01.2024** బహిరంగ వేలం నిర్వహించబడును.

మరియు శ్రీ స్వామి వారి దేవస్థానమునకు చెందిన వివిధ రకములైన లైసెన్స్ హక్కులు అనగా (1) భక్తుల పాదరక్షలు (జోళ్ళు స్టాండ్) భద్ర పరచుకొనుటకు (2) భక్తులకు టీ, కాఫీ లను మిషన్ ద్వారా విక్రయించుకొనుటకు మరియు కొండ దిగువ శ్రీదేవి కాంప్లెక్స్ నందు గల షాపులు 1,7,11,12,13 & 14 మరియు పురూరవ బిల్డింగ్ నందు గల షాప్ నెం.33, 42 షాపులు మరియు విశాఖపట్నం ప్రహ్లాద కళ్యాణ మండపం నందు గల షాపు నెం.5 లైసెన్సు హక్కులకు, రెండు మరియు మూడు సంవత్సర కాలపరిమితికి నిర్వహించుకొనే లైసెన్స్ హక్కునకు ఆసక్తి గల పాటదారులు www.apeprocurement.gov.in (or) https://tender.apeprocurement.gov.in లో **తేది.08.01.2024 ఉదయం 11.00 గం॥ల నుండి తేది.22.01.2024 మధ్యాహ్నం గం॥ 1:00 ల వరకు** డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు **తేది.22.01.2024 మధ్యాహ్నం గం॥ 3:00 ల లోగా** ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను. సీల్డ్ టెండర్ షెడ్యూలు కొరకు **తేది.18.01.2024 ఉ॥ గం.11.00 ల నుండి తేది.20.01.2024 సా॥ గం. 5:00 ల వరకు రూ.500/- లు** చెల్లించి కొనుగోలు చేసుకొనవలెను మరియు **తేది.23.01.2024 ఉదయం 11.00 గం॥ల** నుండి కొండ దిగువ విజయ రామరాజు కళ్యాణ మండపము నందు బహిరంగ వేలము నిర్వహించబడును. టెండర్ బాక్స్ నందు **తేది.23.01.2024 ఉదయం గం॥ 9.00 ల నుండి 11.00 గం.ల** లోపున సీల్డ్ టెండర్లు చేయవలెను. అనంతరము బహిరంగ వేలము జరపబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల యందు సంప్రదించవచ్చును.

కార్యనిర్వహణాధికారి



**శ్రద్ధాంజలి**



**కీ॥శే॥ అనంతలక్ష్మీ గారు**

మంచికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాల్లో చెరగని ముద్రవేసి మాకు మీ ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మిగిల్చి దైవసన్నిధికి చేరి కనులు మూసిన తెరిచినా మీ రూపమే. మిమ్మల్ని మరిచిపోవడం మాకు ఈ జన్మకు సాధ్యం కాదు. మీ తీపి జ్ఞాపకాలు, మధుర స్మృతులు మా మదిలో ఎల్లప్పుడూ మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....

భర్త: కక్కిరాల అప్పారావు ప్రముఖ పారిశ్రామిక వేత్త

కుమారుడు : కక్కిరాల సురేష్ (ఎల్.ఐ.సి ఏజెంట్ భీమా కోటీశ్వరుడు) కోడలు : కక్కిరాల సుహాసిని

మనవడు & మనుమరాండ్రు
కక్కిరాల సాయి అవినాష్, శరణ్య, కాపుగంటి సాయి లహరి, సందీప్

ముని - మనవలు
చిన్మయసాయి, అచ్యుత్‌సాయి విహాన్, సాయి భువన్ తారక్

ఆర్యవైశ్య సంఘం - నక్కపల్లి
కక్కిరాల సురేష్ (అధ్యక్షులు) కొత్త సందీప్ (ప్రధాన కార్యదర్శి)

పెద్దకర్మ : తేది : 07.01.2023 ఆదివారం ఉ॥ 11 గం॥లకు,అనకాపల్లి జిల్లా, నక్కపల్లి పట్టణంలో గల ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్ద ఉన్న మా స్వగృహం నందు జరుగును



## బెల్ట్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

### 294 మద్యం సీసాలు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో బెల్ట్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ డా.రవి శంకర్, ఎస్.బి ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు జరగనున్న ఎలక్షన్స్ దృశ్య బెల్ట్ షాప్స్ విక్రయాలపై టాస్క్ ఫోర్స్ పోలీస్ నిఘా ఉంచారు. ఈ మేరకు శుక్రవారం టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాథ్ రావుఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గాజువాక, దువ్వాడ, ఆనందపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో బెల్ట్ దుకాణాలపై దాడులు చేసారు. ఈ మేరకు 106 వివిధ రకాల క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకొన్నారు. అలాగే శనివారం భీమిలి, పిఎంపాలెం, పెందుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో బెల్ట్ దుకాణాలపై దాడులు చేసి గల పినగాడి గ్రామంలో వున్న ఒక బెల్ట్ షాప్‌పై రైడ్ చేసి 188 వివిధ రకాల క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను సంబదిత పోలీస్ స్టేషన్లలకు అప్పగించారు.

## గంజాయిని రవాణా చేసే ఇద్దరు అరెస్ట్

### - 10 కేజీల గంజాయి స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి రవాణా నియంత్రణకు టాస్క్ ఫోర్స్ పోలీసులు గట్టి నిఘాతో అడ్డుకొంటున్నారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల శుక్రవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాథరావు ఆద్వర్యంలోని సిబ్బంది పట్టుకొన్నారు. నిందితుల నుండి 10 కేజీల గంజాయి రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను టూటౌన్ పోలీసులకు అప్పగించారు.

## గాజువాక ట్రాఫిక్ సిఐగా బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావు

గాజువాక, జనవరి 6,ప్రభాతవార్త



గాజువాక ట్రాఫిక్ సిఐగా కోటేశ్వరరావు బాధ్యతల ను చేపట్టారు. శనివారం బాధ్యతలు చేపట్టిన ఆయనకు స్టేషన్ ట్రాఫిక్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, ది జాతీయ కన్స్యూమర్ రైట్స్ సౌత్ ఇండియా కో–ఆర్డినేటర్ ఎంవిఎస్ జి.తిలక్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో అభినందనలు తెలియజేశారు. తిలక్ మాట్లాడుతూ కోటీశ్వరరావు ఏ స్టేషన్లో విధులు నిర్వహించిన అంకితభావంతో పని చేసి అక్కడ ప్రజల మన్నల్ని పొందుతారని కొనియాడారు. గాజువాకలో ఇటీవల ట్రాఫిక్ సమస్యలు అధికమయ్యాయని దీని అధిగమించడానికి కోటేశ్వరరావు సేవలు అవసరమని అన్నారు. విశాఖపట్నం ఛైర్పర్సన్ టీఎన్‌సిఆర్‌సి అర్చన, బదిలీ అయిన సిఐఆర్‌సిఎన్ రెడ్డి, స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి మంగరాజురెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి సామాజిక చైతన్య సభ.. ప్రచార రధం ప్రారంభించిన కెఎన్ఆర్

గాజువాక, జనవరి6, ప్రభాతవార్త



పాతకర్నవానిపాలెం బీజేపి పార్టీ కార్యాలయం వద్ద నియోజక వర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు బిసి సామాజిక చైతన్య సభ ప్రచార రధం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ జనవరి ఏడవ తేదీ ఆదివారం మధ్యాహ్నం విశాఖ ఎంవిపి కోలనీ ఏ.ఎస్ రాజా కాలేజి గ్రౌండ్‌లో బీజేపి ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభకి బిసి ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. సభకు ముఖ్యఅతిధిగా ఓబిసి జాతీయ అధ్యక్షులు, ఎంపి కోవా లక్ష్మణ్ గౌరవ అతిధిగా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఎంపి జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఈ సభ ద్వారా బిసిలకు ద్రోహం చేస్తున్న వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం కల్లు తెరిచే విధంగా ఉండాలని అన్నారు. ప్రధాని మోదీ బీసీ అని గుర్తు చేశారు. రామస్వామి, ప్రసాద్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస సచివాలయంలో గ్రామసభ

### పంచాయితీ సమస్యలను అధికారుల దృష్టికి పెడతాం : పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ

గూడెంకొత్తవీధి, జనవరి 6, ప్రభాతవార్త



మండలంలో పెదవలస పంచాయితీ సమస్యలను అధికారుల దృష్టికి పెడతామని స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ అన్నారు. శనివారం పెదవలస గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభను సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ కృష్ణవంశీ గ్రామస్తులకు మొదట నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పంచాయితీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మతిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే పంచాయితీలో ఉన్న ప్రతి సమస్యను అధికారుల దృష్టికి పెట్టి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రంపుల చివర వీధికి మంచినీటి సమస్య అధికంగా ఉందని ఆ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం కాలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి సమస్య పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవంశీతో పాటు పంచాయితీ సెక్రటరీ బాలకృష్ణ, వీఆర్వో, వార్డు సభ్యులు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు సిఎంగా రావాలి

### టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ, జనవరి 6, ప్రభాతవార్త



రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడవాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రావాలని ఆ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం అరకులోయలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం గతంలో మాదిరిగా అభివృద్ధి దిశగా పయనించాలంటే చంద్రబాబునాయుడు మళ్లీ తిరిగి ముఖ్యమంత్రిగా రావాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలతోపాటు, యువత మద్దతు టీడీపీ కే ఉందన్నారు. అన్ని వర్గాల వారిని మోసం చేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని చెప్పారు. నాలుగున్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు దగాపడ్డారన్నారు. రాష్ట్రంలో నలుగురు రెడ్డి మాత్రమే బాగుపడ్డారని, మిగిలిన వారెవ్వరూ అభివృద్ధి చెందలేదన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకం కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు, ఆడబిడ్డ నిధి కింద నెలకు 15 వందల రూపాయలు చొప్పున ఏడాదికి రూ.18 వేలు, అలాగే దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, యువగళం పథకం కింద నిరుద్యోగ యువతకు నెలకు 3 వేల రూపాయలు చొప్పున ఉద్యోగం వచ్చేవరకు, అదేవిధంగా ఉచిత బస్సు పథకం కింద రైతున్నలకు రూ.20 వేలు, ఇంటింటికీ నీటి పథకం కింద ప్రతి ఇంటికి తాగునీరు ట్యాప్ కనెక్షన్, పూర్ టూ రిచ్ పథకం కింద పేదల ఆదాయం పెరిగేలా రెట్టింపు వంటి పథకాలు అమల్లోకి వస్తాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు పెరిగాయన్నారు. గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలు అని గాంధీజీ చెప్పారని, వాటిని బలోపేతం చేయడానికి తెలుగు దేశం పార్టీ మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థను తెచ్చిందని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయితీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యం చేసారన్నారు. రాష్ట్రంలో పంచాయితీలు ఆత్మ హత్య చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి సాయిరాం, అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మంద్యాగురు స్వామి, యూనిట్ ఇంచార్జ్‌లు కళావతి, ద్రౌపతి, అప్పల రాజు శెట్టి రాజు, బూత్ ఇంచార్జ్ లు కామేష్, సదానందం, నగేష్, ఆనంద్, ఐటిడిపి సోషల్ మీడియా ప్రెసిడెంట్ శెట్టి గోపాల్ ప్రసాద్ పాల్గొన్నారు.

## యలమంచిలి నియోజకవర్గంలో పర్యటించిన బైరా దిలీప్

యలమంచిలి, జనవరి 6, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గంలో బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి శనివారం మునగపాక మండలం మెల్లిపాక, గణపర్తి, చూచుకొండ, రామసిరి, మడకపాలెం, చెర్లోపాలెం, పి.అన్నవరం, గ్రామాలలో బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ఉన్న ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఆయా గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆంగ్ల క్యాలెండరు విడుదల

పీఎం పాలెం, జనవరి 6, ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు, వారి కార్యాలయంలో రాష్ట్ర ఆరోగ్య విద్య ప్రచారణ అధికారుల సమాఖ్య రూపొందించిన 2024 ఆంగ్ల క్యాలెండరు విడుదల చేశారు. డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ జిల్లా లోని ఆరోగ్య విద్య ప్రచారణ అధికారులు, ఆరోగ్య విద్య విస్తరణ అధికారులు, ఆరోగ్య విద్య బోధకులు, తమ పరిధిలో జరుగుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలు, వాటి అమలు తీరును ఎప్పటికప్పుడు మీడియా అధికారుల ద్వారా పత్రికల్లో ప్రచురితమైనట్లు ప్రజలలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సరైన అవగాహన కలిగేటట్లు వీరు ప్రధాన భూమికను పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్య కాపాడుట కొరకు పత్రికల్లో ప్రచురితమైనటువంటి వివిధ ఆరోగ్యకార్యక్రమాలన్నీ చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమంలో డా.జగదీశ్వర ప్రసాద్, బి.నాగేశ్వర రావు, డెమో, ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా జీకేవీధి మారుమూలలో అమానవీయ ఘటన

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీది మారుమూలలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. పదేళ్ల బాలికపై అత్యాచారం చేసిన 18 ఏళ్ల యువకుడు. ఇంట్లోనే మిగతాజీవిగా బాలిక మృతదేహం పడి ఉన్న ఉదాంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు చెరుకుంపాకలు గ్రామానికి చెందిన వంతల జీవని (10) అనే బాలికను అదే గ్రామానికి చెందిన పాంగి రమేష్ (18) అనే యువకుడు మానవ మృగంలా మారి ఆమెను తరచూ లైంగికంగా వేధిస్తూ అదును చూసి ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికను లొంగదీసుకుని పైశాచిక ఆనందం కోసం మృగంగా మారాడు. పాసవికంగా వీరుచుకపడి బలవంతంగా బాలికపై దాడి చేసి మానభంగం చేసి ఆమె ఉసురు పోసుకొని బాలిక భవిష్యత్తును అంధకారంలోకి నెట్టాడు. అవమాన భారం ఆమెను కలచివేసిందేమో లేక అఘాయిత్యానికి పాల్పడిన కర్కసుడు ఆమెను ఉరివేసి చంపేశాడో విగత జీవిగా ఇంట్లో ఊరిలో వేలాడుతుండడాన్ని కొందరు గమనించి రక్షించే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయి కర్కసుడి చేతిలో హతమైపోయింది. అభం శుభం తెలియని ఆ తల్లిదండ్రులు రోజులాగే వ్యవసాయ పనులకు వెళ్లిపోయారు. గ్రామస్తులు సమాచారం చేరవేయడంతో వ్యవసాయ పనులకు వెళ్లిన తల్లిదండ్రులకు సమాచారం తెలుసుకొని ఇంటికి వచ్చినవారు తమ కుమార్తె విగత జీవిగా పడి ఉండటాన్ని చూసి కన్నీరుగా విలపించసాగారు. తనకు తానే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకొని ఉంటుందని తొలుత అంతా భావించి గ్రామస్తులు కుటుంబ సభ్యుల సమక్షంలో ఖననం చేశారు. ఖననం చేసిన అనంతరం బాలిక తల్లికి అనుమానం వచ్చింది. మృతి చెందిన బాలికను స్నానం చేయించే సమయంలో తీవ్ర రక్తస్రావం కనిపించిందని ఇది ఆత్మహత్య కాదని హత్య కావచ్చని అనుమానంతో బాలిక తల్లి కుటుంబ సభ్యులకు తెలియజేసింది. కుటుంబ సభ్యులు మాట్లాడుకొని అనుమానంతో పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకొని ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు గ్రామస్తులను పిలిచే విచారించి సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనకు పాల్పడిన యువకుడిని అదుపులోకి తీసుకొని ఖననం చేసిన మృతదేహాన్ని వెలికి తీయించి ఆమె ఒంట్లో ఉన్నటువంటి గాయాలను పరిశీలించారు. ప్రాథమిక విచారణలో హత్యగా తేలడంతో రెవెన్యూ అధికారులు, వైద్యుల సమక్షంలో సవ పంచనామ నిర్వహించారు. శవ పంచనామా ఆధారంగా మరిన్ని వివరాలు మీడియాకు వెల్లడిస్తామని అనుమానిత కేసుగా నమోదు చేస్తున్నామని చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్మాపై భగ్గుమన్న అంగన్వాడీలు



మునగపాక, జనవరి 6, ప్రభాతవార్త

అంగన్వాడి ఉద్యమంపై జగన్ ప్రభుత్వం ఎస్మాతో తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించాలని చూడ్డానికి నిరసిస్తూ మునగపాక మండల కేంద్రంలో అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి వి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడంతోపాటు నేడు ఏస్మ ప్రయోగిస్తున్నట్లు జీవో నెం.2 ను ఇచ్చి అంగన్వాడీల్ని రెచ్చగొడుతున్నారన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కూడా ఎటువంటి నిర్బంధాన్నిన్నైనా అంగన్వాడీలు ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు. జగన్మోహన్ రెడ్డి తాను ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అమలు చేయాలని అడుగుతున్న వారిపై ఈ విధంగా ఎస్మాతో భయపెట్టాలని చూస్తున్నారని ఎటువంటి నిర్బంధాన్ని ఎదుర్కోవటానికైనా అంగన్వాడీలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన పలువురు యువకులు



మునగపాక, జనవరి 6, ప్రభాతవార్త

అచ్యుతాపురం పంచాయతీకి చెందిన నిమ్మాడ దుర్గ భర్త చిన్నారావు వీరితోపాటు మరో 30 మంది యువకులు జనసేన పార్టీ నాయకులు బొందల శ్యామ్ ఆధ్వర్యంలో శుక్రవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరికల అనంతరం విజయకుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో కష్టపడి పనిచేసి జనసేన పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీవేణి, అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు బయలుపూడి శ్రీరామదాసు, ప్రధాన కార్యదర్శి పవన్ విజయ్, సర్పంచ్ కరెడ్ల సూర్యప్రకాష్, సరగడం నాగార్జున, చోడిపల్లి సన్యాసినాయుడు, పప్పల రమణ, అగ్గాల భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పెదపూడి రాము

యలమంచిలి, జనవరి 6, ప్రభాతవార్త

యలమంచిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పెదపూడి రాముని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు నియమించారు. ఈ సందర్భంగా పెదపూడి రాము మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ ఎ.పి.సి.సి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మండలంలోని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతను కర్తవ్యంతో పనిచేసి, మండల ప్రజలకు సేవచేసుకుని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ 46వ వార్షిక సమావేశం ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త



డా.లంకపల్లి బుల్లయ్య కాలేజ్ క్యాంపస్లో ప్రారంభించబడింది. 46వ వార్షిక సమావేశం కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలతో సమానంగా జరిగింది. వేదికపైకి గణనీయులను ఆహ్వానించి దీపం వెలిగించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. సిహెచ్ గీతా కృష్ణ, పి.ఆదిలక్ష్మీదేవి, సాంఘిక శాస్త్ర విభాగానికి చెందిన సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీపం వెలిగించిన లంకపల్లి బుల్లయ్య కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డా.జి.మధుకుమార్ మాట్లాడుతూ కళాశాల గోల్డెన్ జూబ్లీ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ 46వ వార్షిక సెషన్ను ఆతిథ్యం ఇవ్వడం కళాశాలకు ఆనందంగా ఉంది. లంకపల్లి బుల్లయ్య కళాశాల ఆరంభం నుంచీ క్రింది మార్జినల్ లైన్ విద్యార్థులకు విద్యా సేవలు అందిస్తున్న కళాశాల, అని తెలిపారు.

## పలువురికి మత్స్యకార కమిటిలో చోటు

### జాతీయ మత్స్యకార సంఘం ఉత్తరాంధ్ర ఇన్‌చార్జిగా కోర్లయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా శ్రీనివాస్





నక్కపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

జాతీయ మత్స్యకార సంఘంలో నక్కపల్లి మండలానికి పలువురుకు ప్రాధాన్యత కల్పించారు. మండలంలోని దొండవాక గ్రామానికి చెందిన మాజీ సొసైటి అధ్యక్షుడు పిక్కి కొర్లయ్యను ఉత్తరాంధ్ర ఇంచార్జిగా నియమించారు. అలాగే పేర్ల శ్రీనివాస్‌కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం ఇచ్చామనీ జాతీయ మత్స్యకార సంఘ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు తెలిపారు. వీరు మత్స్యకార సమస్యలపై పనిచేయాలని అన్నారు. జాతీయమత్స్యకార సంఘ జిల్లా మహిళా అధ్యక్షురాలు, నక్కపల్లి జెడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, జిల్లా అధ్యక్షుడు కొవిరి వెంకటేష్, వర్కింగ్ అధ్యక్షులు ఎం.జగ్గారావు, నియోజకవర్గ కన్వీనర్ పిక్కి కోదండరావు, మండలఅధ్యక్షులు శివ, వర్కింగ్ అధ్యక్షులు ఎస్.అప్పలరాజు, డి.గోపి, బొంది శ్రీను పాల్గొన్నారు.

## పాటి మీద బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ



నక్కపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం పంచాయితీ శివారు గ్రామం పాటిమీద గ్రామంలో టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు సూరకాసుల గోవిందరావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వ అధికారులకు వస్తే మీకు ఇచ్చే షూరిటీ ఇది అంటూ కరపత్రాలను అందజేస్తున్నారు. 2024 సంవత్సరంలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ప్రతి ఒక్కరు నడుము కట్టాలని గోవిందు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పెదపూడి శంకరావు, ఏరిపిల్లి అప్పలరాజు, బూత్ కన్వీనర్ సూరకాసుల నానాజీ పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న ధనుర్మాసం పూజలు



నక్కపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా శనివారం తెల్లవారుజామున గరుడాద్రి పర్వతంపై వేంచేసి యున్న కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు అభిషేకాది నిత్య కార్యక్రమములు పూర్తి చేశారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణు గోపాల స్వామివారి సన్నిధిలోనూ పాలయాలలోనూ నిత్య కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజ వాహనం పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకిలోనూ వేంచేపుచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా తిరుప్పావైలోని అంగన్ మాజలత్తర సర్ 22వ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాద్ వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని డీఎల్ పురం గ్రామానికి చెందిన భక్తులు ఆధ్వర్యంలో స్వామివారి తిరువీధి సేవలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా రామాలయంలో పూజలు...

నక్కపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని కాగిత గ్రామంలో అయోధ్య రాముడి అక్షంతల కార్యక్రమం ఘనంగా శనివారం జరిగింది. స్థానిక రామాలయంలో ఉదయం రామ భక్తులందరూ జైశ్రీరామ్ నినాదాలతో గడపగడపకు రాములవారి అక్షింతలు పంపిణీ చేశారు వీటితోపాటు అయోధ్య రామ మందిరం అందజేశారు.

## పూజా కార్యక్రమాల్లో టిడిపి రాష్ట్ర మహిళ నేత వంగలపూడి అనిత



నక్కపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం రాయవరం పంచాయితీ శివారు అగ్రహారం గ్రామంలో కోటి కుంకుమ అర్చన పూర్వక శివ పంచాయతన యాగ మహోత్సవ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో, సభ్యురాలు పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆమెతోపాటు మండల టీడీపీ శ్రేణులు ఉన్నారు.



## వైవి సుబ్బారెడ్డిని కలిసిన కంబాల జోగులు

నక్కపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

రాజాం శాసనసభ్యులు ప్రస్తుత పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు మర్యాదపూర్వకంగా వైకాపా ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ మాజీ టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి శనివారం కలిశారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ప్రస్తుత శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావుతో పాటు కలిశారు. ఆయనతోపాటు కలిసినప్పుడు విజయనగరం జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను, వైకాపా జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, జేఎంసి జిల్లా కో–ఆర్డినేటర్ సురకాసుల గోవిందు ఉన్నారు.

## దేవవరంలో ఆరోగ్య సురక్ష...

నక్కపల్లి, జనవరి 6, ప్రభాతవార్త



మండలంలోని దేవవరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్యులు గుడిచర్ల పిహెచ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి అధ్యక్షతన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎండిఓ శ్రీనివాసరావు, యుపిఆర్‌డి బి.సత్యనారాయణ, వైద్యులతోపాటు గొర్ల నరసింహమూర్తి, ఉప సర్పంచ్ చంటిరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మనిరాజు, పొడగట్ల పాపారావుతోపాటు ఏవో దెందుకూరు సీతారామరాజు, కార్యదర్శి సన్నీ శ్రీను, నాయకులు అంగరాజు రాము తదితరులున్నారు.

## వినాయకుని ఆలయం వద్ద ధ్వజస్తంభం ఘనంగా ఏర్పాటు...



నక్కపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని నక్కపల్లి జాతీయ రహదారి పక్కన ఉన్న వీవర్స్ కాలనీలో వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ వినాయక దేవాలయం అన్ని హంగుల తో ఘనంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా ధ్వజస్తభంను నక్కపల్లి గ్రామం నుంచి కాలనీ వరకు ఊరేగింపుగా మేళతాలతో వందలాదిమంది భక్తుల నడుమ తెచ్చారు. నక్కపల్లిలో మొట్టమొదటి ధ్వజ స్తంభం నిర్మిత ఆలయం ఇదే పెద్దఎత్తున గ్రామంలో భక్తులు పాల్గొన్నారు. నిర్మించిన ఆలయాన్ని కొద్ది రోజుల్లో ప్రారంభించనున్నారు. అటువంటి ఆలయానికి ధ్వజస్తంభ కార్యక్రమం పూజా కార్యక్రమాల నడుమ శనివారం నిర్వహించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలతోపాటు ఉప సర్పంచ్ వీసం రాజు, సొసైటీ అధ్యక్షులు గిడుతూరి నాగబాబు, వార్డు సభ్యులు గొడుగులు బంగారాజు, మామిడి వరహాలుబాబు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ...



నక్కపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

పింఛన్దారులకు పెరిగిన రూ.3వేలు సొమ్మును శనివారం మండలంలోని నెల్లిపూడి గ్రామంలో సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ చేతుల మీదుగా అందజేశారు. అనుకున్న సమయానికి అవ్వా తాతలకు పెంచిన సొమ్మును అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కురందాసు నానాజీ, కట్టమూరు మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

## రాజకీయ లబ్ధికోసం పెన్షన్ల పంపిణీలో జాప్యం చేయటం తగదు



వి.ఆర్.పురం, జనవరి 6, ప్రభాతవార్త

అధికార పార్టీ నాయకులు తమ రాజకీయ స్వలాభం కోసం 1వ తేదిన పంపిణీ చేయాల్సిన పెన్షన్ల, పంపిణీ చేయనీయకుండా జాప్యం చేయించటం తగదని, ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం మండల కార్యాదర్శి సొయం చిన్నబాబులు హితువు పలికారు. శనివారం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో, సిపిఎం మండల కమిటి సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎంపిపి లక్ష్మి, సిపిఎం మండల కార్యాదర్శి చిన్నబాబులు 6 తేదీ గడిచిపోతున్నా, నేటి వరకు లబ్ధిదారులకు పెన్షన్లు చెల్లించకపోవటాన్ని తప్పుపట్టారు. అధికార పార్టీ ఎం.ఎల్.సి అనంతబాబు, ఎం.ఎల్.ఎ ధనలక్ష్మిల మెప్పు కోసం, అధికారులు పెన్షన్ల పంపిణీ ఆపారని, పైగా లబ్ధిదారులను మండల కేంద్రానికి రప్పించాలని చూస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికలప్పుడు పెన్షన్ 3వేలు చేస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి జగన్, ఏడాదికి 250 రూపాయల చొప్పున పెంచి, ఇప్పుడు 3వేలు ఇవ్వటం గొప్పఏమి కాదన్నారు. తక్షణమే గ్రామాల్లోని లబ్ధిదారులకు ఎప్పటిలాగానే వాలంటీర్లు చేత ఇళ్ళ వద్దకే పెన్షన్లు పంపించి, పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, గుండిపుడి లక్ష్మణ్‌రావు, కమ్మిచిచ్చు సత్తిబాబు, చల్లా హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యాకర్త కారం బొజ్జి మృతి : నేతల నివాళి



వి.ఆర్.పురం, జనవరి 6, ప్రభాతవార్త

మండల పరిధిలోని చొక్కనపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యుడు కారం బొజ్జి(50) శనివారం అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. బొజ్జి మరణవార్త తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు మృత దేహాన్ని సందర్శించి, పార్థివ దేహంపై సిపిఎం జండా కప్పి ఘనంగా నివాళి అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు బొజ్జి తనజీవిత కాలంలో సిపిఎం పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకుని, ఆ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యాక్రమంలో సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం మండల నాయకులు సోడి మల్లయ్య, పంకు సత్తిబాబు, గుండిపుడి లక్ష్మణ్ రావు, కమ్మిచిచ్చు సత్తిబాబు, తోడం రాజు, పులి ధర్మరాజు, చల్లా హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగం దారుణం

### రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 -జారీపై సిపిఎం ఖండన

పాడేరు, జనవరి 6, ప్రభాతవార్త

అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.వో.నెం.2 దారుణమని తక్షణమే జిఓ ఉపసంహరించుకుని,అంగన్ వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పీ.అప్పలనర్స డిమాండ్ చేశారు. జిఓ జారీని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్‌వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం అప్రజాస్వామికం. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నిషేదిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గం అన్నారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం అభ్యంతరకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తుందని ఆరోపించారు. ఇదే వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండిరచవలసిందిగా సిపిఐ(ఎం) విజ్ఞప్తి చేస్తున్నది. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు అండగా సిపిఎం నిలుస్తుందని అప్పాలనర్స అన్నారు.



పాయకరావుపేట నియోజకవర్గానికి వైకాపా సమన్వయకర్తగా నియమితులైన రాజాం శాసనసభ్యులు కంబాల జోగులను నక్కపల్లి వైకాపా కార్యాలయంలో వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ నాయకత్వంలో వేంపాడుకు చెందిన సొసైటీ అధ్యక్షులు ఐనంపూడి బంగారు రాజు మణిరాజుతోపాటు సురేష్ రాజు ఏడిద సూర్యనారాయణ గురయ్యా తదితరులు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## జనసేనపార్టీలో భారీ చేరికలు: జనసేనపార్టీ పాడేరు ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య



పాడేరు,జనవరి6,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కక్కి గ్రామంలో జనసేనపార్టీ నాయకులు జంగిడే ఈశ్వర్రావు, బాలకృష్ణ, బాబూరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాడేరు జనసేనపార్టీ ఇన్ఛార్జ్ డా.వంపూరు గంగులయ్య హాజరయ్యారు. జనసేనపార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి పెద్దగరువు, ఈదులపాలెం, సలుగు, పొడుగుపుట్ట, కక్కి, కందులపాలెం, కొత్తూరు గ్రామాలకు చెందిన ప్రజలు గంగులయ్య సమక్షంలో జనసేనపార్టీ చేరగా వారందరికీ పార్టీ ఖండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేసినంత మోసం ఇదివరకెన్నాడు ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. అన్ని రంగాల్లో ప్రజలను ప్రభుత్వం మోసం చేసిందని చివరికి గిరిజన జాతి మనుగడకు తీవ్ర నష్టం జరిగే చీకటి తీర్మానాలు చేసిందని,మన గిరిజన ప్రజాప్రతినిధులు మాత్రం మాకు పదవే ముఖ్యమని గిరిజన జాతిని వంచించిందన్నారు. అసలు గిరిజనులు వైసీపీ ప్రభుత్వం గిరిజనులపై అవలంభించే వాస్తవ రాజకీయాలు గమనిస్తే వైసీపీ పార్టీ కనుమరుగు కావడం ఖాయమన్నారు. ఈ చేరికలో కక్కి గ్రామ జనసేనపార్టీ నాయకులు సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జంగిడే ఈశ్వర్రావు, సోమేలి బాబూరావు, బాలకృష్ణ, బాలరాజు, చిన్నారావు, సతీష్, వంపూరు సురేష్, మజ్జి నగేష్, మాదేల నాగేశ్వరరావు, చందు, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ఎస్మా ప్రయోగంపై దారుణం : సిఐటియు ఖండన

పాడేరు, జనవరి6,ప్రభాతవార్త



అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం–2 జారీ చేయడాన్ని తక్షణమే జివో ను ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు డిమాండ్ చేశారు. 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్‌వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేధించడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నిషేధిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమన్నారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం అభ్యంతరకరమైనదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నదని అన్నారు.ఇదే వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. 26వ రోజు దీక్షలు జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, చిన్నారి, ఛాయాదేవి, అంబికా, సత్యవతి, జయ,కుమారి కార్మికులు పాల్గొన్నారు.

## అరుకు కాఫీ షాప్ తొలగించటం అన్యాయం

### గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ



పాడేరు, జనవరి6,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ ) కార్యాలయం అవరణ గిరిజన సహకార సంస్థ, (జిసిసి) ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసిన అరకు కాఫీ షాప్‌ను తొలగించాలని పాడేరు ఐటిడిఏ పిఓ ఆదేశాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఏదో కారణాలతో అరకు కాఫీ షాప్‌ను వెంటనే తొలగించమని ప్రాజెక్టు అధికారి, ఆదేశాలు ఇవ్వటం అది తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. అంతర్జాతీయంగా మంచి పేరు ప్రఖ్యాతలు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన అరకు కాఫీ షాప్ తొలగించడాన్ని పాడేరు ఐటీడీఏ పీవో పునరాలోచించాలని, గతంలో పాడేరు ఐటీడీఏ పీఓగా పనిచేసిన సలిజమల వెంకటేశ్వర్లు ఒక మంచి ఉద్దేశంతో అందరికీ అందుబాటులో ఉండేలాగా అరకు కాఫీ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది. పాడేరు ఐటిడిఏ పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ఆదివాసులకు ఓ గంట సేద తీర్చుకొని అధికారులకు తమ బాధలు చెప్పుకోడానికి కోసం దరఖాస్తులు రాసుకోవాలన్న, అధికారులు లేని సమయంలో గంట రెండు గంటలు బయట వెయిట్ చేయాలన్న అరకు కాఫీ పాయింట్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలు, స్థానిక ప్రజలు గిరిజన సహకార సంస్థ అందించే నాణ్యమైన కాఫీని త్రాగుతున్నారన్నారు. జిసిసి ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్నారు. ఈ కాఫీ షాప్‌లో గిరిజన ఉద్యోగులే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఏదో కారణాలతో జిసిసి కాఫీ షాప్‌ను అక్కడ నుంచి తొలగించమని జిసిసి వారిని కోరడం సమంజసం కాదు. అది ప్రభుత్వ సంస్థ అయిన జిసిసిని మరింత ప్రోత్సహించి జిసిసి కాఫీ షాపును యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంటిబాబు, చందు తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో ఘనంగా ముగిసిన యూనిటీ 3డి గేమింగ్ కార్యశాల

మాధవధార, జనవరి 6, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ రెండవ మూడవ సంవత్సరాల విద్యార్థులకు యూనిటీ 3డి గేమింగ్ టూల్ మీద ఈనెల 2వ తేది నుంచి 6 తేది వరకు కార్యశాల నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరచారు. ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థతో అనుబంధించబడిన శిక్షకుడు ఎం.సతీష్ ఈ కార్యక్రమాన్ని సుల భతరం చేశారు. విద్యార్థులు అందరికి గేమింగ్ టూల్ మీద చక్కగా తీర్చిదిద్ది కోడింగ్ కాంపిటీషన్‌లో పాల్గొనేవిధంగా చేసి వారిలో ఆసక్తి పెంపొందించారు. విద్యార్థులు అనేక ఆటలను అభివృద్ధి చేశారు. ఈ యూనిటీ 3డి గేమింగ్ టూల్ గురించి ద్యార్థులు తమ అభిప్రాయాలు, అనుభవాలను పంచు కున్నారు. కార్యశాలలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ సీతం కళాశాల డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థకు చెందిన శిక్షకుడు ఎం.సతీష్ మాట్లాడుతూ యూనిటీ 3డి గేమింగ్ కోడింగ్ యూజర్ ఫ్రెండ్లీ ప్లాట్‌ఫారమ్ అని విద్యార్థులకు ఎంతో అవసరం అని, కాబట్టి విద్యార్థులు అందరూ కోడింగ్ మీద పట్టు సాధించాలని కోరారు.కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమలు మరిన్ని నిర్వహిస్తామని, ప్రస్తుత డిజిటల్ గేమింగ్ మార్కెట్ 2028 నాటికి అమెరికా డాలర్ 3.1 బిలియన్ నుండి అమెరికా డాలర్ 7.5 బిలియన్లకు పెరుగుతుందని, రిలయన్స్ పరిశ్రమలు కూడా ఈ మార్కెట్లోకి ప్రవేశించి, తద్వారా భారీ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయని ఆయన నొక్కి చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ యూనిటీ గేమింగ్ కోడింగ్ వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయి అని కోడింగ్‌లో ప్రవీణ్యత సాధిస్తే భవిష్యత్తులో విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.జి.వేణుమాధవ రావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

## పరమగురువుల బోధనలలే మానవాళికి శరణ్యం!

### జర్మనీ దేశీయుడు లుడ్జర్ ఫిలిప్స్

మాధవధార, జనవరి 6, ప్రభాతవార్త



మతాతీతమైన, విశ్వజనీయమైన లోకహితార్ధం కృషిచేసిన పరమ గురువుల బోధనలు, రచనలు మానవాళికి మార్గదర్శకంగా ఉంటాయని జర్మనీ దేశీయుడు లుడ్జర్ ఫిలిప్స్ అన్నారు. తాటిచెట్లపాలెం లోనున్న మాస్టర్ ఇ.కె. సంస్కృతి సదన్‌ను 8 మంది విదేశీయులు శనివారం సందర్శించి వారు సంతోషాన్ని వ్యక్తం చేసారు. స్విట్జర్లాండ్ దేశీయిరాలు, ఆయుర్వేద వైద్యురాలు సెబీనా మాట్లాడుతూ మాస్టర్ ఇ.కె., మాస్టర్ పార్వతీకుమార్ రచించిన గ్రంథాలు తమ ఆధ్యాత్మిక జీవనానికి ఉపకరిస్తున్నాయన్నారు. బాలవికాస కేంద్రం చిన్నారులు ఆలపించిన శ్లోకాలను, పద్యాలను విని, మైఖేల్ దంపతులు ముగ్ధులయ్యారు. శ్రీలక్ష్మీ గణపతి విగ్రహానికి విదేశీయులు పూలమాలలను సమర్పించారు. స్పెయిన్ దేశీయిరాలు డోర్లే మాట్లాడుతూ సనాతన భారతీయ ధర్మానికి, సంప్రదాయ విలువలకు తాను ప్రచోదనం చెందానని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ ప్రసంగిస్తూ సంస్కృతి సదన్లో ఇంతవరకు వృత్తివిద్యలలో 1700 మందికి పైగా మహిళలకు తమ సంస్థ ఉచితంగా శిక్షణ మివ్వడం జరిగిందన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధనిష్ఠా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కంభంపాటి గురుప్రసాద్ మాట్లాడుతూ తమ వంతు సహాయ సహకారాలను సంస్కృతి సదన్‌లో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు అందిస్తున్నామన్నారు. మాస్టర్ పార్వతీకుమార్ మార్గదర్శకత్వంలో అనేక సంస్థలు సమాజానికి సేవ చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ట్రస్ట్ డైరెక్టర్ బి. ఉషారాణి, దాట్ల రాధ, ఇంద్రగంటి కాళీప్రసాద్ సహకరించారు.

## అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

గాజువాక, జనవరి 6, ప్రభాతవార్త



పాతకర్నవానిపాలెం రామాలయంలో కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణం రెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు చిత్రపటంఆహ్వాన పత్రం పలువురు భక్తులకు పంపిణీ చేశారు. నరసింగరావు మాట్లాడుతూ అయోధ్య గాజువాక ఇరవై వార్డుల్లో ప్రతి రోజు వెయ్యి మంది రామ భక్తులు ప్రతి ఇంటింటికి వెళ్లి అక్షింతలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. పదిహేనవ తేదీ వరకు పంపిణీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రా అప్పారావు సుబ్బరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 8న అంగన్వాడీ వర్కర్స్ విధులకు హాజరు కావాలి



పాడేరు, జనవరి6,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా నందలి మహిళా, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలోని పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని అంగన్వాడీ వర్కర్స్ ఆంధ్రప్రదేశ్ రాజపత్రం ది.06.01.2024, జి.ఒ. ఆర్.టి.నెం.2 మహిళా, శిశు సంక్షేమ శాఖ, ది.06.01.2014 విడుదలలోని అంశముల ప్రకారం జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని అంగన్వాడీ వర్కర్స్ ఈ నెల 8 నుండి అందరూ తమ, తమ అంగన్వాడీ సెంటర్ నందు విధులకు తప్పనిసరిగా హాజరు కావలసినదిగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారి ఎన్.సూర్యలక్ష్మి కోరారు. ప్రభుత్వం వారు విధించిన గడువులోపు విధులకు హాజరు కాని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని అంగన్వాడీ వర్కర్స్‌పై ప్రభుత్వం తీసుకునే చర్యలకు వారే బాధ్యులు అవుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విలీన మండలాల్లో యమకూపంలా ప్రభుత్వ పాఠశాలలు

### బిజెపి నాయకులు ఆరోపణ

చింతూరు డిశంబర్ 06 ప్రభాతవార్త



విలీన మండలలాల్లో ఆశ్రమ పాఠశాలలు యమకుపాలా ఉన్నాయని బిజెపి నాయకులు పాయం వెంకయ్య, చిట్టిబాబు ఆరోపి ంచారు.పాఠశాలల్లో ఇటీవల జరిగిన ఘటనలపై ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.దాంట్లో బోడ్డుగూడెం ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 39 మంది విద్యార్థినులు ఆసుపత్రి పాలు అయిన ఘటన మరువక ముందే కూనవరం మండలం నర్సింగపేట ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి విద్యార్ధిని విషజ్వరంతో మృతిచెందిందని,అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇటువంటి ఘటనలు జరుగుతుంటె ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపటానికి బయపడాల్సి న పరిస్ధితి నెలకొందని,ఐటిడిఎ నిర్లక్ష్యంతో తీవ్ర అపరిశుభ్రత నెలకొందని,వంటలు సరిగా వండక ఉడికి ఉడకని ఆహారం విద్యార్ధులకు అందిస్తున్నారని,అపరిశుభ్రత కారణంగా దోమలు పెరిగిపోయి జ్వరాలు విజృంభి స్తున్నాయని,మరుగుదొడ్ల పరిశుభ్ర పర్చక కంపుకొడుతున్నాయని,పాఠశాలల అభివృద్ధి పేరుతో కోట్ల నిధులు అడ్డగోలుగా ఖర్చు చేసి కనీస సదుపాయాలు ఎందుకు కల్పించటం లేదని,గతంలో ఐటిడిఎ ప్రక్కనే ఉన్న కస్తూరిబా పాఠశాలలో ఫూడ్‌పాయిజన్ అయ్యిందని,కోతుల గుట్ట కస్తూరిభా పాఠశాల విద్యార్ధిని జ్వరంతో ఇంటికి వెళ్ళి జ్వరం తీవ్రమై మృత్యువాత పడిందని,అంతకు ముందు ఏకలవ్య పాఠశాలలో సైతం విద్యార్ధి మృత్యువాత పడ్డాడని ,అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో ఆశ్రమ పాఠశాలలను పట్టించుకోవటం లేదని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.పత్రిక ప్రకటన జారిచేసినవారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకటయ్య,చిట్టిబాబుతో పాటు కట్టం ముత్తయ్య ,రాములు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఏభై వసంతాల వేడుకలు

జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త



సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూలు 50 వసంతాల వేడుకలు ఘనంగా శనివారం జరిగాయి. స్కూలుప్రాంగణంలో ఆహ్లాదక రవాతావరణంలో స్కూలు సంబరాలు అంబరాన్ని తాకాయి. శనివారం అత్యంత వైభవంగా స్కూల్‌నిర్వాహకులు ఈ కార్యక్రమాన్నినిర్వహించారు.పూర్వ విద్యార్థులతోపాటు ఈ స్కూల్లో చదివిన ప్రముఖ స్థానాలలోఉన్నపలువురు ప్రతినిధులు,అలాగే అతిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగాఅతిధులు మాట్లాడుతూ స్కూల్ ఎంతో మందికిక్రమశిక్షనతో కూడిన విద్యను అందించి వారి భవిష్యత్‌కు బంగారుబాటవేసిందన్నారు. ఈ స్కూల్లో చదివినపూర్వవిద్యార్థులు కూడా ప్రస్తుతం ఉన్నత స్థానాలలో ఉన్నారని వెల్లడించారు. అన్నిరంగాల్లో కూడా స్కూలుఅభివృద్ధి చెందుతూ ఒకమోడల్ స్కూల్‌గా గుర్తింపు సాధించిందన్నారు. అనంతరం సూ ్కల్ ప్రిన్సిపాల్ పి.మనోజ్ మాట్లాడుతూ విశాఖలో ఎస్ఎఫ్ఎస్‌స్కూల్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఉత్తమ అధ్యాపకులతో ఉత్తమ విద్యాభోదన ఈ స్కూల్లో అందిస్తున్నామన్నారు. విద్యతోపాటు పలుక్రీడల్లోను, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణిస్తు వివిధ పోటీలలో బహుమతు లుసా ధిస్తున్నారన్నారు.ముఖ్యఅతిధిగా హాజరైన మెటా వైస్ ప్రెసిడెంట్ సంధ్య దేవనాథన్, ఖమ్మం అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్, ఎపిసిఆర్‌పిఎఫ్ గౌరవ సభ్యులు డాక్టర్ గొండుసీతారాం ఎంఎస్ఎఫ్ఎస్ ఎడ్యుకేషన్‌జనరల్ సెక్రటరీ జాకబ్‌కరకుజయల్ తదితరులుపాల్గొన్నారు. ముందుగాస్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్స్ బృందం ప్రదర్శించిన పలు నృత్యాలు ఆహుతులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి.దేశంలోని పండుగల విశిష్టతను తెలిపే నృత్యరూపకం, చదువు విశిష్టతను తెలిపే 'మీరు ఇచ్చే రూపం' అధే విధంగానేచురల్‌తో పాటు అమర్‌జవాన్ నృత్యరూపకం ఆహుతులను అలరించాయి.

## జగన్‌దోచుకోవడానికే ఆడదాం ఆంధ్ర

విశాఖసిటీ జనవరి 6 ప్రభాతవార్త





జగన్‌దోచుకోవడానికే ఆడదాం ఆంధ్ర అని పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు గణబాబు అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గణబాబు మాట్లాడుతూ సిఎం జగన్‌దోచుకోవడానికే ఆడదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కేవలం ప్రచారం ఆరాభటానికి మాత్రమే పనికొచ్చిందని తెలిపారు. ఓటర్లను ఆకర్షించడానికి కేవలం 5 క్రీడలను ఆడుదాం ఆం ధ్రలో పెట్టారు ఆడుదాం ఆంధ్రాలో నిబంధనలకు విరుద్దంగా పోటీలను నిర్వహిస్తున్నారు అని ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రకార్యక్రమానికి 100 కోట్లు కేటాయించారని నాసిరకం కిట్లను సరఫరా చేస్తూ డబ్బులు దోచుకుటున్నారు అని అన్నారు. ఇది ఆడుదాం ఆంధ్ర కాదు దోచుకుందాం ఆంధ్ర అని ఎద్దేవాచేసారు. రాష్ట్రంలో అనేక క్రీడా మైదానాలు అద్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయని జిల్లా కు 10 కోట్లు కేటాయించి క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒలింపిక్స్ లో ఉన్న క్రీడా అంశాలకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ప్రాధాన్యత లేదు రాష్ట్రంలో స్పోర్ట్స్ అథారిటీ పరిస్థితి దారుణంగా తయారైందని వైసీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో క్రీడాకారుల పరిస్థితి దారుణంగా తయారైందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం క్రీడాకారులకు ఒక్క రూపాయి మంజూరు చేయడం లేదని టీడీపీ ప్రభుత్వం హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక జాతీయ క్రీడలు నిర్వహించామని అన్నారు. టీడీపీ ప్రభుత్వ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని క్రీడాకారులు తయారు కావాలంటేమౌలిక సదుపాయాలు అభివృద్ధి కావాలని చెప్పారు.జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలను రాజకీయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## గ్లోబల్ హెల్త్‌కేర్ వైద్యశాల ప్రారంభం

### ముఖ్యఅతిథి కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్

జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త



సీతమ్మధార అల్లూరి సీతా రామరాజు జంక్షన్లో గ్లోబల హెల్త్‌కేర్ వైద్యశాలను శనివారం కెజిహెచ్ సూపరిటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్‌చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ మహానగరంలో అనేక హాస్పిటల్స్‌తో పాటు అనేక ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయని, వాటిలో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు కార్పొరేట్‌వైద్యసంస్థలుప్రైవేటువైద్య సంస్థలున్నాయని వారి ఆర్థికస్తోమతనుబట్టి ప్రజలకు వైద్యం అందుతుందన్నారు.ప్రభుత్వం ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల ద్వారాప్రజలకు వైద్యసేవలు , లేబ్‌టెస్టులు, ఫార్మసీ, డాక్టర్‌చాంబర్‌సలనుగ్లల్‌హెల్త్‌కేర్ పేరుతో ఒకే చోట చేర్చి ప్రజలకు వైద్యసేవలు అందించడానికి ముందుకు వచ్చిన యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా హెల్త్‌కేర్ నిరాహ్రకులు రవీంద్రనాథ్‌పరశురామ్ మీడియాతో మాట్లాడుతూ సీతమ్మదార, పరిసరప్రాంతవాసులకు సామాన్యప్రజానీకానికి అందుబాటులో ప్రజా వైద్య సేవ దృక్పదంతో తాము ఈ వైద్యశాలను ప్రారంభించామని తెలిపారు.అనేకమంది రోగులకు ప్రాణాపాయ పరిస్థితుల ఎదురైతున్నాయని, ప్రజలు భయపడే విధంగా వారికిఅందుబాటులోఉండేవిధంగా లేబ్‌చార్జిలు,మెడిసిన్‌పై తగ్గింపునుఇస్తూ సత్వర వైద్య సేవలకుతమ వైద్యశాల గ్లోబల్‌హెల్త్‌కేర్‌ను ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో బాబ్జీ, చిరంజీవి,రవిశంకర్, అప్పరివిద్యా, 16వవార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మి అప్పారావు, మిత్రులు,శ్రేయోభిలాషులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల అగడాలకు అన్యాయమైన వారికి తెలుగుదేశం అండ-విజయ్



మాకవరపాలెం జనవరి 6 ప్రభాతవార్త :

వైసిపి నాయకుల అకృత్యాలకు అన్యాయమయిన కుటుంబాలకు తెలుగుదేశంపార్టీ భాసటగా నిలిచి అధుకుంటుందని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని తామరం ప్రభాకర్‌రాజు నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ఇటీవల మృతిచెందిన యువకుని తల్లిదండ్రులకు పార్టీ తరుపున రూ,2లక్షలు చెక్కును అందజేసారు. ఈసందర్భంగా విజయ్ మాట్లాడుతూ మాకవరపాలెంలో నవంబరు నెలలో పెదపల్లిసాయి అనే యువకుడుని అన్యాయంగా ఇసుక అక్రమార్కులు ట్రాక్టర్‌తో కుద్ధి చంపారని అరోపించారు. విషయం తెలుసుకున్న తాను నేరుగా వారి ఇంటికి వెళ్లి పరిస్థితిపై మాట్లాడినా వైసిపి నాయకుల్లో కనీసం చలనం లేకపోవడం విడ్డూరన్నారు. సాయి తల్లి పెదపాటి లక్ష్మి దంపతులు రోదన అకుటుంబం రోడ్డును పడితే కనీసం సానుబూతి లేకపోవడం దురదృష్టకరమన్నారు .జరిగిన సంఘటనపై టిడిపి జాతీయ ప్రధాన కార్యధర్శి నారాలోకేష్‌కు యువగళం పాదయాత్రలో తెలిజేయడం జరిగిందన్నారు. వెంటనే అయన స్పంధించడం మృతి తల్లి లక్ష్మితో మాట్లాడి వారికి అండగా పార్టీ ఉంటుందని చెప్పడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు దృష్టిలో సమస్య పెట్టడం వెంటనే రూ,2లక్షలు చెక్కు తీసుకురావడం జరిగిందన్నారు. సాయి కుటుంబానికి అర్ధికసహాయం చేయడమే కాకుండా వారి కుటుంబానికి అసరమైన అన్ని రకాల సహాకారం అందిస్తుందని విజయ్ తెలిపారు.గతంలో నర్సీపట్నం నియోజవర్గంలో ఇటువంటి విషసంస్కృతి లేదని ఎమ్మెల్యే గణేష్ వచ్చిన తరువాతే ప్రారంభం మయ్యిందన్నారు. జి.వెంకటాపురం చెందిన యాదవ యువకుడుని విక్షణారహితంగా మోకాళ్ళపై నిలబెట్టి కొట్టడం దుర్భాషతాడడం అందరికి తెలిసిందే అన్నారు. ఈవీడియో తన వంద ఉందని దీనికి భాధ్యుడైన ఎంపిపిని ఇతర వ్యక్తులను వదిలేది లేదన్నారు. అదే విధంగా సాయి మృతి సంబందించిన సి,సి పుటెజీలు తారుమారు చేసిన పోలీసు అధికారులను సైతం తెలుగుదేశంపార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు వబ్బులిరెడ్డి గోవింద లాలంరాము కేతిరెడ్డి చిరంజీవి అర్.జోగిపాత్రుడు కోసూరు శ్రీను శీరంరెడ్డి రమణ రుత్తల నందకిషోర్ తదితరులు పాల్గోన్నారు.

## ఫింఛనుదారులకు ఇచ్చిన మాట నిలుబెట్టుకున్న ముఖ్యమంత్రి

మాకవరపాలెం జనవరి 6 ప్రభాతవార్త :



వృద్దాప్య,వింతతు ఫింఛన్ల దారులకు ఇచ్చిన మాటను నిలుపుకున్న ఎకైక ముఖ్యమ ంత్రిగా వైఎస్, జగన్మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని ఎమ్మెల్యే పెట్లఉమా శంకర్‌గణేష్ అన్నారు.ఈమేరకు శనివారం స్థానిక మండల పరిషత్ సామావేశమందిరంలో రూ,3వేల ఫింఛనుదార్లుకు ఫింఛను అందజేసే కార్యక్రమం శ్రీకారం చుట్టారు. ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అధ్యక్షతన ఎంపిడిఓ సీతామహలక్ష్మి అధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఈసందర్భంగా మాట్లాడారు. ఫించను విషయంలో తెలుగుదేశం నాయకులు చెబుతున్న కాకిలెక్కలకు ఇది సరియైన సమాదానమన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ఇచ్చన వాగ్ధానం ప్రకారం రూ,3వలరకూ ఫించను పెంకుకుంటూ పోతామని చెప్పిన విషయం ప్రజలు గుర్తించాలన్నారు. ఇటువంటి ఎన్నో సంక్షేమాలకు ప్రజారంజక పాలన చేస్తున్న ముఖ్యమంత్రికి మరో సారి అధికారం అందించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అంతకముందు పార్టీఅధ్యక్షులు రుత్తలశ్రీనువాసు బొడ్డు గోవిందరావు గొంతినహరిబాబు పెట్ల బధ్రాచలం చిటికిల రమణ వైసిపిపాలనలో అమలు జరుతున్న పధకాలు వివరిస్తూ మరోసారి నర్సీపట్నం ఎమ్మెల్యేగా గణేష్‌ను గెలిపించాలన్నారు.కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు పెట్ల సత్యవేణి వైస్.ఎంపిపి తుల్లి రాజరావు వైసిపి నాయకులు కన్నూరినాయుడు(బంకునాయుడు) కృష్ణంరాజు(జె,కె)పిల్లా శ్రీను అధిక సంఖ్యలో వైసిపి సర్పంచ్‌లు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు ఫింఛను లబ్ధిదారులు పాల్గోన్నారు.

## భక్తిశ్రద్ధలతో చందనదీక్షలు విరమణ



సింహచలం జనవరి 6 ప్రభాతవార్త

శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి దేవస్థానంలో నృసింహ దీక్షల విరమణ కార్యక్రమం శనివారము ముగిసింది. 40 రోజుల మండల ,దీక్షల అచరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో దీక్షలు విరమణ చేశారు. ఆంధ్రప్రదేశ్ ,ఒడిశా సరిహద్దు ప్రాంతాలలో పాటు విశాఖ మన్యం ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో గిరిజన భక్తులు తరలివచ్చారు. శుక్రవారం సాయంత్రానికే సింహచలం చేరుకున్న దీక్షాపరులకు శ్రీ సింహద్రి మఠం ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరిగాయి. రాత్రి శ్రీవరాహలక్ష్మినృసింహస్వామివారి ఆలయంలో పలు అర్జిత సేవలు నృసింహదీక్షల విరమణతో శోభాయమానంగా నిలిచింది .భక్తుల మరినామస్మరణతో సింమగిరి పులకరించింది. సింహద్రినాదుడు జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకుని తెల్లవారుజామున సింహగిరిపై ప్రభాత ఆరాధనలు పూర్తి చేశారు. తదుపరి సుదర్శనస్వామిని ఆలయ ఆస్తానమండపంలో ఆశీనులు చేసి కలశారాధన, మండపం ,బింభారాధనలు పూర్తి చేశారు. అనంతరం శతనామావళి పూజ చేయించారు. సింహద్రినాధుడునకు భక్తులు పూజలు గావించారు. ఇక ఆగ్ని ప్రతిష్టాపన ,సంచశుక్తాలు, నృసింహసుదర్శన మూలమంత్రాలు అవహనం గావించారు. మహపూర్ణాహుతి పూర్తి చేసి కలశలతో ఆలయ ప్రదక్షిణ గావించారు. అందులో పవిత్ర జాలాలను భక్తులకు ప్రోక్షణ గావించారు. భక్తులకు వేదపండితులు ఆశీర్వాదం అందజేసి యజ్ఞప్రసాద వితరణ గాధించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ,ఈవో ఎస్ .శ్రీనివాసమూర్తి, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలమండలి గంట్ల .శ్రీనుబాబు,దినేష్‌రాజు, సువాడ శ్రీదేవి,శ్రీదేవివర్మ, తదితరులు పాల్గోన్నారు. పూజా కార్యక్రమం లో పీఠం వ్యవస్థాపకులు కసిరెడ్డి .సురేంద్ర బాబు ,సానబోయిన.రాజు ఆధ్వర్యంలో జరిగింది. మంగళవారము ఉదయం దీక్షాపరులంతా ఇరుముడులు సిద్ధం చేసుకుని శోభాయాత్ర నిర్వహించి సింహగిరికి చేరుకున్నారు. దేవస్థానం వైదికులు దీక్షాపరులకు మాలవిసర్జన చేశారు. అనంతరం వీరంతా స్వామివారి దర్శనం చేసుకోని అన్నప్రసాదం స్వీకరించారు.

## సింహద్రినాదుడిని 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

సింహాచలం జనవరి 6ప్రభాతవార్త



శ్రీవరాహలక్ష్మినృసింహస్వామివారి అలంకరణలతో ప్రత్యేకంగా రూపోందించిన 2024 క్యాలెండర్‌ను శనివారం ఈవో చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ నిత్యం దైవారాధనలో ఉంటూ స్వామిను సేవించుకోవడం ప్రతి ఏటా స్వామి అలంకరణలతో క్యాలెండర్ రూపకల్పన చేసి భక్తులకు ఉచితంగా అందచేయడం అభినందనీయం అన్నారు. ఈ విధంగా స్వామి అలంకరణలను చేరువ చేయడం వలన భక్తులలో ఆధ్యాత్మికత భక్తి భావం పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక దర్మకర్త, దివంగతనేత పూసపాటి ఆనందగజపతిరాజు సతీమణి సుధగజపతి కుమార్తె ఊర్మిళగజపతిరాజు, దేవాదాయశాఖ డిప్యూటి కమిషనర్ సుజాత ,ఇ ఇ శ్రీనివాసరాజు,ఏఈవో భ్రమరాంబ పర్యవేక్షణఅధికారి పిల్లా,శ్రీను ,పిఆర్‌వో నాయుడు తదితరలు పాల్గోన్నారు.

## 11 మండలాల కాంగ్రెస్ అధ్యక్షుల పేర్లు ప్రకటించిన పసిసి డెలిగేట్




చింతూరు డిశంబర్ 06 ప్రభాతవార్త

రంపచోడవరం నియోజక వర్గంలోని 11 మండలాలకు చెందిన కాంగ్రెస్ అధ్యక్షుల పేర్లను పిసిసి డెలిగేట్ యండి హబీబ్ విలేఖరులకు తెలిపారు.శనివారం స్దానిక పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించిన హబీబ్ విలేఖరులతో మాట్లాడుతూ అరకు అధ్యక్షులు వంతల సుబ్బారావు సూచన మేరకు పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మండల అధ్యక్షులను నియమించారని,వారిలో చింతూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా యండి హబీబ్,ఎటపాక మండల అధ్యక్షులుగా నక్క వెంకన్న,కూనవరం మండల అధ్యక్షులుగా శ్రీమంతులు వెంకటరమణ,వీఆర్ పురం మండల అధ్యక్షులుగా ఎ లీలా నాగేంద్రకుమార్,మారేడుమిల్లి అధ్యక్షులుగా పూడికొండ హరిక్రిష్ణ,రంపచోడవరం మండల అధ్యక్షులుగా నక్క బాలశివరామకృష్ణ,అడ్డతీగల దంగేటి సత్తిబాబు,రాజవోమ్మంగి షేక్ మహబూబ్‌ఆలీ,గంగవరంకు నారవ దుర్గాప్రసాద్‌ను నియమించారని.మండల కాంగ్రెస్ అధ్యక్షులను నియమించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులు అయిన వారంతా పార్టీకి కట్టుబడి ఉండి ప్రతి కాంగ్రెస్ సైనికుడిని కలుపుకోని ముందుకు పోవాలని,కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సమావేశంలో నాయకులు అహ్మదాలి,రవి,యండి జవహర్,నరేష్ తదితరులు పాల్గోన్నారు.

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్ళునడపాలి

జగదాంబ, జనవరి 6,ప్రభాతవార్త

దేశ నలుమూలల నుండిసంక్రాంతి పండుగకు తెలుగువార తమ సొంత గ్రామాలకు,ఊళ్ళకు చేరకుంటారని, ఈ మేరకురైల్వేమంత్రిత్వశాఖ ఎపికిప్రత్యేకరైళ్ళు నడపాలనికోరారు.హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, ముంబాయి వంటి నగరాలనుండి స్వగ్రామాలకు చేరుకుంటారని,ప్రత్యేకరైళ్ళు నడపడంద్వారా ప్రజలు సౌకర్యం కలగడంతోపాటురైల్వేకుపెద్దఎత్తున ఆదాయం సమకూరుతుందన్నారు.

# అమ్మభాష వ్యాప్తి అందరి బాధ్యత:మిజోరం గవర్నర్ హరిబాబు

**తెలుగు మమకార భాష కావాలి : వరప్రసాద్‌రెడ్డి**

**విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలతో హోరెత్తిన తెలుగు సభలు**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హరిబాబు తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 6,ప్రభాతవార్త:** అమ్మభాష తెలుగు వ్యాప్తి కి అందరూ బాధ్యత తీసుకోవాలని మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు సూచించారు. తెలుగు భాష పట్ల అభిమానం పెంపుకుని వ్యాప్తి చేయడం, ప్రోత్సాహించడం చేయాలన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలలో భాగంగా రెండవరోజు శనివారం ఉదయం రాజరాజ నరేంద్ర వేదికపై నిర్వహించిన కృతజ్ఞతాంజలి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ మన దేశంలో దాదాపు 14 వందల భాషలు ఉన్నాయని అందులో 230 భాషలు ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజన తెగలకు సంబంధించిన భాషలున్నాయని ఆయన చెప్పారు. సుందరమైన భాష తెలుగు అని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి వ్యాఖ్యానిస్తే, దేశ భాషలందు తెలుగులెస్స అని శ్రీ కృష్ణదేవరాయలు అన్నారని, ఇక ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ అనే నానుడి తెలుగు భాషకు ఉందని గుర్తు చేశారు. అవధాన ప్రక్రియ మహత్తర తెలుగు భాష సొంతమన్నారు. తెలుగు ప్రాచీన భాషగా కూడా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. కవితలు, కథలు, గేయాలు, హరికథలు, బుర్రకథలు గజల్స్ వంటి ఎన్నో ప్రక్రియలు తెలుగు భాషలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు వంటి మహనీయుల కీర్తనలు, పింగళి, త్రిపురనేని, వంటి కవుల రచనలు తెలుగు భాషకు వన్నె తెచ్చాయన్నారు. అల్లూరి సీతారామరాజు, డొక్కా సీతమ్మ, కందుకూరి, మధునాపంతుల, శ్రీపాద, బోయి భీమన్న వంటి మహనీయులు తెలుగు జాతిలో చిరస్మరణీయులని హరిబాబు పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు ఎన్నో నదులు తెలుగు నేలపైనే ప్రవహిస్తున్నాయని వివరించారు. ఇందులో కాటన్ మహాశయుని కారణంగా గోదావరి నది జలాలు సస్యశ్యామలం చేసు_్తన్నాయన్నారు. ప్రస్తుతం కొన్ని పరిస్థితులు చూస్తే తెలుగు బలహీన పడుతోందన్న భయం, మన పిల్లలు తెలుగు నేర్చుకోవడం లేదన్న ఆందోళన వ్యక్తమవుతున్నాయని హరిబాబు పేర్కొన్నారు. అందుకే తెలుగుపై అభిమానం పెంచుకుని అందరూ తెలుగు నేర్చుకోవాలని ఆయన అన్నారు. అంతర్జాతీయ తెలుగు మహాసభలను నిర్వహిసు_్తన్న డాక్టర్ గజల్ శ్రీనివాస్, డాక్టర్ చైతన్య రాజులను హరిబాబు అభినందించారు. ముఖ్యంగా వర్తమాన కాల సమస్యలను సున్నితమైన తెలుగు భాష ద్వారా గజల్స్ రూపంలో శ్రీనివాస్ సామాన్య ప్రజల్లోకి తీసుకువెళు_్తన్నారని ఆయన ప్రశంసించారు. మరోపక్క భాషోద్యమాన్ని కూడా తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు మహా సభలకు సహకరించిన శాంతా వసంత ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కెఐ వరప్రసాదరెడ్డి, ఎల్ఐసి సీనియర్ డివిజినల్ మేనేజర్ బి.ప్రసాదరావు, జి.హరికృష్ణ రాధికా దంప తులు, నమస్తే తెలంగాణ కెఎల్ రాజమ్ దంపతులు, గుంటుపల్లి అశ్వర్థ రామారావు, తదిత రులను గవర్నర్ చేతులమీదుగా డాక్టర్ చైతన్యరాజు, డాక్టర్ గజల్ శ్రీనివాస్, సత్కరింప జేసి, జ్ఞాపికలు అందజేశారు. తెలుగు అధికార భాష అంటున్నారని నిజానికి మమకార భాష కావాలని శాంతా వసంత ట్రస్టు వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కెఐ వరప్రసాదరెడ్డి అన్నారు. మాతృభాష వ్యాప్తి అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో పెట్టేలా హామీ తీసుకోవాల్సి ఉందన్నారు. ఏజాతి ఔన్నత్యమైనా వారి భాష, సంస్కృతి, సంప్రదాయం మీద ఆధారపడి ఉంటుందన్నారు. తెలుగులో ఎంతో వాఙ్మయం ఉందన్నారు. ఎంతోమంది కవులు తమ రచనలతో భాషను సుసంపన్నం చేశారన్నారు. అయితే పరాయిపాలన, విదేశీయుల దాడి వలన ఆర్థికం గానే కాకుండా భాష, సంస్కృతి పరంగా మనం ఎంతో కోల్పోయామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి నప్పటికీ పరాయిపాలన వాసలను పోకపోవడం వలన సుమతీశతకం,వేమన శతకం, రామాయణ, మహాభారతాలు పక్కన పెట్టేసి పక్కదారి పడితే సంస్కృతి ఏమౌతుందని ఆయన ప్రశ్నించారు. మన జీవనదులను స్త్రీ రూపంగా గంగమ్మ, గోదారమ్మ, కృష్ణమ్మా, నర్మదమ్మా అని పిలుస్తామని అలాగే భాష కూడా స్త్రీ రూపంగా భావించి అమ్మ భాషగా చెబుతామని ఆయన విశ్లేషించారు. మాతృభాషలో చదివితే పనికి రాకుండా పోతామని దురభిప్రాయం కల్గిసు_్తన్నారని ఆయన ఆవేదన చెందారు. భాషను మనం కాపాడాల్సిన అవసరం లేదని ఎందుకంటే భాషే మనల్ని ఉద్ధరించి కాపాడుతుందని డాక్టర్ వరప్రసాదరెడ్డి అన్నారు. తేనెలొలుకు పలుకు, చిలుక పలుకు, ఆమనీ, యామిని, వంటి పొందికైన పదాలతో పిల్లలకు మన భాష పట్ల మమకారం పెంచితే సరిపోతుందని ఆయన సూచించారు. పద్యం అనేదది కేవలం తెలుగు భాషలోనే ఉందని, ఇంకా ఎంతోమంది సుకవులు మన భాష ఉన్నతికి ఎన్నో రచనలు చేస్తూనే ఉన్నారని ఆయన చెబుతూ మనం కూడా భాష పట్ల మమకారం పెంచుకోవాలని ఆయన అన్నారు. తెలుగు భాషా వ్యాప్తికి మన రచనలను హిందీలోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. దేశంలో ఐదు హిందీ రాష్ట్రాలున్నా యని, రాష్ట్ర విభజన తర్వాత తెలుగు రాష్ట్రాలు రెండుకు చేరాయని ఈ విధంగా తెలుగు జాతి విడిపోవడం కాకుండా విస్తరించిందని పేర్కొన్నారు. తెలుగు భాషలో ఉన్న అవధానం, పద్యం ప్రక్రియలు ఏ భాషలోనూ లేవని ఆయన గుర్తుచేస్తూ, తెలుగు అష్టావధానాన్ని రాజ మండ్రికి చెందిన హిందీ అద్యాపకులు డాక్టర్ చేబోలు శేషగిరిరావు హిందిలో రాజమండ్రిలోనే అష్టావధానం చేశారని ఆయన గుర్తు చేశారు. తాను కూడా కొన్ని రచనలను హిందీలోకి అనువ దిం చానని ఆయన చెప్పారు. మన భాషలోని గొప్పతనాన్ని, మనవారి ఔన్నత్యాన్ని ఇతర ప్రాంతాల వారికి తెలియజెప్పడానికి అనువాదం అవసరమన్నారు. రంగస్థలం మీద నాటకాలు, హరికథలు, సినిమాలు చూడటం వలన సాహిత్యం చదవడం వలన మన తరానికి తెలుగు భాష పట్ల మమకారం ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. మన సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేయడా నికి ఎక్కువ కృషి జరగాలని డాక్టర్ లక్ష్మీప్రసాద్ అన్నారు. ఇంతమంది విద్యార్థులు హాజరైన నేపథ్యంలో ఈ మహాసభలు నూటికి 150 శాతం విజయవంతమయ్యాయని ఆయన కితాబిచ్చారు.

**మహాసభల నిర్వహణ అభినందనీయం ..**

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ కళలకు కాణాచి, సాంస్కృతిక రాజధాని అయిన రాజమండ్రిలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ గజల్ శ్రీనివాస్, డాక్టర్ చైతన్యరాజు ఈ మహాసభల ద్వారా తెలుగుకి వెలుగు తెస్తున్నారని అభినందించారు. నమస్తే తెలంగాణ వ్యవస్థాపకులు కెఎల్ రాజమ్ మాట్లా_డుతూ దేశవిదేశాల్లో ఉన్న 10 కోట్ల_ మంది తెలుగు ప్రజలను కలిపేది తెలుగు భాషేనన్నారు. అమ్మభాష నేర్చుకోవాలని చైతన్య విద్యాసంస్థల అధ్యక్షులు డాక్టర్ కెవివి సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ ఈ మహాసభలలో మూడు వేదికలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు టిటిడి సహకారంతో చతుర్వేద మహాయాగం పేరిట తిరుమల శ్రీవారి సన్నిధిలో ఏవిధంగా సేవలు జరుగుతాయో అలాగే ఇక్కడ కూడా ఐదు రోజులపాటు చేసు_్తన్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్రరాయ్ దంపతులు, పద్మభూషణ్ డాక్టర్ యార్ల_గడ్డ లక్ష్మీప్రసాద్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, మాజీమంత్రి పివి రాఘవులు, మంతెన కేశవరాజు, పైడా కృష్ణమోహన్, పెనుమత్స సూర్యనారాయణరాజు, యుకె విశ్వనాథరాజు, బొమ్ముల దత్తు, తెలుగు మహాసభల సమన్వయకర్త సునంద రమేష్, ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సలహాదారులు కె.రాంప్రసాద్, ఆకుల ప్రకాష్, కోట్ల కనకేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.



శనివారం రాజమహేంద్రవరంలో ఎవివి ప్రసాద్‌ను సత్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి భవాని ప్రసాద్

# భాషకు పత్రికలే ప్రాణం

**వార్త సహ సంపాదకులు ప్రసాద్**

## తెలుగు భాష సజీవంగానే ఉంటుంది

**ఎపి హైకోర్టు విశ్రాంత జడ్జి భవానీ ప్రసాద్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 6, ప్రభాతవార్త:** తెలుగు భాష సజీవంగానే ఉంటుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ అన్నారు. రాజరాజ నరేంద్ర వేదికపై శనివారం మధ్యాహ్నం పత్రికా సాహిత్య సదస్సు ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ భవానీప్రసాద్ మాట్లాడుతూ తెలుగు పత్రికలను కొని చదివి ప్రోత్సహించాలన్నారు. తెలుగు నేర్చుకోవడమే కాకుండా రాయడం, మాట్లాడటం విస్తృతంగా అలవాటు చేసుకోవాలని తద్వారా తెలుగు జాతికి కీర్తి పెంచాలని ఆయన సూచించారు. తెలుగు భాషకు పత్రికలే ప్రాణమని వార్త సహ సంపాదకులు ఎవివి ప్రసాద్ అన్నారు. పత్రికలు లేకుంటే భాష కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. నాడు ఇంగ్లీష్ నేర్చుకోవాలంటే ఆంగ్ల పత్రికలు చదివే వారున్నారు. జ్యోతి సంపాదకులు నాంపల్లి శ్రీనివాసశర్మ, ఆంధ్రపత్రిక సంపాదకులు మా శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గేయ సాహిత్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆంధ్రప్రదేశ్ విశ్రాంత న్యాయమూర్తి భవాని ప్రసాద్ చేతులమీదుగా సన్మానించి సత్కరించారు.

# పారిశుధ్య కార్మికులతో మరో సారి ప్రభుత్వ చర్చలు విఫలం

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పారిశుధ్య కార్మికులతో ప్రభుత్వ చర్చలు అసంపూర్ణగా ముగిసాయి.ప్రభుత్వ తమ డిమాండ్లు అంగీకరించనున్నందున చర్చలు విఫలమైనట్లు సీఐటీయు రాష్ట్ర నేత వి.ఉమామహేశ్వరరావు తెలిపారు. మంత్రి సత్యనారాయణ నేతృత్వంలో పారిశుధ్య కార్మికులను చర్చలకు పిలిచారు.ఈ చర్చలో కనీసం బేసిక్ 21వేలుపై అదనం రూ.3000లు పెంచాలని డిమాండ్ చేయాలని కోరామన్నారు పారిశుధ్య కార్మికుల సమస్యలపై మరో సారి బేటీ అవుతామన్నారు. యాక్సిడెంటల్ డెత్స్ విషయంలో రూ.5 నుంచి ఏడులక్షలకు పెంచటానికి అంగీకరించామని తెలిపారు..నేటి చర్చలో కార్మికలకు కాల్వలు,బాత్రూం క్లీనర్స్ సేవరేజ్,గార్బేజ్ సిబ్బం ది, మలేరియా వర్కర్స్‌వంటి 10క్యాటగిరిల వారికి రూ.21వేల కనీస వేతనం ఇస్తామన్నా మన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.15వేల,అలవెన్స్ స్ధానంలో మొత్తం జీతంగా పరిగణించాలని అని అడిగారు,నాన్ పీహెచ్ వర్కర్లు సంబంధించిన క్యాటగిరిల సమస్యలు అన్నింటిని వారం.10 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చామన్నారు, కార్మికులు ప్రభుత్వ డిమాండ్స్‌ను అంగీకరించడం లేదని సీఐటీ రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు తెలిపారు.సమస్యలు పరిష్కరిం చేందుకు తమ ఆందోళ చేస్తామన్నారు.

# ప్రజాసంక్షేమం-అభివృద్ధి కోసం ప్రధాని మోడి అవిరళ కృషి : కేంద్రమంత్రి భారతి ప్రవీణ్ పవార్



వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని జ్యోతిప్రజ్వలనచేస్తున్న కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమశాఖ సహాయమంత్రి భారతి ప్రవీణ్ పవార్

**జగ్గయ్యపేట, జనవరి 6, ప్రభాతవార్త :** దేశ ప్రజల ప్రజాసంక్షేమం-అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోడి అవిరళ కృషి చేస్తున్నారని, ఇంతకు ముందెన్నడూ అమలుచేయని వినూత్న పథకాలను ప్రధాని ప్రవేశపెట్టారని కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమశాఖ సహాయమంత్రి భారతి పవర్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో శనివారం ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత పట్టణ శివారులోని తొర్రగుంటపాలెంలో కొత్తగా నిర్మించిన వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంత్రి సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన నిర్మాణానికి కేంద్ర ఊసులేకుండా పేరు ఎలా పెట్టారంటూ అధికారులను ప్రశ్నించారు. హెల్త్ సెంటర్‌ను పరిశీలించి ఎక్కడా కనీసం ప్రధాని ఫోటో కూడా లేకుండా అంతా రాష్ట్ర ప్రభుత వ్వమే చేస్తున్నట్లు ఇలా ఎందుకు చేశారని సంబంధిత అధికారులను నిగ్గదీశారు. రెండు రోజుల్లో తీరు మార్చుకోవాలని లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పట్టణశివారులో షేర్‌మహ్మద్‌పేట క్రాస్‌రోడ్ వద్దవున్న పద్మసుందరి కళావేదికలో వికసిత భారత సంకల్పయాత్రలో పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమాలను ప్రారంభించారు. కాగా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో పరిష్కారానికి నోచుకోని పలు సమస్యలపై టిడిపి నేత అన్నెపాగ కిషోర్‌బాబు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్టరీల మైనింగ్, కాలుష్యం, అనుమతిల్లేకుండానే కెమికల్ ఫ్యాక్టరీలు కొనసాగటం, భూగర్భ జలాలు కలుషితమై ఇబ్బందులు పడటం, పశువులు, పక్షులు కలుషిత నీటి వలన చనిపోతుండటం, ఇఎస్ఐ ఆసుపత్రి లేకపోవటం, నియోజకవర్గ పరిధిలో ఏఐఐఎంఎస్ ఆసుపత్రి కూడా లేకపోవటంపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం అయ్యేట్లు చూడాలని కోరారు. కార్యక్రమాల్లో పలువురు జిల్లాఅధికారులు, బిజెపి జగ్గయ్యపేట నియోజకవర్గ కన్వీనర్ మెన్నె శ్రీనివాసరావు, కోకన్వీనర్ బొడ్డు మల్లిఖార్జునరావు, న్యాయవాది అన్నెపాగ ప్రఫుల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పరిటాల కుటుంబం రాప్తాడులో రక్తం పారించింది

**మరోమారు ఆలోచించండి.. సాయం చేసిన జగనన్నకు అండగా నిలవండి**

**ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి**



నూతన పెన్షన్లను పంపిణీ చేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో :** 2019 ఎన్నికల్లో మీ ఓటు వృథా కాలేదు. మీరు వేసిన ఓటు పేరూరు డా ్యంకు నీళ్లు తీసుకొచ్చింది. మీరు వేసిన ఓటు ఉచిత బోర్లకు శ్రీకారం చుట్టింది. మీరు వేసిన ఓటు డ్వాక్రా రుణాలను మాఫీ చేసింది. మీరు వేసిన ఓటు 45 నిండిన మహిళలకు అండగా నిలిచింది అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఎంసి పల్లి, కొండాపురం, పేరూరు, నసనకోట, పోలేపల్లి, కుంటిమద్ది, గంతిమర్రి గ్రామాల్లో శనివారం కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 2014-2019 వరకు నన్ను రామగిరి మంలంలోకి రానియ్యలేదు. ఎన్నిసార్లురావాలనుకున్నా ఎన్.ఎస్ గేటు వద్దే పోలీసులు ఆపేసేవారు. రామగిరి మండలంలోకి నువ్వు రాకూడదని చెప్పారు. ఎస్‌పిని క లిసినా, కలెక్టర్‌ను కలిసినా ఉపయోగం లేకుండా పోయింది. దాని పర్యావసనం 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తెలిసొచ్చింది. వారు నన్ను ఈ మండలానికి రానీయకపోయిండొచ్చు కానీ మీ గుండెల్లో నుంచి నన్ను తీసేయలేకపోయారు అని ఎమ్మెల్యే వెల్లడించారు. మీ బిడ్డ తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి రామగిరి మండలంలో మొదలు పెట్టిన ఉచిత బోర్లు అనేది శాసనమైన రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతోంది. పాదయాత్రలో జిల్లాకు రాప్తాడు నియోజకవర్గానికి వచ్చిన సమయంలో వైఎస్ జగనన్నకు ఉచిత బోర్లు అంశాన్ని కొందరు తీసుకెళ్లారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించిన మన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలోనూ పెట్టారని గుర్తు చేశారు. ఆ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత జగనన్న ఆశీస్సులు, మీ అందరి సహకారంతో పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకువచ్చి నిరూపించా అన్నారు. ఇన్నేళ్లుగా పరిటాలకుటుంబానికి ఓటు వేశారో ఏమి చేశారో చెప్పండి, ఎంతసేపు వారి గురించి చెప్పుకోవడం, మా చుట్టూ ఉన్నండి, మా వెనుకాల ఉండండి అని చెబుతున్నారు తప్ప చేసిందేమీ లేదన్నారు. ఒకసారి ఆలోచించండి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారు. మరో మారు ఆలోచించండి. సాయం చేసిన జగనన్నకు అండగా నిలవండి, జనాలు ఓట్లు వేసివేసి పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి ఈ రోజు 2 వేల ఎకరాలకు చేరుకుంది. రాప్తాడు నియోజకవర్గాన్ని పరిటాల కుటుంబం టిష్యూ పేపర్‌లా వాడుకుంది. ఇప్పటికే ధర్మవరం టికెట్ కావాలని ధర్నా చేస్తు న్నారు. 2026 నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మళ్లీ పెనుకొండకు వెళ్లి పోతారు. రెండుసార్లు నేను ఓడినా నియోజకవర్గం విడిచి పారిపోలేదు. కష్టంలోనూ సుఖంలోనూ మీతో పాటే మీకు తోడుగానే ఉన్నా అన్నారు. అప్పటి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. మైకులు పెట్టుకుంటే చాలా పరిటాలరవి అట్ల చేసినాడు ఇట్ల చేసినాడు అని మాట్లాడతారు, ఆయన చేసిందేమీ లేదు. రక్తం పారించాడు. వాళ్ల హయాంలో దుర్మార్గాలు, దోపిడీలు, హత్యలు, దౌర్జన్యాలు, జరిగాయన్నారు. మన హయాంలో ఎక్కడైనా రకర్తం చుక్క పడిందా..?అని ఎమ్మెల్యే వెల్లడించారు.



ఘనవ్యర్థాల నిర్వహణపై వర్క్‌షాపును ప్రారంభిస్తున్న పంచాయతీరాజ్‌శాఖ ప్రధానకార్యదర్శి రాజశేఖర్

# చెత్తనుండి సంపద సృష్టించేందుకు కృషిచేయాలి

**విజయవాడ(గన్నవరం), జనవరి 6, ప్రభాతవార్త :** మున్సిపాలిటీలు, గ్రామాల్లో వచ్చే ఘనవ్యర్థాల నుండి సంపదసృష్టి ంచేందుకు అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్రపంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రధానకార్యదర్శి బి.రాజశేఖర్ తెలిపారు. తడిచెత్త నుండి ఎరువును తయారు చేయటం, పొడిచెత్తను రీసైక్లింగ్‌కు పంపిచటం ద్వారా చెత్తసమస్యను నివారించవచ్చున్నారు. గ్రామీణాభివృద్ధిశాఖ, స్వచ్ఛాంధ్రకార్పోరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని అమ్మ కళ్యాణమండపంలో శనివారం ఇంటిగ్రేటెడ్ అండ్ సస్టైనబుల్ సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎస్ఎల్ఆర్‌యం) ప్రాజెక్టు నమూనాలపై జిల్లా అధికారులకు ఒకరోజు వర్క్‌షాపు నిర్వహించారు. ప్రస్తుతం గ్రామాలు పట్టణాల్లో చెత్తసమస్య అధికమైందని, దీనిని నివారించేందుకు చెత్తనుండి సంపదసృష్టించేందుకు కొత్తకొత్త పద్ధతులు అవలంబించాలని రాజశేఖర్ ఈసందర్భంగా సూచించారు. చెత్తనుండి సంపద సృష్టి ంచేందుకు అవసరమైన అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రభత్వం కృషిచేస్తుందన్నారు.

ఈసందర్భంగా ఘన, నీటి వ్యర్థాల నిర్వహణపై టాటాట్రస్ట్ ప్రతినిధి మనోజ్ వివరించారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛాంధ్రకార్పోరేషన్ యండి గంధం చంద్రుడు, ఎస్ఎల్ఆర్‌యం వ్యవస్థాపకులు సి.శ్రీనివాసన్, గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ సూర్యకుమారి, ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, ఆన్‌లైన్ విధానంలో పలు జిల్లాల కలెక్టర్‌లు పాల్గొన్నారు.

# వెల్లువెత్తిన భవానీ మాలధారులు

**నగరమంతటా దుర్గమ్మ శరణుఘోష, సౌకర్యాలపై ఇఓ పరిశీలన**

**ఇంద్రకీలాద్రి, జనవరి6, ప్రభాతవార్త:** భవానీ మాలలు ధరించి భక్తితో ఇంద్రకీలాద్రికి తరలివచ్చే భక్తజనం వెల్లువలా మారింది. శనివారం పెద్దఎత్తున భవానీలు దుర్గమ్మ ఆలయానికి తరలివచ్చారు. అక్కడ గిరి ప్రదక్షిణగావిస్తూ జై దుర్గ నామస్మరణలతో ఉప్పొంగిన ఉత్సాహంతో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలన్ని కలియతిరుగుతూ భక్తులకందుతున్న సౌకర్యాలను ఎక్కడికక్కడ పరిశీలిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**నిత్యాన్నదానానికి రు.1లక్ష విరాళం :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆలయంలో నిత్యం నిర్వహించే అన్నదాన పథకానికి బాపులపాడు కు చెందిన వడ్డి త్రివేణి కుమార్, కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళాన్ని శనివారం అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసి, తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



గిరి ప్రదక్షణ చేస్తున్న భవానీలు

**మూడో రోజు 65 వేలమంది భక్తులకు దర్శనం:** ఇక భవానీ దీక్షలు విరమణలు ప్రారంభమయిన శుక్రవారం మూడోరోజు సుమారు 65 వేలమంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు ఇఓ కెఎస్ రామారావు మీడియాకు శనివారం వెల్లడించారు. 2.85లక్షల లడ్డూ ప్రసాదం భక్తులు కొనుగోలు చేశారన్నారు. 13080మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారన్నారు. 11 వే ల 700మంది భక్తులకు అమ్మవారి అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాన్ని అందజేశామన్నారు.

# మంగళగిరి వైసిపి టిక్కెట్ నాదే: గంజి చిరంజీవి

**ప్రభాతవార్త ప్రతినిధి, విజయవాడ, జనవరి 6, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా తానే పోటీ చేస్తానని, వైసిపి టిక్కెట్ తనకే ఇస్తారని మంగళగిరి వైసిపి ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి స్పష్టం చేసారు. శనివారం సోషల్‌మీడియాలో వస్తున్న కథనాలపై పలువురు మీడియా ప్రతినిధులు చిరంజీవిని ప్రశ్నించగా ఆయన పై విధంగా స్పందించారు. సోషల్ మీడి యాలో వస్తున్న కథనాలన్ని దుష్ప్రచారాలుగా ఆయన తోసిపుచ్చారు. వీటిని ప్రజలు ఎవరూ నమ్మవద్దని సూచించారు. చేనేతవర్గానికి చెందిన తనకు మంగళగిరి నుండి పోటీచేసే అవకాశం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చారని దానిని ఓర్వలేని కొందరు లేనిపోని అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరి వైసిపిలో విబేధాలు లేవని అందరూ ఒక్కతాటిపై కలిసికట్టుగా పనిచేస్తున్నామని ఆయన వివరించారు.





రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకుంటున్న విద్యార్థిని సాయి అపర్ణ

# కృషి పట్టుదలకు తార్కాణం సాయి అపర్ణ

**అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో:** జెఎన్టీయులో టాపర్లకే టాప్ గేట్స్ సవిద్యార్థిని.. కృషి పట్టుదల, దీక్షతో ఏదైనా సాధించ వచ్చునని, అటానమస్ గుత్తి గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల, విద్యార్థిని సాయి అపర్ణ నిరూపించింది. శనివారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతాకాన్ని పొందింది. గుంతకల్లుకు చెందిన ఈమె గేట్స్‌లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఇంజినీరింగ్ విద్య నభ్యసించింది. యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవంలో, 72 ఇంజినీరింగ్, 39 ఫార్మసీ, 23 ఎంబిఎ కళాశాలలు ఉండగా, వారిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు 71 మంది స్వర్ణ పతకాలు సాధించారు. అయితే విద్యార్థిని అపర్ణ 93.26 శాతంతో టాపర్లకే టాపర్‌గా నిలిచారు. శనివారం యూనివర్సిటీ స్నాతకోత్సవంలో, ఈమె రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు.

## సంక్రాంతి పండుగకు విజయనగరం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసు



విజయనగరం అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగ సందర్భంగా విజయనగరం జిల్లా నుంచి హైదరాబాద్, విజయవాడ ప్రత్యేక సర్వీసులు సాధారణ చార్జీలతో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రజా రవాణా అధికారి సి.హెచ్. అప్పలనారాయణ తెలియజేశారు. శనివారం తమ కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ నెల 10,11,12,13 తేదీలో ఈ రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సర్వీసులకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు ఎపిఎస్ ఆర్టీసీ ఆన్‌లైన్ డాట్ ఇన్ వెబ్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే సదుపాయం కలదన్నారు. ఈ ఆన్‌లైన్ సదుపాయం వలన ప్రయాణీకులు రెండు వైపుల ఒకేసారి టిక్కెట్లు బుక్ చేసుకున్నచో వారికి రెండు వైపుల పది శాతం రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా సాధారణ చార్జీలతో పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, ఎస్.కోట రూట్లలలో ప్రయాణీకులకు రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బస్సులు నడపబడుతుందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రయాణీకులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎపిఆర్టీసీ సేవలను వినియోగించుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు.

## వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాలి

విజయనగరం అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్‌లో జరగబోవు ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి క్రైస్తువులందరూ సహకరించి రెండోసారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చొబెట్టాలని క్రైస్తువులకు పిలుపునిచ్చారు. శనివారం వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనారిటీ జిల్లా కార్యవర్గం సెమ్స్ మెమోరియల్ బాప్టిస్టు చర్చిలో నిర్వహించారు. ఈ సమావేశం ఆశజాన్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలాడ ఆనందరావు పాల్గొన్నారు. జగన్మోహన్‌రెడ్డి క్రైస్తవులకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారని ఆయన తెలిపారు. అందువల్ల జగన్మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయితే క్రైస్తువులకు మరింత మంచి జరిగే అవకాశం ఉన్నందున ప్రతీ ఒక్క క్రిస్టియన్ ఆయనను ముఖ్యమంత్రి చేసేందుకు పెద్దఎత్తున కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సిపి క్రిస్టియన్ మైనారిటీ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చండి ఎఐటియుసి




విజయనగరం అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ స్టేట్‌బ్యాంకు మెయిన్ బ్రాంచి నుంచి నగరపాలక సంస్థ వరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర నాయకుడు సుబ్బారాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు మొత్తం పరిష్కారం చేస్తానని హామీ అయితే ఇచ్చారు గాని నేటి వరకు ఒక్క హామీ కూడా అమలు జరగలేదన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇస్తానని కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని సీఎం అన్నీ మరచిరాని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రికి పారిశుద్ధ్య కార్మికులకు 26 వేల రూపాయలు ఇవ్వడానికి మనస్సు అంగీకరించడం లేదో తెలియజేయాలన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల హామీలు అమలు చేసేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వీరికి ఎంత ఇచ్చిన తమ కష్టం తీరదని తక్షణమే కార్మికులను పండుగ పూట పస్తులు ఉంచకుండా 26వేల రూపాయల జీతాన్ని చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, ఎఐటియుసి ప్రదాన కార్యదర్శి జలగడుగుల కామేష్, తుపాకుల శ్రీను, కల్యాణం శ్రీను, దయాల్ శ్రీను పాల్గొన్నారు.

## బీసీ సామాజిక చైతన్య సభను విజయవంతం చేయండి

విజయనగరం అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ వైసిపి ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రాష్ట్ర బీజీపీ ఓబిసి అధ్యక్షుడు రొంగలి గోపీ శ్రీనివాస్ అన్నారు. జనవరి 7న ఆదివారం విశాఖపట్నంల జరిగే ఉత్తరాంధ్ర బీజీపీ బీసీ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు నదుకుదుటి ఈశ్వరరావు సూచనల మేరకు విజయనగరం భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సామాజిక చైతన్య సభకు ముఖ్య అతిధులుగా ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజీపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కూడా హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓబీసీ ప్రజానీకం పడుతున్న సాదక బాదకాలను ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. బీసీ సమాజం నుంచి వచ్చిన మన ప్రియతమ నేత నరేంద్రమోడీని ఆదర్శంగా తీసుకుని బీసీల ఆత్మగౌరవం కోసం బీజీపీ బీసీలకు అండగా నిలుస్తుందన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ బిజీపేయేనని తెలిపారు. ఆదివారం జరగబోవు బీసీ సామాజిక చైతన్య సభకు విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో బీసీలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుదీర్, గొలగాన రమేష్‌యాదవ్, గుంటుబోయిన కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కోట పోలీస్టేషన్‌కు కొత్త సిఐ ఎస్ఐలు



శృంగవరపుకోట, జనవరి 6 ప్రభాతవార్త :

రానున్న జనరల్ ఎన్నికలకు సంబందించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలీసుశాఖలో బదిలీలు ప్రక్రియలు జరిగాయి. ఇందులో భాగంగా ఎస్.కోట సర్కిల్ పోలీసుస్టేషన్‌కు ఇద్దరు కొత్త సిఐలు ఒకే ఎస్.ఐ బదిలీపై రానున్నారు. విశాఖ రేంజ్ పరిధిలో విఆర్‌లో ఉన్న ఇద్దరు సిఐలు వై.మురళీరావు, సి.హెచ్ షణ్ముఖరావు అలాగే జిల్లాలోని గజపతినగరం ఎస.ఐ సి.హెచ్ గంగరాజు, ఎస్.కోట పోలీస్టేషన్‌కు బదిలీపై రానున్నట్లు సమాచారం. అలాగే ఇక్కడ సర్కిల్ పోలీస్టేషన్‌లో విదులు నిర్వహిస్తున్న సిఐ ఎస్.బాలసూర్యారావును విశాఖ రేంజ్ విఆర్‌కు అలాగే ఎస్.ఐ లోవరాజును బొబ్బిలి స్టేషనకు బదిలీ అయినట్లు తెలుస్తుంది. మరో నాలుగు రోజుల్లో కొత్త సిఐలు, ఎస్ఐలు బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

రామభద్రపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుండా దశలవారీగా సామాజిక పింఛన్లను మూడు వేల వరకు పెంచడంతో అవ్వాతాతలు ముఖాల్లో ఆనందం నింపారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. శనివారం రామభద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పింఛన్లు మూడు వేల రూపాయలు పెంచడంతో అవ్వాతాతల్లోనే కాక దివ్యాంగులు వితంతువులు ఒంటరి మహిళలు ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. గతంలో జనబూమి కమిటీల పెత్తనంతో పింఛన్లు మంజూరు కష్టతరంగా ఉండేదని వైసిపి ప్రభుత్వంలో అలా కాకుండా పార్టీలకతీతంగా పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపిపిలు బెల్లాన ప్రసాద్, పెంకి శేఖర్, బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, జెసిఎస్ కన్వీనర్ చింతల సింహచలం, ప్రభుత్వ అధికారులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు వితరణ



గుర్ల, జనవరి 6 ప్రభాతవార్త :

దీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొత్స సందీప్ స్థానిక గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలు వితరణ చేశారు. శనివారం సంస్థ ప్రతి నిధి గంట అప్పలరాజు స్థానిక సర్పంచ్ ఇజ్జిరోతు ప్రసాద్ చేతుల మీదుగా లైబ్రేరియన్ రామారావుకు అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత పోటీ పరీక్షల్లో విజయం సాధించి అభివృద్ధి చెందాలన్నది ఫౌండేషన్ ఉద్దేశ్యమన్నారు. వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న గ్రామీణ ప్రాంత యువతకి దీరా ఫౌండేషన్ నిపుణులు ఆధ్వర్యంలో ప్రత్యేకించి తయారు చేసిన మూడు వేల రూపాయలు విలువ చేసిన పోటీ పరీక్ష పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లైబ్రేరియన్ రామారావు, పంచాయతీ సర్పంచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేను వైఎస్ఆర్‌సిపిలో కొనసాగుతున్నా-వాసిరెడ్డి

బొబ్బిలి, జనవరి 6ప్రభాతవార్త

నేను రాజకీయాలో ఉన్నంతవరకు వైఎస్ఆర్‌లో కొనసాగుతానిని ఎపి రాష్ట్ర కొప్పులవెలమ (బిసీ)వెల్ఫేర్‌అండ్ డెవలప్మెంమెంటు కార్పోరేషన్ డైరెక్టర్‌వాసిరెడ్డిఅనురాద ఒక ప్రకటనలో తెలియ జేసారు. నేను పార్టీమారుతున్నానని దుష్ప్రచారాలను తిప్పికొట్టారు.నాకు నమ్మకంతో కొప్పులవెలమ డైరెక్టర్‌గా పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి,మంత్రులు బొత్ససత్స సత్యనారయణ, దర్మాన ప్రసాదురావు,మజ్జిశ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు నాకు ఈపదవి ఇచ్చినవారు నమ్మకాన్ని నేను వమ్ముచేయనిని అమె తెలియజేసారు.నేను పార్టీని వీడనున్నానని కొంతమంది దుస్ప్రసారం చేయడం పై ఈప్రకటన ఇవ్వవలసి వచ్చిందని అన్నారు. మాకుటుంబం మొదటి నుంచి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఉన్నపుడు నుంచి మాకుటుంబం కాంగ్రెస్‌లో ఉందని అన్నారు.మేము స్వర్గీయరాజశేఖరరెడ్డి అభిమానులమని అన్నారు.తమ కుటుంబం ఎల్లపుడు అనేక సంక్షేమకార్యక్రమాలు చేస్తున్నారని మేము ఎల్లపుడు ప్రజలమనుసులమి అన్నారు.త్వరలో వైఎస్‌ర్ జెంఢా ఎగరవేయడానికి కృషి చేస్తానని అన్నారు.

## జిఓ కాఫీలు ధగ్ధం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బొబ్బిలి, జనవరి 6ప్రభాతవార్త

అంగన్‌వాడీ కార్యకర్తలు కొంతకాలంతో ధర్నా చేస్తున్న దృష్యా ప్రభుత్వం ఎస్మా ప్రకటించడపై కార్యకర్తలు బగ్గుమన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి మాఅక్కచెల్లెలు అని మాపై యుద్ధప్రకటించారని అన్నారు. జిఓ నెంబర్ 2ప్రకటించడపై కార్యకర్తలు జిఓ ప్రతితులు దగ్ధంచేసారు. అనంతరం ప్రభుత్వం పై వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో చైతన్యకుమారికి కాంస్యం

నెల్లిమర్ల, జనవరి 6 ప్రభాతవార్త



అరుణాచల ప్రదేశ్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో విజయనగరంలోని అయ్యన్నపేట గ్రామానికి చెందిన వై.చైతన్యకుమారి 81 కిలోల కేటగిరీలో పాల్గొని యూత్, జూనియర్ విభాగాల్లో కాంస్య పతకం సాధించినట్లు కోచ్ , జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి చల్లా రాము చెప్పారు.ఈమె స్నాచ్‌లో78 కిలోల బరువు, క్లీన్ అండ్ జర్క్‌లో 91 కిలోలు మొత్తం 169 కిలోల బరువు ఎత్తి ఈ పతకం సాధించినట్లు ఆయన వివరించారు. చైతన్య కుమారిని చల్లా రాముతో పాటు జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అద్యక్షుడు లక్ష్మీనారాయణ,రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.లక్ష్మీ, కార్యదర్శి ధిన్నాబాబు, బడేటి వెంకటరామయ్య అభినందించారు

## నిరుద్యోగుల ద్రోహి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

### తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు వేమలి చైతన్యబాబు

గజపతినగరం, జనవరి 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో నిరుద్యోగులను నిలువునా ముంచిన ద్రోహి సిఎం జగన్మోహనరెడ్డి అని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు వేమలి చైతన్యబాబు విమర్శించారు. గజపతినగరంలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఎన్నో రకాల హామీలు ఇచ్చి అధికారంలోనికి వచ్చిన తర్వాత యువతను, ప్రజలను, నిరుద్యోగులను మోసంచేశారని ఆయన ఆరోపించారు. చంద్రబాబునాయుడు 18వేల డిఎస్‌సి ఉద్యోగాలు,6వేలకు పైగా పోలిసు ఉద్యోగాలు, 4 వేలు ఎపిపిఎస్‌సి ఉద్యోగాలు, 5616 బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేసినా ఇంకా 2.30లో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆయన వివరించారు. అధికారంలోనికి వచ్చిన తర్వాత జగన్ యువతను దగా చేశారని చైతన్య బాబు విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల్లో 73 శాతం మంది పట్టభద్రులే ఉండడం జగన్ రెడ్డి పాలనకు నిదర్శనమని అన్నారు. తెలుగుయువత నియోజక వర్గ అధ్యక్షుడు పెద్దిరెడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో చాలామంది యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు.ఈ సమావేశంలో పలు డిమాండ్లతో కూడిన ప్లకార్డులను వారు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి తామాడ రమేష్, మండల అధ్యక్షుడు పొట్నూరు అప్పలస్వామి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుంకరిచిన్నంనాయుడు, తెలుగుయువత నాయకులు గేదెల రామసత్యం, మాడుగుల భానుప్రకాష్, పొట్నూరు నారాయణరావు,డివిఆర్,శనపతి గణేష్, శాస్త్రి, శ్రీను, చిన్నా తదితరులు పాల్గొన్నారు

## భద్రకాళి వేషధారణతో అంగన్‌వాడీల నిరసన



గజపతినగరం, జనవరి 6 ప్రభాతవార్త

తమ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ నియోజక వర్గంలోని అంగన్‌వాడీలు గత 26 రోజులుగా కొనసాగిస్తున్న నిరసన శిబిరంలో భాగంగా శనివారం భద్రకాళీ వేషధారణతో నిరసన తెలిపారు. గొబ్బు బొమ్మలు పెట్టి రామణాచందనాలు అనే పాట పాడి వాటి చుట్టూప్రదర్శన చేశారు. సంక్రాంతి పండుగ ఇక్కడే చేసుకోవాలా ముఖ్యమంత్రి గారూ ! అంటూ ప్రశ్నించే విధంగా చింతపండు, ఇటుకతో ఇత్తడి సామాన్లును తోముతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రోజెక్టు అధ్యక్షురాలు సుభాషిణి సెక్టార్ నాయకురాలు రాములమ్మ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా డిమాండ్లన్నీ తాము పరిష్కారం చేస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలుచేయాల్సిన ప్రభుత్వం అంగన్‌వాడీలను కోర్టు కార్డును తెచ్చుకోమని చెప్పడం తప్పించుకోవడం అవుతుందని వారు పేర్కొన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కారం కాని ఎడల సంక్రాంతి పండుగను కూడా నిర్వహించడానికి తాము సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాణి,రేణుక, దమయంతి, నరసమ్మ, పద్మ పాల్గొన్నారు. భద్రకాళి పాత్రలో నరసనమ్మ సుభాషిణి, ధనలక్ష్మి, రూప,కుసుమలు పాల్గొన్నారు.

### ఎస్మా జిఓ పత్రాలు కాల్చివేత

అంగన్‌వాడీలు తలపెట్టిన ఉద్యమాన్ని నిషేదిస్తూ ప్రభుత్వం శనివారం జారీచేసిన ఎస్మా ఉత్తర్వులు (జిఓ నం.2) పత్రాలను అంగన్‌వాడీలు కాల్చివేశారు. ఈ తరహా బెదిరింపులకు తాము బెదిరేదిలేదని వారు స్పష్టం చేశారు.

## చంద్రబాబు సిఎం అవ్వాలని తిరుపతికి

### పాదయాత్ర చేపట్టిన అశోక్‌కు బంగార్రాజు సంఘీభావం

భోగాపురం, జనవరి 6 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో సిఎంగా చంద్రబాబునాయుడు రావాలని నెల్లూరు జిల్లా టిడిపి బిసి మైనారిటీ విభాగం అధ్యక్షుడు చింతల అశోక్ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంనుంచి తిరుపతికి తలపెట్టిన పాదయాత్రలో భాగంగా పోలిపల్లి వద్ద శనివారం ఆయనకు టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద స్వాగతం పలికారు. కొద్ది దూరం ఆయనతో పాటు పాదయాత్రలో నడిచి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బంగార్రాజు పాదయాత్ర తలపెట్టిన అశోక్‌ను అభినందించారు. అశోక్ పాదయాత్ర విజయవంతం అవుతుందని, అలాగే అందరూ కోరుకుంటున్నట్లు చంద్రబాబునాయుడు ఈ ఎన్నికల్లో సిఎం అవడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజుతో పాటు పార్టీ భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బంగార్రాజును కలిసిన బ్రాహ్మణ సమితి కన్వీనర్ రాకేష్‌శర్మ



భోగాపురం, జనవరి 6 ప్రభాతవార్త

టిడిపి విజయనగరం జిల్లా బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్‌గా నియమితులైన టిడిపి నేత ఇనుగంటి రాకేష్‌శర్మ మర్యాదపూర్వకంగా శనివారం నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజును కలిశారు. ఈసందర్భంగా బంగారాజుకు కృతజ్ఞతగా దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపు నిర్వాహకుడు అరెస్టు



నెల్లిమర్ల, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని బొప్పడాం గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపును నడుపుతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి ఆయన వద్ద నుంచి 49 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి.నారాయణరావు చెప్పారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## రా కదలిరా కార్యక్రమం సందర్భంగా 10న భారీ బహిరంగ సభ

విజయనగరం, జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుఎనాయుడు నిర్వహిస్తున్న రా కదలిరా కార్యక్రమం సందర్భంగా ఈ నెల 10వ తేదీన బొబ్బిలిలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ విషయమై చర్చించేందుకు శనివారం విజయనగరం ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులు బొబ్బిలి కోటలో పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున జిల్లా ముఖ్య నాయకులు బొబ్బిలి కోటలో పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పరాశ్ట్ర శ్రేణులు అందరూ కృషి చేయాలని కోరారు. ప్రజల్లో ప్రస్తుత వైకాపా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉన్నదని, దానికి నిదర్శనంగా ఈ సభ నిలిచేలా నిర్వహించాలని తీర్మానించారు. సమావేశం అనంతరం బహిరంగ సభ నిర్వహించే బొబ్బిలి రాజా కళాశాల గ్రౌండ్‌ను పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు, గుమ్మడి సంద్యారాణి, మాజీ మంత్రి సుజయ్‌కృష్ణరంగరావు, కావాలి ప్రతిభాభారతి, రాష్ట్ర పార్టీ పరిశీలకుడు కూన రవికుమార్, వేపాడ చిరంజీవి, బెందాళం అశోక్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు బేబినాయన, కొండపల్లి అప్పలనాయుడు, కోండ్రు మురళీమోహనన్, అదితిగజపతిరాజు, కర్రోతు బంగార్రాజు, తోయక జగదీశ్వరి, బోనెల విజయ్‌చంద్ర, టీడీపీ ముఖ్య నాయకులు ఆర్.పి.భంజ్‌దేవ్, బగ్గు రమణమూర్తి, పివీజి కుమార్, బాబ్జి, ఐవిపి రాజు, మహంతి చిన్నంనాయుడు, తెంటు లక్ష్మునాయుడు, కరణం శివరామకృష్ణ, కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, చింతల రామకృష్ణ, అల్లాడ బాస్కరరావు, ఇతర ముఖ్యనాయకులు, పార్టీ పరిశీలకులు హాజరయ్యారు.

## మోసగాళ్లు మాయ మాటలకు మళ్లీ బలికావద్దు

### పింఛన్ పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం

పాచిపెంట, జనవరి 6 ప్రభాతవార్త



టీడీపీ మోసగాళ్ల మాయ మాటలకు మళ్లీ బలికావద్దని డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడక రాజన్నదొర అన్నారు. మండల కేంద్రమైన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బి.ప్రమీల అధ్యక్షతన శనివారం నూతనంగా మంజూరైన, నూతనంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం మీద ఏ రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ ఇస్తున్నంత పింఛణ్ ఇవ్వటం లేదన్నారు. కరోనా వంటి కష్టకాలం ఎదురైనప్పటికీ కూడా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీ కూడా తుచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో పింఛన్ కావాలి అంటే తెలుగుదేశం పార్టీ నాయకులు చుట్టూ జన్మభూమి కమిటీ సభ్యులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినప్పటికీ కూడా పింఛన్ వచ్చే పరిస్థితి ఉండేది కాదన్నారు. మంజూరైన పింఛన్ల కోసం రోజుల తరబడి పంచాయతీ కార్యాలయం దగ్గర పడి కాపులు కాసి పరిస్థితి ఉండేదన్నారు. కానీ ఈ రోజు ఒకటో తేదీ తెల్లవారి ఐదు గంటలకే వలంటీర్ మీ ఇంటి ముంగటికి వచ్చి అప్యాయతకి మిమ్మల్ని పలకరించి పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. 2014లో 600 బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేశాడన్నారు. మళ్ళీ అవే మామమాటలు చెప్పుకుంటూ వేషగాడు అయిన పవన్ కల్యాణతో కలిసి ప్రజల ముంగిటికి వస్తున్నాడని, ఆ మాయ మాటలు ప్రజలు గ్రహించాలన్నారు. ఎంపిపిడివో లక్ష్మీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శులు పాచిపెంట వీరంనాయుడు, డోలబాబ్జి, దండి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపిలో కోరిపల్లి రవీంద్ర నాద్, మీసాల నారాయణ, స్థానిక ఎంపిటిసి దండి ఏడుకొండలు సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ముట్టడిస్తాం వెనక్కి తగ్గం : కార్మికులు

సాలూరు, జనవరి 6 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు 12వ రోజు చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం ఉదయం పట్టణ పురపాలక సంఘం కార్యాలయాన్ని కార్మికులు ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్.వై.నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళ్లుండి గుడ్డిగాను, చెవిలుండి మూగగాను నటిస్తుందని కళ్లు కనపడేటట్లు చెవులు వినపడేటట్లు శనివారం కార్మిక వర్గం చేపట్టిన ముట్టడి ద్వారా జయప్రదం చేసిన కార్మిక వర్గానికి విప్లవ అభినందనలు తెలిపారు. ప్రభుత్వం స్పందించుకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం తప్ప వెనుక్కి తగ్గమని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రభుత వ్యం నిర్లక్ష్యాన్ని విడనాడకుంటే ఈ నెల 8వ తేదీన పెద్దఎత్తున కలెక్టరేట్లు ముట్టడి చేపడతామని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రాముడు, శంకర్, రవి, శ్రీను, స్వప్న, ఈశ్వరరావు పాల్గొన్నారు.

## శ్రీరాముడు అక్షంతలు పంపిణీ

శృంగవరపుకోట, జనవరి 6 ప్రభాతవార్త

అయోధ్యలో ఈ నెల 22వ తేదీన రామ మందిరం ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని శ్రీరాముని దివ్వ అక్షతలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఎస్.కోట పట్టణంలో పంపిణీ చేశారు. శ్రీరాముని చిత్ర పటంతో ర్యాలీ నిర్వహిస్తూ బిజెపి నాయకులు డి.సూర్యారావు, రామభక్తులు కలిసి పట్టణంలో మొండివీధి, చినవేమలవీధి, గౌరీశంకర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్ళి అక్షతలు పంపిణీతో పాటు రామ మందిరం ప్రతిష్ట ఆహ్వాన పత్రిక, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర పొట్నూరు వరలక్ష్మి, రామభక్తులు పాల్గొన్నారు.


## రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలు

కురుపాం, జనవరి 6 ప్రభాతవార్త



ప్రధాన రహదారిపై బైఠాయించి అంగన్వాడీలు తమ నిరసనను శనివారం తెలియజేశారు. రోజుకు ఒక విధంగా వారి నిరసనలు తెలియజేస్తున్నారు. తాము నిరాహారదీక్ష చేస్తూ 25 రోజులు అయినప్పటికీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పూనుకుందన్నారు. తమ సమస్యలను పరిష్కరించడానికి ఏ మాత్రం ముందుకు రావడ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించే వరకు ఎన్ని అడ్డంకులు వచ్చినా సమ్మె చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు సరళ కుమారి, సరోజ, సిఐటియు జిందాబాద్ తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ



మెంటాడ, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని ఇద్దనవలస గ్రామ పంచాయతీలో బాబు ష్యూరిటీ గ్యారంటీ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. సైకిలెక్కి గ్రామాలన్నీ చుట్టేద్దాం ఫ్యాన్ రెక్కలు విరిచేద్దాం వినూత్న నినాదాలతో భవిష్యత్ గ్యారంటీ రానున్న చంద్రన్న పాలన మినిఫెస్టులు కొనిన గ్రామస్తులకు వివరిస్తూ మహాశక్తి పథకాలను తీసుకెళుతూ ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేస్తూ మహాశక్తి పథకం ద్వారా ఆడబిడ్డ నిద 18 ఏళ్ళు నిండిన మహిళకు నెలకు 1500 నేడాది రూ. 18 వేలు ఐదేళ్ళకు 90 వేలు ప్రజలను ఉత్సహపరిచారు. ఈ కార్యక్మంలో ఎంపిటిసి పెసిడెంట్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

empfy file:Layout 1 1/1/02 6:52 AM Page 1



# శరవేగంగా 'తండేల్' పనులు


తండేల్ చిత్రం యూనిట్ ప్రీప్రొడక్షన్ పనుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చాలా హార్డ్ వర్క్ చేసింది. ఇపుడు సినిమా షూటింగ్ సరషెస్‌ను ఆస్వాదిస్తోంది.. సినిమాకు సంబంధించిన పనులు వేగంగా జరుపుతోంది.. తాజాగా సారాంశాన్ని ఆవిష్కరించి విజువల్ ట్రీట్ అందించారు. చేపలు పట్టటానికి సముద్రం మధ్యలో ఉన్న నాగచైతన్య పాత్రను పరిచయం చేయటంతో గ్లింప్స్



ప్రారంభమవుతుంది.. అనుకోకుండా వారు పాకిస్తాన్ జలాల్లోకి ప్రవేశించినపుడు వారిని కరాచీలోని సెంట్రల్ జైలులో బంధిసానతరు.. అక్కడ వారికి కఠినమైన శిక్షణ వేస్తారు.. రాజు ప్రేమికురాలిగా సాయిపల్లవి బుజ్జి పాత్రలో నటించింది.. నాగచైతన్య మునుపెన్నడూ చూడని రస్టిక్ అవతార్‌లో కన్పించారు. శ్రీకాకుళం యాసను అద్భుతంగా పలికారు.. చైతు ప్రీప్రొడక్షన్ కు మంచి సమయానిన కేటాయించారు.. ఇందులో మాండలికం, బాడీ లాంగ్వేజ్‌లో బాగుండేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.. సాయిపల్లవి అందంగా కన్పించింది.. ప్రేమకథ నెక్స్ట్ లెవల్‌లో ఉంది.. దర్శకుడు చందు మొండేటి గ్లింప్స్ ద్వారా కోర్ పాయింట్‌ను వెల్లడించారు.గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మించారు.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించారు. ప్రస్తుతం షూటింగ్ కర్ణాటకలోజరుగుతోంది.

# నారా రోహిత్ మూవీ రెగ్యులర్ షూటింగ్

ప్రతినిధి2 తో గ్రాండ్ కమ్‌బ్యాక్ ఇస్తున్న హీరో నారా రోహిత్.. తన ల్యాండ్‌మార్క్ 20వ చిత్రాన్ని అనౌన్స్‌చేశారు. సందీప్ పిక్చర్స్ ఎస్‌పిపి బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్న ఈసినిమాతో వెంకటేష్ నిమ్మలపూడి దర్శకుడిగా పరిచయం అవుతునానసరు. అందరినీ ఆకట్టుకునేలా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. తాజాగా శనివారం పూజా కార్యక్రమాలతో సినిమా లాంచ్ అయ్యింది.. సంతోష్ చిన్నపొల్ల,




గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి, విజయ్‌కృష్ణ, స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు.. ప్రదీప్‌ఎం వర్మ కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి షాట్‌కుగౌతమ్‌రెడ్డి క్లాప్ ఇచ్చారు. విజయ్‌కృష్ణగౌరవ దర్శకత్వం వహించారు.. రెగ్యులర్ షూటింగ్ శనివారం నుంచి స్టార్ట్ అయ్యింది.. విర్తి వాఘవి కథానాయికగా నటిస్తోంది. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

## 'సైంధవ్'లో యూనిక్ క్యారెక్టర్ చేశా

**విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్... శైలేష్ కొలను దర్శకత్వం వహించారు.. సంక్రాంతి కానుకగా ఈనెల 13న రాబోతోంది.. ఈ నేపథ్యంలో నవాజుద్దీన్ సిద్ధిఖీ మీడియాతో మాట్లాడారు.**

**మీ నటనతో దేశవ్యాప్తంగా ప్రేక్షకారణ పొందారు.. తెలుగులోకి రావటానికి ఆలస్యానికి కారణం?**

ప్రతి నటుడు ఒక మంచి కథ కోసం ఎదురుమాస్తాడు.. నేను కూడ అలా సరైన స్క్రిప్టు కోసం ఎదురుమాశాను. అది సైంధవ్‌తో కుదిరింది.. చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. వెంకటేష్‌గారితో కలిసి పనిచేయటం ఎవరికైనా ఒక డ్రీం.. ఆయనతోకలిసి పనిచేయటం చాలా ఆనం దంగా ఉంది..



**ఇపుడు మీరు విలన్ పాత్రలు తగ్గించారు. కదా.. సైంధవ్‌లోవిలన్‌గా కన్పిచటానికి కారణం?**

నేను ఎపుడూ విలన్, హీరో పాత్ర అని చూడలేదు.. పాత్ర ఆసక్తికరంగా ఉందా? లేదా? అనేది ముఖ్యం.. కొన్నిసార్లు పాజిటివ్ రోల్స్ కంటేనెగెటివ్ రోల్స్‌లో పెర్ఫామెన్స్ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. సైంధవ్‌లో దర్శకుడు శైలేష్ యూనిక్ రోల్‌ని డిజైన్ చేశారు. నటించటానికి చాలా అవకాశం ఉన్న పాత్ర.

**తొలి సినిమాకు డబ్బింగ్ చెప్పారు కదా.. దీనికి స్ఫూర్తి ఏంటి?**

ఈవిషయంలో దర్శకుడు ప్రేరణ ఇచ్చారు. నా నటనకు వేరే ఎవరో డబ్బింగ్ చెప్పటం నాకు ఇష్టం ఉండదు.. పాత్రలో ఆ డెప్త్ రాదు.. ఇందులో నాది హైదరాబాది పాత్ర.. హిందీం కొంచెంట తెలుగు రెండూ మాట్లాడే పాత్ర.. ఆ పాత్రకే నేను డబ్బింగ్‌చెబితేనే న్యాయం జరుగుతుంది.. భాషను, భావాన్ని అర్థం చేసుకుని చెప్పాను.. ఏదైనా కొత్త భాష నేర్చుకున్నపుడు మొదట్లో కొంత కష్టంగానే ఉంటుంది.. భాష గురించి తెలుసుకున్న కొద్దీ అది సులువు అవుతుంది..

**తెలుగుసినిమాలు చూస్తారా?**

చాలా తెలుగు సినిమాలు చూశాను వెంకటేష్‌గారు చేసిన ఫ్యామిలీ సబ్జెక్టు చూస్తుంటాను.. ఆయన హిందీలో చేసిన అనారిసినిమా కూడ చూశాను.

**మీకు సవాల్ అన్పించిన అంశం ఏంటి?**

హెవీ యాక్షన్ ఉన్నచిత్రమిది.. యాక్షన్ సీక్వెన్సులు చేయటం కాస్త సవాల్‌గా అన్పించింది. మీరు చూస్తున్నపుడు ఇందులో యాక్షన్ ఎంత కష్టమో అర్థమవుతుంది..

**మీ మెమరబుల్ మూమెంట్?**

శ్రీలంక షెడ్యూల్ మర్చిపోలేను.. సముద్రంలోబోట్ యాక్షన్ సీక్వెన్స్ నుచిత్రీకరిస్తున్నాం.. బోట్‌పై స్పీడ్‌గా వెళుతున్నాను.. అకస్మాత్తుగా ఒక పెద్ద అల వచ్చింది. దీంతో ఒక్కసారి బోట్ వదిలేసి అలతో పాటు పైకి లేచాను. లక్కీగా మళ్లీ బోట్‌లోనే ల్యాండ్ అయ్యాను (నవ్వుతూ).. ఆ సీన్ సినిమాలోఉంటుంది.. ఆ సీక్వెన్స్ ను ప్రేక్షకులు చాలా ఎంజాయ్‌చేస్తారు.

**మీ డ్రీమ్ రోల్ ఉందా?**

ఓషో పాత్ర చేయాలని ఉంది.. అవకాశం వస్తే ఆయన బయోపిక్ చేస్తాను.



న్యూ ఫొటో లుక్: ఆలియాభట్

## నాగార్జునగారితో చేయటం నా అదృష్టం

**నాగార్జున అక్కినేని తాజా చిత్రం నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునేలా ప్రమోషన్స్ స్టార్ట్‌చేశారు.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి హైబడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న రాబోతోంది.. దర్శకుడు విజయ్ బిన్ని మీడియాతో మాట్లాడారు**

**.కొరియోగ్రాఫర్ నుంచి దర్శకుడిగా ఎలా టర్న్ అయ్యారు?**

దర్శకుడు కావాలనే పరిశ్రమలోకి వచ్చా... నువ్వొస్తానంటే నేనొద్దంటానా సినిమా చూసిన తర్వాత అన్ని క్రాఫ్ట్స్ బాగా చేశారు.కొరియోగ్రాఫర్ కి ఆ గ్రిప్ ఉంటుందని భావించి కొన్నాళ్లు కొరియోగ్రఫీ వైపు వెళ్లాను.

**మీ తొలి సినిమానే నాగార్జున లాంటి పెద్దస్టార్‌ని డైరెక్టు చేయటం ఎలా అన్పించింది?**

ఇంతకుముందు నాగార్జునగారికి పాటలు చేశాను. సినిమా కూడా చాలా హ్యాపీగా చేసుకుంటూ వెళ్లాం.. దర్శకుడిగా తొలి సినిమాను నాగార్జునగారితో చేయటం నా అదృష్టం.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ముందు నాగార్జున గారితో ఒక సినిమా చేయాలని ఆయనకు కథ చెప్పాను. అపుడు ఆయన ఈ కథ గురించి చెప్పి ఈ ప్రాజెక్టును డైరెక్టు చేయమని చెప్పారు.. అపుడు ఈ కథను వోన్ చేసుకుని నా స్టయిల్‌లో చేశాను.. ఈసినిమాలో చాలా హైస్ ఉంటాయి... వింటేజ్ నాగార్జున గారు కన్పిస్తారు. నేను నాగార్జునగారిని ఎంత డిఫరెంట్‌గా చూపించాలని అనుకున్నానో అంత కొత్తగా ప్రజెంట్ చేశానని భావిస్తున్నాను.



**అల్లరి నరేష్, రాజ్ తరుణ్‌ల పాత్ర గురించి?**

ఇదొక ఫ్రెండ్‌షిప్ మూవీ. నరేష్‌గారికి నాగార్జున గారంటే పిచ్చి.. వారిద్దరినీ ఈకథలో పెడితే బాగుంటుందని అన్పించింది. నరేష్‌గారు అద్భుతంగా చేశారు. వీరితోపాటు మరో యంగ్ యాక్టర్ ఉండాలి.. ఆ పాత్రకు రాజ్‌తరుణ్‌ను తీసుకున్నాం... ఇందులో ముగ్గురికి ఒక్కొక్క కథ ఉంటుంది.. ఈ కథలు ఎలా కనెక్ట్ అయి ఉన్నాయి? వాళ్ల మధ్య జరిగిన పరిస్థితులు ఏమిటనేది చాలా కొత్తగా ఉంటాయి.

**ఆస్కార్ విజేత కీరవాణితో పనిచేయటం ఎలా అన్పించింది?**

కీరవాణిగారు చాలా సపోర్ట్‌చేశారు.. ఎపుడూ కొత్త దర్శకుడిలా చూడలేదు.. నేను కొరియోగ్రాఫర్ ని కాబట్టిమ్యూజిక్ సెన్స్ ఉంటుంది.. ఆయనకి ఏదైనా చెప్పినా ఒక సెన్స్‌తోనే చెబుతుంటాడని భావించేవారు ఆయన సపోర్ట్‌ను మర్చిపోలేను.. ఇప్పటివరకూ వచ్చిన మూడు పాటలు సూపర్‌హిట్ అయ్యాయి.. రాబోయే మూడు పాటలుకూడ వైరల్ అవుతాయి..

**నిర్మాతల గురించి?**

నిర్మాతలు చాలా సపోర్ట్‌చేశారు. కావాల్సిన ప్రతిదీ సమకూర్చారు.. అందుకే ఇంత సజావుగా సినిమా జరిగింది.

**ఎలాంటి జోనర్‌లు చేయాలని అనుకుంటారు?**

అన్ని జోనర్ సినిమాలు చేయాలని ఉంది.

# 40 ఏళ్లలో ఎన్నో విజయాలు

## బిఏరాజు జయంతి సందర్భంగా..

సూపర్‌స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలు చూసి పీఆర్వోగా సినీ కెరీర్ ఆరంభించిన బిఏ రాజు ఆ తర్వాత ఆయన ప్రోత్సాహంతోనే సినిమాపాత్రికేయుడిగా రాణించారు.. ప్రముఖ దిన పత్రికలు,సినిమా వారపత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. తన సతీమణి బి.జయ సహచర్యంతో 1994లో సూపర్‌హిట్ వార పత్రికను స్థాపించి సంచలన రేపారు.. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్సవ్వకుండా 27 సంవత్సరాలపాటు దిగ్విజయంగా నిర్వహించారు. సుమారు 1500 చిత్రాలకు పైగాపబ్లిసిటీ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు బదిలీ కావటం తో 2001లో ఆయన కార్యాలయాన్ని హైదరా బాద్‌కు షిఫ్ట్‌చేశారు..ఈ ఏడాదే ఆయన నిర్మాతగా, ఆయనభార్య జయ దర్శకురాలిగా ప్రేమలో పావని కల్యాణ్ అనే సినిమాతో ఆర్‌జె సినిమాస్ బ్యానర్‌తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు.చంటిగాడు, ప్రేమికులు, గుండమ్మగారి మనవడు, సవాల్, లవ్లీ, వైశాఖం వంటిఇ సినిమాలను ప్రేక్షకులకు అందించారు. ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూడ పనిచేశారు..



# మైత్రీ మూవీస్ కోసం ఏఆర్‌రెహమాన్

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తన తొలిచిత్రం సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ ఉప్పెనతో జాతీయ అవార్డు అందుకున్న దర్శకుడు బుచ్చిబాబు సానాతో చేతులు కలిపారు. ఈ సెన్సేషనల్ కాంబినేషన్‌లోవచ్చే క్రేజీ సిఇనమా టెక్నికల్ స్టాండర్డ్స్ పరంగా అతగ్యున్నతంగా ఉండబోతోంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సగర్వంగా సమర్పిస్తున్న ఈచిత్రాన్ని వృద్ధి సినిమాస్ ,సుకుమార్



రైటింగ్స్ బ్యానర్లపై అత్యంత భారీ బడ్జెట్‌లో వెంకట సతీషప్ కిలారు నిర్మించనున్నారు. బ్రేకింగ్ న్యూస్ ఏంటంటే.. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈవిషయాన్ని తెలిపారు. ఈచిత్రానికి పవర్‌ఫుల్ స్క్రిప్టును రెడీ చేశారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

# ప్రేక్షకులు వందశాతం శాటిస్‌పై అవుతారు

## 'గీతాంజలి మళ్లీ వచ్చింది' సమర్పకుడు కోన వెంకట్

హీరోయిన్ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తున్న హారర్ కామెడీ మూవీ గీతాంజలి మళ్లీ వచ్చింది. ప్రముఖ రైటర్, ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెన్‌ను ఎంవీవీ సిఇనమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవి నిర్మిస్తున్నారు. అంజలి నటిస్తున్న 50వ చిత్రమిది.. హారర్‌కామెడీ, జోనర్‌లో ట్రెండ్ సెట్ చేసిన గీతాంజలి సినిమాకు ఇది సీక్వెల్.... ఈ ఏడాది ప్రథమార్థంలో విడుదలకు సిద్ధమవుతున్న ఈచిత్రాన్ని శివ తుర్లపాటి తెరకెక్కిస్తున్నారు. శనివారం ఈసినిమాలోని క్యారెక్టర్స్‌ను పరిచయం చేస్తూ మీడియాతో మాటా డారు. కోన వెంకట్ మాట్లాడుతూ, సాధారణంగా మనకు సముద్రంలోముత్యాలు దొరకుతుంటాయని,



అలా నాకు అమెరికాలోదొరికిన ఆణిముత్యాలు ప్రవీణ్ లక్కరాజు, శివ తుర్లపాటి, మా లిరిసిస్ట్ శ్రీజో వంటి వారు దొరికారని అన్నారు. ఏదైనా కొత్తగా చేయాలన్పించిచేసిన గీతాంజలి. అది ట్రెండ్ సృష్టించిందన్నారు. ఈ సీక్వెల్ రావటానికి పదేళ్లు పట్టిందన్నారు.. అందరూ ఎంజాయ్ చేసి చేశారన్నారు. మా శివకు ఈచిత్రం పెద్ద హిట్ అవుతుందన్నారు. సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో ఎడిటర్‌చోటా కె.ప్రసాద్, సినిమాటోగ్రఫీ సుజాత సిద్ధార్థ్, సంగీత దర్శకుడుప్రవీణ్ లక్కరాజు, రవి క్రిష్ణ, డైరెక్టర్ శివ తుర్లపాటి, శ్రీనివాస్‌రెడ్డి, అంజలి తదితరులు మాట్లాడారు.

# 'ఈగల్' రిలీజ్ డేట్ వాయిదా

మాస్ మాహారాజ రవితేజ తాజా చిత్రం ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తు న్నారు. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కుతోంది. సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది.. కాగా ఈపండక్కి అయిదు సినిమాలు రానుండటంతో థియేటర్ల వద్ద రద్దీ ఏర్పడింది.. ఈ క్రమంలో ఈగల్ చిత్రాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్త రిలీజ్ డేట్‌ను వెల్లడించారు. ఫిబ్రవరి 9న ఈగల్ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ అనౌన్స్ చేశారు.. కాగా మన తెలుగు సినిమా సంక్షేమం కోసం ఒక అడుగు వెనక్కి వేస్తున్నామని, రావటంలో కొద్ది మార్పు షాట్, టార్గెట్‌లో కాదు. ఈగల్‌ఫిబ్రవరి 9 నుంచి అని మాస్ మహారాజా రవితేజ ట్వీట్ చేశారు. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్.. రవితేజ మల్టిపుల్ సేడ్స్ ఉననన పాత్రల్లో అలరించనునానసరు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



# 'ముఖ్యగమనిక' ప్రామిసింగ్‌గా ఉంటుంది

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ముఖ్యగమనిక.. సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయం అవుతునానసరు. లావణ్య హీరోయిన్‌గా నటిస్తోంది. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తునానసరు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌సింగిల్ ఆ కన్ను చూపుల్లోనా.. పాటకుమంచి స్పందన వచ్చింది. తాజాగా టీజర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశారు..



సోషల్ మీడియా లో మంచిస్పందన అందుకుంటోంది.. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మారుతి మాట్లాడుతూ, టీజర్‌ను చూశానని,చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. ఒక మంచి థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్ లో తెరకెక్కిందని తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో హీరో విరాన్ ముత్తంశెట్టి, దర్శకుడు వేణు మురళీధరన్, నిరానమత రాజశేఖర్, నటుడు బాషా, నటి ఆర్యాన్‌తదితరులు మాట్లాడారు.

## రోడ్డు ఆక్రమణలపై స్పందనలో ఫిర్యాదు

### పరిశీలించిన పంచాయతీ అధికారులు

సంతబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలోని బజారువీధిలో చింతల తాతయ్య అనే వ్యక్తి రోడ్డు, మురికి కాలువను ఆక్రమించి ఇంటి నిర్మాణం చేస్తున్నారని చింతల లక్ష్మి, ధర్మారావు ఇటీవల స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పంచాయతీ విస్తరణాధికారి గోపాలరావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది శనివారం పరిశీలించారు. ఈ ఆక్రమణలపై మూడు నెలలు కిందట చింతల లక్ష్మి స్థానిక గ్రామ పంచాయతీకి స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికి సరైన చర్యలు తీసుకోలేదు. దీంతో ఇదే విషయాన్ని పలుమార్లు మండలస్థాయిలో చివరికి డిపోకి ఈ నెల 4న ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావుతో కలిసి పరిశీలించేందుకు వచ్చారు. గతంలో ఈ ఇంటికి ఆనుకుని మురకి కాలువ ఉండేదని దానిని కప్పేసి, రోడ్డుపైకి వచ్చి ఇంటి నిర్మాణం చేశారని ఫిర్యాదుదారులు అధికారులకు వివరించారు. దీనిపై మురికి కాలువ వదిలి ఇంటి నిర్మాణం చేపట్టాలి కదా అంటూ తక్షణమే మురికి కాలువ ఏర్పాటు చేసి లోపల నుంచి ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలని అధికారులు ఆదేశించారు. ఇలా చేయకపోతే పై అధికారులు ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటామని ఆక్రమణ దారున్ని హెచ్చరించారు. ఈ పరిశీలనలో పంచాయతీ కార్యదర్శి రాధారాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నారీశక్తికి నూతన ఉత్తేజం : ఏపీఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, జనవరి 6 ప్రభాతవార్త




ఆమదాలవలస గ్రామీణ మరియు పట్టణ మహిళలు వ్యాపార నిర్వహణలో ఉన్నా, కుటుంబ అభివృద్ధి కోసం ఇంటి పనుల్లో బిజీగా ఉన్నా అందరి జీవితాలను సరళతరం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అవగాహన చేసుకుని స్వయంశక్తి సంఘం నారీ మణులు నూతన ఉత్తేజంతో మీ సంఘం మరియు మీమీ కుటుంబ అభివృద్ధి కోసం పని చేయాలని, వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు, మహిళలందరికీ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలో గల నెల్లిపర్తి గ్రామ పంచాయతీలో సర్పంచ్ మానుకొండ రాజేశ్వరి అధ్యక్షతన ఎంపీడీఓ వాసుదేవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నారీ శక్తివందన్ పథకం ద్వారా మహిళలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం ఉండాలనే లక్ష్యంతో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేయడం ద్వారా దశాబ్దాల నుంచి మహిళలు ఎదురు చూస్తున్న సాధికారతకు జీవం పోసిందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆరోగ్యశ్రీ కార్డులను అందిస్తున్నట్లు వివరించారు. పంచసూత్రాలు పాటిస్తున్న మహిళా సంఘాలకు నేషనల్ రూరల్ మిషన్ ద్వారా వడ్డీ రాయితీతో పాటు మహిళా సంఘాల సభ్యులు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టుకోవడానికి బ్యాంకు విల్లింగ్ ఉన్న వారికి 35శాతం సబ్సిడీతో మిషనరీస్ కొనుగోలు చేసుకోవాడనికి ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఆమదాలవలస నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ సూరపనాయుడు మరియు ఆమదాలవలస మండల ఇన్‌చార్జ్ చింతాడ అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో ఈఓపిఆర్‌డి గోవిందరావు, వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లు,క్లస్టర్ కోఆర్డినేటర్లు, సుభద్ర, రమణ, చంద్రరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్వయంశక్తి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోలో చెప్పింది నెరవేర్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే

### టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి

సంతబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ప్రజలకు ఏమి చెప్పారో అది తూచా తప్పకుండా అమలు జరిపిన ఘనత జగనన్నదేనని టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం పెంచిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంత వరకు 2750 రూపాయలు ఇస్తున్న ఈ పింఛన్‌ను ప్రభుత్వం 250 రూపాయలు పెంచి జనవరి నెల నుంచి 3వేల రూపాయలు అందిస్తుంది. ఈ పింఛన్ పెంపు ఉత్సవాలులో భాగంగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వాణి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మాటల ముఖ్యమంత్రి కాదని చేతల ముఖ్యమంత్రి అని నవరత్నాలు శతశాతం అమలు పర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని వాణి అన్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి చిత్ర పటానికి నాయకులు, లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, ఎఎంసి చైర్మన్ సుగ్గు పుణ్యావతి, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్) వైస్ ఎంపీపీ పొందల తులసమ్మ, నక్క భీమారావు, వైసీపీ నాయకులు జీరు బాబూరావు, ఎన్ని మన్మధరావు, మోడీ భాస్కరరెడ్డి, ఎంపీడీఓ జి.ఉమాసుందరి, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్

శ్రీకాకుళం, జనవరి 6 ప్రభాతవార్త



గార మండలం కళింగపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అప్పలరాము ఆధ్వర్యంలో కోక వారి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ ప్రభుత్వ జూనియర్ కళాశ్శాల నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖమాత్యులు ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా నిర్వహించారు. ముందుగా పూర్ణ కలశతో మంత్రి ధర్మానకు భాస్కర్‌శర్మ, ప్రసాద్‌శర్మ, కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. భవన ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన సభలో మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ కళింగపట్నంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరు ప్రఖ్యాతలు కలిగిన కళాశాల అని ఎంతో మంది ఇక్కడ చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. ఇలాంటి పేరు ప్రఖ్యాతలు కలిగిన పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం నా చేతుల మీదుగా జరగడం ఎంతో ఆనందంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ తదితర విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధ్యక్షులు లలిత ఎంపీటీసీ చంద్రరావు, కొర్ని గ్రామ సర్పంచ్ పీస గోపి, గార మండల వైసీపీ సీనియర్ నాయకులు, పలు శాఖల అధికారులు, జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఒంటికాలిపై నిలబడి నిరసన

కొత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త



అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయకుండా నిర్బంధం ప్రయోగించడం దుర్మార్గమని ఏపీ అంగన్వాడీ యూనియన్ కొత్తూరు ప్రాజెక్ట్ నాయకులు కె.లక్ష్మి, ఎస్.ధనలక్ష్మి, జలజాక్షి, నిర్మల బోడమ్మ ఆందోళన వ్యక్తం చేశారు. 26వ రోజు శనివారం సమ్మె సందర్భంగా ఒంటికాలిపై నిలబడి రాష్ట్ర ప్రభుత్వంకు నమస్కారం చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాళ్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు పట్ల, అంగన్వాడీ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, సమస్యలు పరిష్కారం కోసం గత 25 రోజులుగా పోరాడుతుంటే నేడు సమ్మెను అణచివేయడానికి ఎస్మా ప్రయోగం చేయడానికి చూడడం అన్యాయమని ఆరోపించారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అరుణ, ఉత్తర, నిర్మల, లక్ష్మి, ప్రమీల, మధురవేణి, శశివర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపిన సీనియర్ నేత సిరిపురం

కొత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కడుము గ్రామానికి చెందిన బూరాడ లక్ష్మీనారాయణ (బలరాం) ఇటీవల మరణించిన సంగతి పాఠకులకు విధితమే. విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శనివారం మృతుడు లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మృతుడు కుటుంబ సభ్యులు బూరాడ బాబూరావు, బూరాడ ప్రసాదరావు, వలురౌతు ధర్మారావు, బూరాడ రామారావు, బూరాడ చిన్నోడు, బూరాడ వరహాలతో సహా సిరిపురం మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

నరసన్నపేట, జనవరి 6 ప్రభాతవార్త



కోమర్తి ప్రాథమిక పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజాపు దమయంతి అధ్యక్షతన ఈ జయంతి వారోత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎంఈఓ పి.బాలయ్య మాట్లాడుతూ విద్య ద్వారా స్త్రీలు బాలికలు అభివృద్ధి చెందగలరు. ఆనాడు సావిత్రిబాయి పూలే ఎన్నో అవాంతరాల మధ్య బాలికలకు విద్య నేర్పి స్త్రీలను చైతన్యపరిచారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రతి బాలిక ప్రతి ఉపాధ్యాయురాలులో సామాజిక చైతన్యం కలగాలని అన్నారు. అప్పుడే మనం ఆమెకు ఘన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే ఆనాడు ప్రతి బాలిక చదువుకోవాలని అణగారిన వర్గాల స్త్రీల యొక్క పరిస్థితులను చూసి చలించిపోయి బాలికల కోసం ఆమె అనేక పాఠశాలలు స్థాపించి ప్రతి బాలిక చదువు కోసం ఎనో న అవాంతరాలు ఎదుర్కొని వారి చదువుల కోసం పాటుపడ్డారని అనా న్నరు. అధ్యక్షులు టి.సుధీర్ మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే చదువులమ్మ తల్లి, ఆశాజ్యోతి అని కొనియాడారు. కె.ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు ఈ స్థితిలో ఉండటానికి సావిత్రిభాయి పూలే కారణమని అన్నారు. గౌరవ అధ్యక్షులు ఏఆర్ భూషణ్ మాట్లాడుతూ చదువు ద్వారా జ్ఞానం, ప్రశ్నించే తత్వం శాస్త్రీయ ధృక్పదం బాలికల అలవాడతాయని అన్నారు. అదే విధంగా సావిత్రిభాయి పూలేకు ఘన నివాళి అర్పించారు. ఈకార్యక్రమంకు నరసన్నపేట యుటిఎఫ్ కార్యదర్శులు అదేవిధంగా పెద్దఎత్తున మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పించన్ల పెంపుతో సామాజిక భద్రత

### మాజీ సర్పంచ్ కొరికాన సన్యాసినాయుడు

వీరఘట్టం, జనవరి 6 ప్రభాతవార్త



వైఎస్సార్ పెన్షన్లు పెంపుతో లబ్ధిదారులకు మరింత సామాజిక భద్రత చేకూరుతుందని వైకాపా సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కొరికాన సన్యాసినాయుడు అన్నారు. శనివారం మండలంలోని పనస నందివాడ గ్రామంలో పెన్షన్ కానుక పెంపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడారు. ఈ నెల 1వ తేదీ నుంచి పెంచిన నగదును 3వేల రూపాయలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2009లో 2250తో ప్రారంభించి విడతల వారీగా నాలుగేళ్లలో మూడు వేల రూపాయలు పెన్షన్లు ప్రభుత్వం లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేసిందని ఇది నిరుపేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని ఆయన కొనియాడారు. గ్రామంలో పెద్దఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కొరికాన సన్యాసినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మాళి సరోజిని, గ్రామపెద్ద ఎన్.రావు బాబు, ఎంపిటిసి బొచ్చ ప్రకాశరావు, ఉపసర్పంచ్ రౌతు లక్ష్మి, గ్రామపెద్ద బొమ్మాళి జీవరత్నం, వార్డు మెంబర్లు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రూ హ్యాండ్స్ ఫౌండేషన్‌పై ప్రశంసల వర్షం

కంచిలి, జనవరి 6 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు కంచిలికి చెందన ట్రూహ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలపై ప్రశంసల వర్షం కురుస్తుంది. ఈ సంస్థ స్థాపించినప్పటి నుంచి కంచిల మండలంలో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. దానిలో భాగంగా శనివారం జలంత్రకోట పంచాయతీ మాణిక్యపురం గ్రామంలో నిరుపేదలకు 112 దుప్పట్లు వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండాలని కోరారు. మద్యపానం వల్ల వచ్చే దుష్పరిణామాల కోసం అందరికీ అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు విక్రం, ప్రోతమ్, వేణు, శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రానికి విరాళాలు వెల్లువ

కంచిలి, జనవరి 6 ప్రభాతవార్త



కంచిలి మండలం తలతంపర గ్రామంలో చిన్నారుల దివ్యాంగ పునరావాస కేంద్రానికి విరాళాలు వెల్లువగా వస్తున్నాయి. సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో కీర్తిశేషులు కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం నిర్మితమవుతున్న చిన్నారుల దివ్యాంగ పునరావాస కేంద్రంనకు నిర్మాణం నిమిత్తం పలువురు దాతలు భాగస్వామ్యం అవుతున్నారు. దీనిలో భాగంగా ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ వంతు సహాయంగా 3700రూపాయలు, కవిటి మండలం మాణిక్యపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వేల రూపాయలు విరాళ రూపంలో నగదును వానప్రస్థాశ్రమం వ్యవస్థాపకులకు అందజేశారు. వీరికి సీతయ్య ఫౌండేషన్ అభినందనలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న 25 మద్యం బాటిళ్లు పట్టివేత

రేగిడి, జనవరి 6 ప్రభాతవార్త



మండలం సంకిలి గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మండలం సంకిలి గ్రామ శివారులో సంకిలి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 25 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని ఈ వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు కానిస్టేబుల్ శివ, ధనుంజయ్, సిబ్బంది ఉన్నారు.

## పింఛన్లతో సామాజిక భద్రత

### రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు -సంక్షేమ పథకాలు అమలులో జీవన ప్రమాణాల పెంపు

శ్రీకాకుళం, జనవరి 6 ప్రభాతవార్త




వృద్ధాప్యంలో ఉన్న వారికి ఇవాళ సామాజిక పింఛన్ల పంపిణీ అన్నది ఆర్థిక భరోసాతో పాటే సామాజిక భద్రత అన్నది ఇస్తుందని మంత్రి ధర్మాన అన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ అర్హులైన వారికి నెల మొదటి తారీఖునే నేరుగా పింఛన్లు అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో భాగంగా బలగలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా 8 డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు మంత్రి ధర్మాన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతినిధులను ఎన్నుకునే అధికారం ప్రజల వద్దే ఉంటుంది. 2019లో వైఎస్ జగన్‌కి అధికారం ఇచ్చారు. కనుకనే ఇవన్నీ సాధ్యమయ్యాయి. హామీలన్ని నెరవేర్చేందుకు జగన్ మీరు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరిలోనూ ఆనందం నింపాలన్న సంకల్పంతో పని చేస్తున్నారు. ఆ రోజు పాదయాత్రలో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నవారికి అధికారం ఇస్తారా లేదా ఇచ్చిన మాట గాలికి వదిలిన చంద్రబాబుకు అధికారం ఇస్తారా? ఇవాళ మూడు వేల రూపాయలు పెన్షన్ అందుకుంటున్న అవ్వాతాతలు ఎంతో ఆనందంగా ఉన్నారు. ఇంటిలో వారికి భారం కాకుండా ధైర్యంగా బ్రతుకుతున్నారు. ఇది ఈ ప్రభుత్వం వల్లనే సాధ్యం అయ్యింది. తమను ఎరవూ చూసినా, చూడకపోయినా ఈ ప్రభుత్వం మాకు తోడుగా ఉంటుందన్న ధైర్యం ఇచ్చాం. ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్‌ను నేరుగా ఇంటికే వలంటీర్ తీసుకు వచ్చి అందిస్తున్నారు. పండుటాకుల కళ్లలో సంతోషాలను నింపుతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్లు అంకిత భావంతో పని చేస్తూ పింఛన్ల పంపిణీ పారదర్శకంగా చేపడుతున్నారు. ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. సంక్షేమ పథకాల అమలులో భాగంగా డబ్బులు పంచేస్తున్నారని అంటున్న ప్రతిపక్షాలకు ఒకటే అడుగుతున్నా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమంటే ప్రజాధనం దుర్వినియోగమా? అని ప్రశ్నిస్తున్నాను. రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతూ పని చేస్తున్నాం. పథకాల అమలుతో ముడిపడి ఉన్న మహత్తర ప్రయోజనాన్ని ప్రజలంతా గుర్తించాలి. వీటి వెనుక ఉన్న ఉద్దేశాన్ని గుర్తించాలి. అలానే సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమున్నత ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అన్ని పనులు చేపట్టాం. ఇన్ని చేసినా ప్రభుత్వానికి మీరు అందరూ తోడుగా ఉండాలి అని మంత్రి ప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి నిర్మల శ్రీనివాస్, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు సాధు వైకుంతరావు, వైఎస్సార్ సీపీ నాయకులు బలగ గణపతి పట్నాయక్, చల్లా శ్రీనివాసరావు, అలుగుబెల్లి నాగభూషణం, సాదు నాగు, టంకాల బాలకృష్ణ, ఎండ రమేష్ వానపల్లి రమేష్ ఆబోతుల రామ్మోహన్, జ్యోతి, మోహన్, బలగ సాయి కిరణ్ పటా న్నయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## రేపు మండల సర్వసభ్య సమావేశం

కంచిలి, జనవరి 6 ప్రభాతవార్త

కంచిలి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈశ్వరరావు తెలిపారు.

## రా కదలిరా బహిరంగ సభకు తరలిరండి : మాజీ మంత్రి కోండ్రు

రాజాం, జనవరి 6 ప్రభాతవార్త



రాష్ట్రంలోని సీఎం జగన్మోహన్‌రెడ్డి నియంత పాలనపై ప్రజలను చైతన్యపరిచేందుకు రా కదలిరా పేరిట తెలుగుదేశం పార్టీ బొబ్బిలిలో జనవరి 10న నిర్వహించనున్న బహిరంగ సభకు తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు హాజరు కానున్నారని బొబ్బిలిలో జరిగిన తెదేపా సమావేశంలో రాజాం తెదేపా ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఏ విధంగా అయినా ప్రజలకు మరోసారి మాయ చేసి మళ్లీ అధికారం కోసం తహతహలాడుతున్న సిఎం జగన్ మాయమాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని తెలిపారు. భవిష్యత్తులో జగన్మోహన్‌రెడ్డికి ఘోర పరాజయం తప్పదని తెలిపారు. అనంతరం నాయకులతో కలిసి చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు.

## 1273 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

కోటబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త



మండలంలోని చౌదరి కొత్తూరు, కురుడు, కోటబొమ్మాళి, విశ్వనాధపురం, శ్రీజగన్నాధపురం, నారాయణపురం, పెద్దబమ్మిడి, మహాదేవిపురం, బమ్మిడిపేట, మహాసాహెబ్ పేట, కూర్మనాధపురం, గంగుపేట, నారాయణ వలస తదితర గ్రామాల్లో శనివారం 1273 పశువులకు సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా వేయడం జరిగిందని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌ఖుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు అందజేస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులు పెంచే రైతులు తప్పనిసరిగా తమ పశువులకు వేయించుకోవాలని ఆయన సూచించారు. నాలుగు మాసాల దూడ వయస్సు నుంచి అన్ని వయస్సుల పశువులకు వేసుకోవచ్చని 3 మాసాల లోపల దూడలకి అనారోగ్య పశువులకు నిండు చూడితో ఉన్న పశువులకు వేయకూడదని తెలిపారు. టీకాలు వేసాక ఆరుబయట మేపుకు తీసుకు వెళ్లకూడదని ఆయన రైతులకు వివరించారు. చల్లని వేళలో ఉదయం 6.30 గంటల ప్రాంతంలో టీకాలు వేయడం ప్రారంభించాలని అన్నారు. ఈకార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.ప్రభుచైతన్య, సిబ్బంది, కూటికుప్పల ముకుందరావు, బలరాం, బాలయ్య, శోభానారాయణరావు, పద్మ, జ్యోతి, మహేష్, ధర్మారావు, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఒంటికాలిపై గోవిందనామస్మరణతో అంగన్వాడీల నిరసన


కోటబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు ఒంటికాలిపై నిల్చుని గోవింద నామ స్మరణతో నిరసన తెలియజేశారు. ప్రభుత్వంలో చలనం రాకపోవడంతో ప్రభత్వానికి వ్యతిరేకంగా గోవిందనామాలతో స్మరించారు. స్థానిక ఐసిడిఎస్ పిఓ ప్రాజెక్టు కార్యాలయం ముందు కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు ధర్నా 26వ రోజు కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు ధర్నాలు 26వ రోజుకు చేరాయి. రాష్ట్ర ప్రభుత్వం తమ నిరసనలకు వ్యతిరేకంగా జీఓ నెంబరు 2ను తీసుకు వచ్చిందని వెంటనే ఆ జీఓను రద్దు చేయాలని తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించేంత వరకు తమ నిరసనలు ఆగవని కనీస వేతనం, గ్రాడ్యూటీ, వయోపరిమితి తదితర 11 రకాల డిమాండ్లను నెరవేర్చాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి దుంపల సుదర్శనం తమ డిమాండ్లును పరిష్కరించే వరకు విధుల్లో చేరబోమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లు పరిష్కరించాలని వారు కోరారు. సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాట తప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

కోటబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త



ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. వైఎస్సార్ పింఛను కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక సచివాలయం పరిధిలోని మంచాల పేట గ్రామానికి చెందిన పల్లి భాస్కరరావుకు నూతనంగా మంజూరుఅయిన పింఛనును శనివారం అందజేశారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైఎస్సార్‌పింఛను కానుక 2వేల రూపాయల నుంచి 3వేలుకు పెంచి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజలంతా ఇలాంటి విషయాలు గమనించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనపాన బాలకృష్ణారావు, 13వ వార్డు సభ్యుడు రెడ్డి కృష్ణమూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎల్.చంద్రకళ, సచివాలయం సిబ్బంది, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మందస బ్రాంచ్ (03121), శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 532242

**స్వాధీనత ప్రకటన** (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (కోడ్ – 03121), శ్రీకాకుళం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మరియు హామీదారు(లు): శ్రీ సవర పురుషోత్తం,** తండ్రి : వల్లవయ్య, పెట్టువ, కిల్లోయి పోస్ట్, పంచాయితీ మరియు గ్రామం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా, గ్రామం & పోస్ట్, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా., **(ఖాతా నెం.లు హెచ్ ఎల్ : 30636871008, టాప్ అప్ : 36109384249)** వారు **తేది.26-06-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.2,57,473/-** (అక్షరాల రెండు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే) + **తేది.27-06-2023** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 27-06-2023న డిమాండ్ నోటీసు మరియు తేది.05.07.2023న సంక్షిప్త డిమాండ్ నోటీసు రిజిష్టరు పోస్టు ద్వారా** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు మిగిలిన బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 6 మరియు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.05-01-2024న నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు హామీదారులు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.26-06-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.2,57,473/-** (అక్షరాల రెండు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే) + **తేది.27-06-2023** నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (03121), శ్రీకాకుళం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖాలో ఉన్న చర మరియు స్థిరాస్తుల వివరములు**

శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, హంసరాలి గ్రామం & పంచాయితీ, పెట్టువ, పెట్టువ వీధి, సర్వే నెం.102/8, డి.నెం.1-30 వద్ద 136.00 చ॥గ॥లోని నివాస భవనం రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.1073/2008, తేది.11.12.2008 ప్రకారం శ్రీ సవర పురుషోత్తం, తండ్రి : వల్లవయ్య గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** సవర కోనియ గారి ఆర్‌సిసి భవనం, **పడమర :** పంచాయితీ సిసి రోడ్డు, **దక్షిణం :** సవర కృష్ణ గారి ఇల్లు, **ఉత్తరం :** సవర లక్ష్మణ గారి స్థలం.

తేది : 05-01-2024
ప్రదేశం : మందస

సం/– అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్

07-01Pg10exHMNWJQEBPRCK:Layout 1 1/1/02 6:08 AM Page 1






## పంత్ రీ ఎంట్రీ, కెప్టెన్ రోహిత్..
## టీ20 ప్రపంచకప్ 2024 జట్టు ఇదేనా!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికగా జూన్1 నుంచి టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఐసిసి విడుదల చేసింది. మొత్తం అయిదు వేదికల్లో టోర్నీ జరగనుంది. 20 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో మొత్తం ఐదేసి జట్లతో 4 గ్రూపులుగా విభజించారు. భారత్, పాకిస్తాన్ జట్లు గ్రూప్ ఎ లో ఉన్నాయి. ఇక ప్రపంచకప్ 2024 తొలి మ్యాచ్ జూన్ 1న అమెరికా, కెనడా మధ్య జరగనుంది. టీమిండియా జూన్ 5న ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌తో టోర్నీని ఆరంభించనుంది. ఇక ప్రపంచకప్ కోసం సుమారు ఆరు నెలల సమయం ఉంది. కానీ ప్రపంచకప్‌లో ఆడబోయే జట్టుపై ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి.

ఈ టోర్నీ ద్వారా అయినా పదేళ్లుగా ఐసిసి ట్రోఫీ కోసం కొనసాగుతున్న నిరీక్షణకు తెరదించాలని భారత ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే జట్టులో ఎవరెవర్ని ఎంపిక చేస్తారు అనే విషయాలపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. 2022లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తో సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడిన తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ యేడాది జరిగే టీ20 ప్రపంచకప్‌లో అతడు కెప్టెన్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీనీ సైతం ఈ టోర్నీకి ఎంపిక చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే అతడు వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రానున్నాడు. ఇక యేడాది క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన రిషబ్ పంత్ ఈ టోర్నీ ద్వారా టీమిండియాలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. 2022 డిసెంబర్‌లో రోడ్డుప్రమాదానికి గురైన రిషబ్‌పంత్ అప్పటి నుంచి మైదానంలో అడుగుపెట్టలేదు. ఈ యేడాది మార్చిలో జరగనున్న ఐపిఎల్ 2024 ద్వారా అతడు గ్రౌండ్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీలో అతడు రాణిస్తే టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవడం ఖాయమే. ఇదే జరిగితే ప్రస్తుతం రెండో ప్రత్యామ్నాయ వికెట్ కీపర్‌గా ఉన్న జితేశ్ శర్మకు చోటు దక్కడం కష్టమే. రిషబ్‌పంత్ ఉంటే రెండో ప్రాధాన్య వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ జట్టులోకి వస్తాడు. దీంతో సంజూ శాంసన్‌కు కూడా నిరాశే మిగిలే అవకాశం ఉంది. టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టు అంచనా: రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి, శుభమన్‌గిల్, యశస్వి జైశ్వాల్, సూర్యకుమార్ యాదవ్, రిషబ్‌పంత్, ఇషాన్ కిషన్, రింకూసింగ్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్‌సింగ్.

### ఐపిఎల్ 2024: వేలం తర్వాత
## పవర్‌ఫుల్‌గా సన్‌రైజర్స్ హైదరాబాద్
### తుది జట్టు అంచనా ఇదే!




**ముంబయి:** ఐపిఎల్ 2024 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ దూకుడుగా వ్యవహరించింది. తమకు కావాల్సిన ఆటగాళ్లపై కోట్లు కుమ్మరించింది. దుబాయ్ వేదికగా గత నెలలో జరిగిన ఈ మినీ వేలంలో రూ.34 కోట్ల ప్రైజ్‌మనీతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ జట్టు బలహీనతలను అధిగమించే ప్రయత్నం చేసింది. హెడ్ కోచ్ డానియల్ వెటోరి, స్పిన్ కోచ్ ముత్తయ్య మురళీధరన్, టీమ్ ఓనర్ కావ్య మారన్‌తో కూడిన సన్‌రైజర్స్ ఆక్షన్ టీమ్ వేలంలో చాకచక్యంగా వ్యవహరించింది. అయితే మరోసారి విదేశీ ఆటగాళ్లపైనే ఆరెంజ్ ఆర్మీ కోట్ల రూపాయలను ఇన్వెస్ట్ చేసింది. వరల్డ్‌కప్ విజేత ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను రూ.20.50 కోట్ల రికార్డ్ ధరకు కొనుగోలు చేసింది. అతనికే సన్‌రైజర్స్ హైదరాబాద్ పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. అతి త్వరలోనే ఈ ప్రకటన రానుంది. వరల్డ్ కప్ ఫైనల్లో శతక్కొట్టిన ఆసీస్ బిగ్ మ్యాచ్ ప్లేయర్ ట్రావిస్ హెడ్‌ను రూ.6.80 కోట్లకు తీసుకున్న సన్‌రైజర్స్ మాజీ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బౌలర్ వానిందు హసరంగాను కోటిన్నరకు కొనుగోలు చేసింది.

దేశవాళీ ప్లేయర్లలో జయదేవ్ ఉనాద్కత్, ఆకాశ్‌సింగ్, సుబ్రమణ్యన్‌లను తీసుకుంది. మరోసారి తెలుగు ప్లేయర్లకు మొండి చెయ్యి చూపించింది. జట్టు నిండా వరల్డ్ క్లాస్ ప్లేయర్లు ఉన్నా స్వదేశీ ఆటగాళ్లు రాణించడంపైనే సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. విదేశీ ఆటగాళ్లలో నలుగురికి మాత్రమే ఆడే అవకాశం ఉన్నా నేపథ్యంలో దేశవాళీ స్టార్లు చెలరేగితేనే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. గత మూడు సీజన్లలో సన్‌రైజర్స్ తీవ్రంగా నిరాశపరిచింది. ఈ క్రమంలోనే జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసిన ఆరెంజ్ ఆర్మీ కొత్తకోచ్, సరికొత్త టీమ్‌తో సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్‌తో ఓపెనర్లుగా మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్ బరిలోకి దిగనున్నారు. డేవిడ్ వార్నర్, జానీ బెయిర్ స్టో తర్వాత ఆ స్థాయిలో సన్‌రైజర్స్ ఓపెనర్లు రాణించలేదు. మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మలు ఒకటి రెండు ఇన్నింగ్స్‌ల్లో పర్వాలేదనిపించినా నిలకడగా రాణించలేకపోయారు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ స్పెషలిస్ట్ టాపార్డర్ బ్యాటర్ అయిన ట్రావిస్ హెడ్‌ను తీసుకుంది.

మిడిలార్డర్‌లో రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్ బరిలోకి దిగనున్నారు. రాహుల్ త్రిపాఠి తన స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరిస్తే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్‌సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఎక్స్‌ట్రా ఓవర్‌సీస్ పేసర్‌ను తీసుకోవాలనుకుంటే మార్క్‌రమ్, ట్రావిస్‌హెడ్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. ఆరోస్థానంలో బిగ్ హిట్టర్ అయిన అబ్దుల్ సమద్‌లేదా ఉపేంద్రయాదవ్‌లో ఒకరు బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా అతనికి షెహబాజ్ అహ్మద్ నుంచి పోటీ ఉండనుంది. పేసర్లుగా ప్యాట్ కమిన్స్‌తో పాటు ఉమ్రాన్ మాలిక్, టీ నటరాజన్, భువనేశ్వర్‌కుమార్‌బరిలోకి దిగనున్నారు. మార్కో జాన్సెన్‌ను తుది జట్టులోకి తీసుకుంటే నటరాజన్, ఉమ్రాన్ మాలిక్‌లో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు**

మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్, రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్, అబ్దుల్ సమద్, ఉపేంద్ర యాదవ్, ప్యాట్ కమిన్స్, వాషింగ్టన్ సుందర్, హెహ్‌బాజ్ అహ్మద్, ఉమ్రాన్ మాలిక్, టీ నటరాజన్, భువనేశ్వర్‌కుమార్‌కుమార్.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు**

అబ్దుల్ సమద్, ఎయిడెన్ మార్క్‌రమ్, రాహుల్ త్రిపాఠి, గ్లేన్ ఫిలిప్స్, హెన్రీచ్ క్లాసెస్, మయాంక్ అగర్వాల్, అన్‌మోల్ ప్రీతీసింగ్ ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీస్‌కుమార్ రెడ్డి, షెహ్‌బాజ్ అహ్మద్, అభిషేక్ శర్మ, మార్కో జాన్సెన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, ఫజలక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వానిందు హసరంగా, ప్యాట్ కమిన్స్, జయదేవ్ ఉనాద్కత్, ఆకాశ్‌సింగ్, జాథవెద్ సుబ్రమణ్యన్ లు ఉన్నారు.

## చివరి టెస్టులో డేవిడ్ వార్నర్ భావోద్వేగం
### ఘనంగా వీడ్కోలు పలికిన ఫ్యాన్స్

**సిడ్నీ:** ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ టెస్టు కెరీర్ ఇవాళ్టితో ముగిసింది. సిడ్నీ వేదికగా పాకిస్తాన్‌తో మూడో టెస్టులో విజయంతో డేవిడ్ వార్నర్ తన అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తన చివరి ఇన్నింగ్స్‌లో వార్నర్ హాఫ్ సెంచరీతో మెరిసాడు. 57 పరుగులు చేసిన అనంతరం నిష్క్రమించాడు. అయితే అప్పటికే ఆస్ట్రేలియా విజయం ఖరారైపోయింది. ఈ మ్యాచ్ విజయంతో ఆస్ట్రేలియా జట్టు పాకిస్తాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను 3,0తో క్లీన్ స్వీప్ చేసింది. అంతకుముందు టెస్టు కెరీర్‌లో చివరిసారి బ్యాటింగ్‌కు వెళ్లిన సందర్భంగా ఫ్యాన్స్ నుంచి స్టాండింగ్ ఒవేషన్ లభించింది. పాకిస్థాన్ ప్లేయర్లు సైతం గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో 130 పరుగుల లక్ష్యంతో ఆస్ట్రేలియా బరిలోకి దిగగా డేవిడ్ వార్నర్ 57 పరుగులు చేశాడు. విజయానికి మరో 11 పరుగుల దూరంలో ఉండగా సాజిద్ బౌలింగ్‌లో వార్నర్ ఎల్బీ డబ్ల్యుగా ఔట్ అయ్యాడు. టెస్టు జెర్సీ ధరించి చివరిసారిగా డగౌట్ వైపు వెళుతున్న ఈ లెఫ్ట్ హ్యాండర్‌కు స్టేడియంలోని ఫ్యాన్స్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హెల్మెట్‌ను ముద్దాడుతూ డగౌట్ వైపు వెళ్లాడు వార్నర్. ఈ క్రమంలో ఓ యంగ్ ఫ్యాన్‌కు హెల్మెట్, గ్లౌజ్‌లు బహుమతిగా ఇచ్చాడు. మ్యాచ్ తర్వాత డేవిడ్ వార్నర్ భావోద్వేగానికి గురయ్యాడు. కుటుంబంతో కలిసి మైదానంలో గడిపాడు. మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు. పాకిస్థాన్ ఆటగాళ్ల సంతకం చేసిన జెర్సీని పాక్ జట్టు కెప్టెన్ షాన్ మసూద్ డేవిడ్ వార్నర్‌కు బహుమతిగా ఇచ్చాడు. వార్నర్ వీడ్కోలు సందర్భంగా సిడ్నీ స్టేడియంలో ఓ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. స్టాండ్స్‌లో ఉన్న ఫ్యాన్స్‌ను మైదానంలోకి అనుమతి ఇచ్చారు. పాకిస్తాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను ఆస్ట్రేలియా 3,0తో సొంతం చేసుకుంది.

మూడో మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ 313 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా 299 రన్స్ చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన పాక్ 115 పరుగులకు కుప్పకూలింది. దీంతో ఆస్ట్రేలియా ముందు 130 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా డేవిడ్ వార్నర్, మార్నస్ లబుషేన్‌తో రాణించడంతో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. ఇక టెస్టులు, వన్డేలకు వీడ్కోలు పలికిన డేవిడ్ వార్నర్ ఇకపై టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఇతర లీగుల్లో ఆడతానని ఇదివరకే ప్రకటించాడు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.